

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్



17వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239




కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 363 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, ఏప్రిల్, 11, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




## తెలంగాణ రాష్ట్రానికి భూకంపహెచ్చరిక..!

**హైదరాబాద్,ఏప్రిల్,10,తెలంగాణ పత్రిక:** తెలంగాణకు భూకంపహెచ్చరిక భయాందోళనకు గురిచేస్తోంది. రామగుండంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూకంప తీవ్రత గట్టిగా ఉంటు ందని చెబుతున్నారు. ఆ భూకంప తీవ్రత హైదరాబాద్, అలాగే అ మరావతి వరకు కూడా ఉంటుందని అంటున్నారు. తెలంగాణకు భూకంపం వచ్చే అవకాశం ఉందని ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ అనే సంస్థ స్పష్టం చేసింది.



## బిహార్‌లో భారీ వర్షాలు.. 19 మంది మృతి


**న్యూఢిల్లీ,ఏప్రిల్ 10:** బిహార్‌లో భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, వడగళ్ల వానలు కురుస్తుండటంతో జనజీవనం స్థంబించింది. ఆకస్మికంగా సంభవించిన ఈ తుపాను వల్ల 48 గంట్లోనే పలు ఘటనల్లో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. బెగుసరాయ్‌లో, దర్భంగాలో ఐదుగురు, మధుబనిలో ముగ్గురు, సహర్సా, సమస్తిపూర్‌లలో ఇద్దరు చొప్పున మృతి చెందారు.




## ఒలంపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు

- సైనిక్ స్కూల్‌కు దీటుగా పోలీస్ స్కూల్ : సీఎం రేవంత్
- ప్రతి నియోజకవర్గంలో రెసిడెన్షియల్ స్కూల్ : రేవంత్
- యంగ్ ఇండియా పోలీసు స్కూల్ ప్రారంభించిన సీఎం

హైదరాబాద్,ఏప్రిల్,10,తెలంగాణ పత్రిక: ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉ ందని,అలాగేయంగ్ ఇండియా తన బ్రాండ్అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా మంచిరేవులలోని గ్రేహౌండ్ క్యాంపస్ సమీపంలోని యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌ను ప్రారంభిం చారు. ఈ సందర్భగా మాట్లాడుతూ.. రు-2 కిలో బియ్యం.. ఎన్టీఆర్ బ్రాండ్ అని, హైదరాబాద్‌లో ఐటీ.. చంద్రబాబు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని, అలాగే రైతు బాంధవుడిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి బ్రాండ్ సంపాదించుకున్నారని, ఈ రోజు తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ యంగ్ ఇండియా అన్నారు. మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో క్రియేట్ చేసినట్ట సీఎం తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని గుర్తు చేశారు. ఆనాడు పండిట్ జవహర్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమం త్రులు అయ్యారు.. కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారన్నారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని సీఎం గుర్తు చేశారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని సీఎం అన్నారు. అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది తమ బ్రాండ్ అన్నారు. నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఆనంద్ మహీంద్రాను యూనివర్సిటీకి చైర్ పర్సన్?గా నియమించుకున్నామని చెప్పారు. ఈ రోజు యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామన్నా రు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూని వర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నా మన్నారు. ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని సీఎం అన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందన్నారు.



## భారత్‌కు 26/11 నిందితుడు

### భారత్‌కు అప్పగించేందుకు అమెరికా నిర్ణయం ఢిల్లీ, ముంబై జైళ్లలో కట్టుదిట్టమైన భద్రత...


**న్యూఢిల్లీ,ఏప్రిల్ 10:** 17 ఏళ్ల క్రితం అనగా 2008, నవంబర్‌లో జరిగిన ముంబై ఉగ్ర దాడి నిందితుడు తహవూర్ రాణా(64)ను మొత్తానికి భారత్‌కు అప్పగించారు. ప్రత్యేక విమానంలో అతడిని అమెరికా నుంచి ఇండియాకు తరలించారు. 26/11 ముంబై ఉగ్ర దాడి నిందితుడైన తహవీర్ రాణా ఇంతకాలం ఇండియాకు చిక్కకుండా శతవిధాల ప్రయత్నించాడు. మొత్తానికి అతని ఆటలు సాగలేదు. తహవూర్ రాణాకు అమెరికాలో ఉండేందుకు ఉన్న చట్టపరమైన అవకాశాలు అన్ని ముగియడంతో.. అతడిని ఇండియాకు అప్పగించేందుకు అమెరికా నిర్ణయం తీసుకుంది. దీంతో కరుడుగట్టిన ఉగ్రవాది ఎట్టకేలకు ఇండి యాకు చిక్కాడు. తనను ఇండియాకు అప్పగిం చవద్దంటూ తహవూర్ రాణా అమెరికా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసి ందే. దీనిపై విచారించిన అగ్రరాజ్యం అత్యున్న త న్యాయస్థానం.. తహవూర్ రాణా పిటీషన్‌ని కొట్టివేసింది.

## గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతమే రాహుల్ లక్ష్యం: భట్టి..



**హైదరాబాద్,ఏప్రిల్,10,తెలంగాణ పత్రిక:** కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల సమక్షంలో రాహుల్ గాంధీ పార్టీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. అట్టడుగు వర్గాలు స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన సంకల్పించారని తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో బుధవారం జరిగిన ఏఐసీసీ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ తెలంగాణ కుల గణన అంశాన్ని ప్రస్తావించడాన్ని హర్షించారు. దేశంలోని సంపదను అందరితో సమంగా పంచుకోవాలన్నదే కాంగ్రెస్ సిద్ధాంతమని చెప్పారు.

## కంచ గచ్చిబౌలి భూములపై కేంద్ర కమిటీకి తెలంగాణ ప్రభుత్వం నివేదిక



**హైదరాబాద్,ఏప్రిల్,10,తెలంగాణ పత్రిక:** దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసిన కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం)పై సుప్రీంకోర్టు) ఏర్పాటు చేసిన పర్యావరణ, కేంద్ర అటవీశాఖల సాధికారిక కమిటీ) నేడు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని భూములను పరిశీలించారు. కాగా కేంద్ర కమిటీతో తెలంగాణ ప్రభుత్వ అధికారులు భేటీ అయ్యారు. 400 ఎకరాల భూమిపై ప్రభుత్వం తన పూర్తి నివేదికను కమిటీకి అందజేసిం ది. కాగాఈ భూములను స్వాధీనం చేసుకునే నేపథ్యంలో జరిగిన వివాదం సుప్రీంకోర్టుకు చేరిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక అందజేయాలని సుప్రీంకోర్ట్ కేంద్ర సాధికారిక కమిటీని నియమించింది.



## చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను పొగిడిన ట్రంప్..!

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 10:** ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య యుద్ధంపై ఆందోళనలు కొనసాగుతున్న వేళ పరస్పరం సుంకాలు పెంచుతూ అమెరికా, చైనా అధ్యక్షులు దీనికి మరింత ఆజ్యం పోసే విధంగా ప్రకటనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను 'స్మార్ట్ మ్యాన్ ' అంటూ ప్రశంసలు కురించడం విశేషం. వైట్‌హౌస్ వద్ద విలేకరులతో మాట్లాడిన సందర్భంలో.. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఏం చేయాలో ఖచ్చితంగా తెలిసిన వ్యక్తి అని అనుకుంటున్నాను. అతను చాలా తెలివైన వ్యక్తి. దేశాన్ని ఎంతగానో ప్రేమిస్తాడు. ఆ విషయం తనకు తెలుసు, అతని వ్యవహారశైలి కూడా తనకు బాగా తెలుసునని అన్నారు.

## ఇకపై అంగన్వాడీ సెంటర్లకు గ్రేడింగ్స్‌అవార్డులు: సీతక్క



**హైదరాబాద్,ఏప్రిల్,10,తెలంగాణ పత్రిక:** పోషకాహార తెలంగాణే లక్ష్యంగా సిబ్బంది పని చేయాలని, అంగన్వాడీ కేంద్రాలు పూర్తి స్థాయిలో పని చేసేలా చర్యలు తీసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కఅధికారులను ఆదేశించారు. అంగన్ వాడీలపై ఇవాళ సమీక్ష నిర్వహించిన మంత్రి.. రాబోయే రోజుల్లో అంగన్ వాడీ సెంటర్లకు గ్రేడింగులు ఇస్తామని మంచి గ్రేడ్లు సాధించిన సెంటర్లకు, సిబ్బందికి, జిల్లా అధికారులకు అవార్డులు ఇస్తామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరంలో అన్ని కేంద్రాలు చిన్నారులతో కలకల లాడాలన్నారు. చిన్నారులు లేరనే సాకు చెప్పడం సరికాదన్నారు. సెంటర్ లో కనీసం 20 మంది చిన్నారులు ఉండేలా చర్యలు చేపట్టాలని చిన్నారులు లేని అంగన్వాడీ కేంద్రాలను డిమాండ్ ఉన్న ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.అంగన్ వాడీకి అందే సరుకుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఈ సందర్భంగా హెచ్చరించారు. బడి బాట తరహాలోనే మీరు గ్రామాల్లో చిన్నారులను గుర్తించి అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. 30 అంగన్వాడీ కేంద్రాల్లో అసలు పిల్లలు లేరు. 198 కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య 5 లోపే ఉంది. 586 కేంద్రాల్లో పదిలోపే ఉన్నారు. ప్రభుత్వం చిన్నారుల సంక్షేమంపై వందల కోట్లు ఖర్చు చేస్తున్నది. మీరు సీరియస్ గా ఉంటేనే ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయన్నారు. అంగన్వాడి సెంటర్లలో చిన్నారుల సంఖ్య పెంచే బాధ్యత మీదేనన్నారు.

## కంచ గచ్చిబౌలి భూములు హెచ్ సియూకి చెందినవే: హరీష్ రావు



**హైదరాబాద్,ఏప్రిల్,10,తెలంగాణ పత్రిక:** అటవీశాఖ స్పందించకపోవడం వల్లే చెట్లు నరికేశారని, జంతువులు చనిపోయాయని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూములపై ఆందోళన చేసినా, అటవీశాఖ స్పందించలేదని విమర్శించారు. ఆయన తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వాల్టా చట్టం ప్రకారం చెట్లు కొట్టాలంటే ఆన్ లైన్ లో దరఖాస్తు చేయాలని తెలిపారు. వాల్టా చట్టం ప్రకారం అటవీశాఖ అనుమతి ఇచ్చాకే చెట్లను కొట్టాలన్నారు. వాల్టా ప్రకారం పట్టా భూమిలో చెట్లను కొట్టాలంటే అనుమతి తీసుకోవాలని చెప్పారు. సుప్రీం కోర్టు నిబంధనలు, తీర్పులను పట్టించుకోకుండా చెట్లను నరికేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

## కమలాపూర్ టీ జేయూ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్కా రమకాంత్ జన్మదిన వేడుకలు



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఏప్రిల్ 10)హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోకమలాపూర్ తెలంగాణ వాణి రిపోర్టర్ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టీజేయూ ) కమలాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ జన్మదిన వేడుకలను స్థానిక ప్రెస్ క్లబ్ లో పాత్రికేయులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టీజేయూ ) రాష్ట్ర కార్యదర్శి డా,, మౌటం కుమారస్వామీ హాజరై మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారుల, ప్రభుత్వ దృష్టి కి తీసుకెళ్లి తన కలం తో ప్రజల పక్షాన నిలబడే నికార్సైన జర్నలిస్ట్ రమాకాంత్ అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా రమాకాంత్ కి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు అందరూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమాకాంత్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తోటి పాత్రికేయులకు తెలంగాణ వాణి దిన పత్రిక పాఠకులకు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టీజేయూ ) ప్రెస్ క్లబ్ మండల ఉపాధ్యక్షులు పుల్ల రాజేష్, జిల్లా కార్యదర్శి వెంగళ విజయ్ , మండల సంయుక్త కార్యదర్శి పుల్ల సందీప్ , సభ్యులు ఎర్రం రంజిత్ , డాకూరి రాజశేఖర్, ఎలిమి రాజు తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి

## - మత్తు కు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు-

## ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్



ఏటూరునాగారం(ములుగు)ఏప్రిల్10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలినీ యువత విద్యార్థిని విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దునీ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ అన్నారు. ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శభరిష్ ఐపీఎస్ ఆదేశాల మేరకుఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం డ్రగ్స్. పోక్స్ చట్టం. సైబర్ క్రైమ్. పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా డ్రగ్స్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. డ్రగ్స్ పై సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుక అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన సదస్సు లో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ మాట్లాడుతూ డ్రగ్స్ సరఫరా చేయడం వాటిని తీసుకోవడం ద్వారా అనేక నష్టాలు యువత విద్యార్థులు సమస్యలు తెచ్చుకోవడం జరుగుతుంది అన్నారు. తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదు అన్నారు. ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి సారించాలని సూచించారు. చదువు కోవడం ద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి మంచి ఉద్యోగ అవకాశాలు అంది పోచుకోవడం జరుగుతుంది, అన్నారు. చెడు వ్యసనాలకు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ సరఫరా చేసిన విక్రయించిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. పోలీస్ వారు తగు సూచనలు చేశారు. సిఐ అనుముల శ్రీనివాస్ ఫారెస్ట్ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రేణుక. డాక్టర్ సుమలత. లు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చదువుపై దృష్టి సారించి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగుతూ స్వామి వివేకనంద లాంటి మహాత్ములను. ఆదర్శనీయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలు అవరోధించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలు డ్రగ్స్ (మత్తు పదార్థాలు) వాడటం వల్ల ఆరోగ్యంపై, కుటుంబంపై, సామాజిక జీవితంపై, ఆర్థిక పరిస్థితులపై భారీ నష్టాలు జరిగే అవకాశం ఉంది. కొన్ని ముఖ్యమైన నష్టాలు ఇవీ

ఆరోగ్య నష్టం

మత్తు పదార్థాలు శరీరంపై అనేక విధాలుగా దుష్ప్రభావం చూపిస్తాయి. ఉదాహరణకు, మానసిక ఆరోగ్యం (జ్ఞాపకశక్తి కోల్పోవడం, ఆందోళన, డిప్రెషన్) మరియు శారీరక ఆరోగ్యం (లివర్ డ్యామేజ్, కిడ్నీ ఫెయిల్యూర్, కంటి సమస్యలు) ప్రభావితం కావచ్చు.

సామాజిక నష్టం:-డ్రగ్స్ వాడటం వల్ల వ్యక్తి సామాజిక సంబంధాలు పతనమవుతాయి. కుటుంబం, స్నేహితులు, సహచరులు ఇబ్బంది పడతారు. ఉద్యోగాలు కోల్పోవడం, మానవ సంబంధాలలో మనోభావాలు అవమానంగా మారడం కూడా సంభవిస్తుంది డ్రగ్స్ తీసుకునే వ్యక్తులు తరచూ ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇది ఆర్థికంగా భారంగా మారుతుంది. ఈ అలవాటు కొనసాగిస్తే ఆర్థిక పరిస్థితి దుర్గమై కుటుంబం కూడా దుస్థితిలో పడుతుంది. చట్టపరమైన నష్టం డ్రగ్స్ వాడటం పర్యవేక్షణ లేకుండా అయితే చట్టం ప్రకారం శిక్షలు పడవచ్చు. మరికొన్ని సందర్భాల్లో, డ్రగ్స్ సరఫరా చేయడం కూడా నేరం. ఎక్కువగా మత్తు పదార్థాలను వాడే వ్యక్తులు మానసిక ఒత్తిడి, కంగారు, నిరాశ కారణంగా ఆత్మహత్య ఆలోచనలను చేయవచ్చు. డ్రగ్స్ నుంచి బయటపడటానికి నెమ్మదిగా ఒక మెరుగైన మార్గం తీసుకోవడం, మద్దతు కోరుకోవడం అత్యంత అవసరం. అన్నారు ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్ఐ తాజుద్దీన్. డాక్టర్ సుమలత. డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటయ్య. పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్షం పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 10 :జిల్లాలో పోషణ పక్షంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ హనుమంత రావు రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డితో కలిసి పోషణ పక్షం పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..పోషణ పక్షం ఏప్రిల్ 8వ తేదీ నుండి ఏప్రిల్ 22వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున షెడ్యూలు ప్రకారం రోజు వారి కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించాలని, కార్యక్రమాల ఫొటోస్ డాష్ బోర్డు లో అప్లోడ్ చేయాలని, యాదాద్రి భువనగిరి జిల్లాను రాష్ట్రంలో ముందు వరుసలో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిలా సంక్షేమ అధికారి నరసింహ రావు, జిల్లా వైద్య శాఖ అధికారి మనోహర్, డిపిఓ సునంద బీసీ మరియు మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ యాదయ్య , డిపిఆర్ఓ అరుంధతి మరియు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారులు మరియు పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కులు వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలి

## - గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ ఫామ్ హౌస్ ను, క్యాంప్ ఆఫీస్ లను ముట్టడిస్తాం - కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మకు రాజకీయాలతో ప్రజలను ఆందోళనలకు గురి చేస్తున్నారు- మనోహర్ యాదవ్, పంజాల అశోక్ గౌడ్



గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 10,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ డివిజన్లో 832 కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పెండింగ్లో ఉన్నాయని, అవి వెంటనే లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ అందజేయాలనీ డిమాండ్ చేస్తూ, గురువారం బీజేపీ నాయకులు గజ్వేల్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి హొదాలో కేసీఆర్ తలపెట్టిన పథకం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ తానే స్వయంగా తుంగలో తొక్కడం దురదృష్టకరమన్నారు. గజ్వేల్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు ఆరు నెలలుగా ఎదురుచూపులు తప్పడం లేదన్నారు. చెక్కులు ఆర్డీవో కార్యాలయంలోనే మూలుగుతున్నాయని, చెక్కులు ఇవ్వాలంటూ కార్యాలయాలు చుట్టు చెప్పులు అరిగేలా లబ్ధిదారులు తిరుగుతున్న వారి పట్టించుకునే నాధుడు కరువయ్యాడన్నారు. రాష్ట్రమంతటా చెక్కులు పంపిణీ అవుతుంటే గజ్వేల్ లో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు మాత్రం బిక్కుబిక్కుమంటూ ఎదురుచూస్తున్నాం´న్నారు. గజ్వేల్ ప్రజలు కేసీఆర్ ను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపితే, గెలిపించిన ప్రజల మీదనే కక్ష సాధింపు చేస్తున్నాడన్నారు. కేసీఆర్ తను ముఖ్యమంత్రిగా ఉండి ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెక్కుల పంపిణీ చేయాలని జీవో ఇచ్చిన కెసిఆర్ ఏ ఫామ్ హౌస్ మత్తులో పడి మర్చిపోయాడ న్నారు. ఇప్పటికైనా వెంటనే ఫార్మ్ హౌస్ ను వీడి గజ్వేల్ కు వచ్చి ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న 832 కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో ప్రజలకు అందుబాటులో లేకుండా గజ్వేల్ ఎమ్మెల్యేగా ఉంటున్న ఎర్రవల్లి ఫామ్ హౌస్ ను అలాగే, ఎమ్మెల్యే కాంప్ ఆఫీస్ ను పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలతో, కల్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులతో ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కుడిక్యాల రాములు, ఎలకంటి సురేష్, నత్తి శివకుమార్, చెప్యాల వెంకట్ రెడ్డి, మన్నె శేఖర్, కొందడం శ్రీనివాస్ రెడ్డి, పల్లె రమేష్ యాదవ్, మాద్గురి నరసింహ ముదిరాజ్, నాగు ముదిరాజ్, నాయిని సందీప్ కుమార్, మంద వెంకట్, భాస్కర్ రెడ్డి, అర్కె యాదవ్, మైస విజయ్, బినమైన ప్రభాకర్, కుంకుమ రాణి, నీరజ, స్వరాజ్యలక్ష్మి, వడ్డేపల్లి ప్రసాద్, దువ్వల రాజు, గణపతి, శ్రీనివాస్, మహేష్ చారీ, సాయి కిరణ్, రాజేశ్వర్, వేణు గోపాల్ రాజు, కన్నా రజక, గోపాల్ యాదవ్, దయాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

## సత్యసాయి సేవా సమితి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### సి. ఎచ్. మురళీ కృష్ణ డిపో మేనేజర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 10:వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చటానికి భువనగిరి బస్ స్టేషన్ నందు శ్రీ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన చలివేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సి. ఎచ్ మురళీ కృష్ణ అన్నారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ లో చలివేంద్రంను ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి యాదాద్రి భువనగిరి జిల్లా ఆద్యాత్మిక కన్వీనర్ సోమ సీతా రాములు, భువనగిరి కన్వీనర్ సోమ కృష్ణమూర్తి, రచమల్ల వినోద్, ప్రవీణ్ గౌడ్,రాంచందర్, పెంట బాలరాజు,సోమ సరస్వతి, రాచమల్ల భాగ్యలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్,గురువారం మజ్జిగ దాత నల్ల మాధురి దిలీప్ దంపతులు మరియు సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పేదలను లూటి చేసి కార్పోరేట్ల ఖజానా నింపుతున్న మోడీ

## - అధిక ధరలతో దోపిడికి పాల్పడుతున్న కేంద్రంపై తిరగబడాలి- పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోకుంటే ఉద్యమాల ఉధృతిని పెంచుతాం

## - గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని ఖాళీ సిలిండర్లతో ర్యాలీ, ధర్నా



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 10 ( తెలంగాణ పత్రిక) గ్యాస్, ఇందన, నిత్యావసర సరుకుల ధరలను అడ్డుగోలుగా పెంచుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ల ఖజానాను నింపుతోందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, సిపిఐ చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి విమర్శించారు. పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని, నిత్యావసరాల ధరలు, ఇందన ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శేషగిరిభవన్ నుంచి బస్టాండు సెంటర్ వరకు ఖాళీ సిలిండర్లతో ర్యాలీ నిర్వహించారు, అనంతరం అమరవీరుల స్తూపం సెంటర్లో మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏడేళ్ళ మోడీ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని, పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్య, మధ్యతరగతి వర్గాలు సతమతమవుతున్నారని, నిత్యావసరంగా ఉన్న వంట గ్యాస్ ధరను మునుపెన్నడూ లేని విధంగా పెంచి భారం మోపుతున్నారన్నారు. కార్పోరేట్ కంపెనీలకు గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసరాలను పెంచుకునే వెసులుబాటు కల్పించిన కేంద్రం సామాన్యుల నడ్డి విరుస్తోందని విమర్శించారు.

## మండల కేంద్రంలో ఉన్న బంగారం

# వ్యాపారి వనవాసీ విద్యార్థులకు వితరణ

### విద్యతోనే భావి తరాలకు బంగారు బాట



చర్ల, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక ) : విద్యతోనే భవిష్యత్ తరాలకు బంగారుబాట పడుతుందని వనవాసీ కల్యాణ పరిషత్ గౌరవ సలహాదారులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బీవీఎస్ఎల్ నరసింహారావు అన్నారు. చర్లకు చెందిన ప్రముఖ బంగారం వ్యాపారి గాదంశెట్టి నర్సింహారావు తన తండ్రి గాదంశెట్టి బాల నర్సింహం వర్ధంతి సందర్భంగా చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయంకు వితరణ అందచేసారు. గురువారం స్థానిక కొమరం భీం విద్యార్థి నిలయంలో జరిగిన కార్యక్రమంలో నర్సింహారావు కుటుంబ సభ్యులు 50 కేజీల బియ్యం, విద్యార్థులకు భోజన ఏర్పాట్లు, మిఠాయిలు, పండ్లను వితరణగా అందచేసారు. ఈ సందర్భంగా బీవీఎస్ఎల్ నర్సింహారావు మాట్లాడుతూ పేద విద్యార్దుల చదువులను దాతలు చేస్తున్న సహాకారం మరువ లేనిదన్నారు. వనవాసీ విద్యార్థి నిలయాలకు ప్రభుత్వం, కార్పోరేట్ శక్తుల నుండి భారీగా విరాళాలు రావని, ఒకవేళ అటువంటి వారు ఇచ్చినా సంస్థ తీసుకోదని వెల్లడించారు. కేవలం స్థానికంగా గల దాతల సహకారంతోనే సంస్థ నిర్వహణకు ఉపయోగిస్తామని స్పష్టం చేసారు. చర్ల మండల ప్రజలు ఎంతో దాణగుణం ఉన్న వారని ప్రశంసించారు. విద్యార్దుల ఉన్నతిలో స్థానిక దాతలు సహకారం అందించడం అభినందనీయమన్నారు. గాదంశెట్టి కుటుంబం సంస్థకు ఎంతగానో సహకరిస్తోందని సంతోషం వ్యక్తం చేసారు. విద్యార్దులు దాతల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచిగా చదవి ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. ఒక్క తరం చదివి ఉద్యోగంలో స్థిర పడితే భావి తరాలు ఉన్నతులుగా ఉంటారని పేర్కొన్నారు. అందుకే ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని విజ్ఞప్తి చేసారు. విద్యార్దులకు వితరణ అందించిన గాదంశెట్టి నర్సింహారావు కుటుంబానికి నిలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్బాబు, నిలయ కమిటీ ఉపాధ్యక్షులు జవ్వాది మురళీకృష్ణ, సహ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

# వేములవాడ బిజెపి ఆధ్వర్యంలో కర సేవకుల కు సన్మాన కార్యక్రమం



వేములవాడ, ఏప్రిల్, 10, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా ఎమర్జెన్సీ సమయం నుండి బిజెపి కార్యకర్తలుగా ఎన్నో సేవలు అందించిన కర సేవకులుగా ఉన్నటువంటి సీనియర్ నాయకులను సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ సమయంలో కరసేవకులు వారి సేవలు చిరస్మరణీయం వారు వేసిన బాటల్లోనే పార్టీ ఈ స్థాయి దాకా రావడానికి దోహదమయింది అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆవిర్భావం నుండి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ నాతోపాటు నడిచి పార్టీ ఉన్నతికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ కరసేవకునైన వెంకన్న ఆచార్య తెగువ ఈనాటికీ మా కనుల ముందు కనిపించే అద్భుతమైన ఘటన వారిని ఈ ఒక్క రోజే సన్మానించడం కాకుండా వారి సేవలు ఇప్పటికీ గుర్తుంచుకోవడం జరుగుతుంది అన్నారు అలాగే కనికరపు రాజయ్య మరియు చందనం వెంకటస్వామి ని సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు బూత్ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

# పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలి

### -సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

పాలకుర్తి ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక):పెంచిన పెట్రోల్, డీజిల్, ధరలు గృహ వసరులకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాస్ ధర పెరగడం వలన నిత్యవసర సరుకుల ధరలు అన్ని పెరుగుతాయని దీనివలన సాధారణ ప్రజలపై భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకుల ధరలపై నియంత్రణ తెస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల సరుకుల వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందన్నారు. సామాన్య పేద మధ్యతరగతి వారు గ్యాస్ ధర చూస్తే కట్టెలపోయే మేలు అనేటువంటి పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తూ వినియోగదారులపై భారం మోపుతోందన్నారు. పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని లేనియెడల ప్రజలను సమీకరించి సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, ముస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, నాయకులు కౌడగని మల్లేష్, నక్క రవి, శ్రీలత, సిఐటియు నాయకులు జి పరశురాములు, కుమార్, ఎల్లయ్య, మైబు, అబ్బాస్, కరీం తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ జార్జిరెడ్డి 52వ వర్ధంతి సభలను జయప్రదం చేయండి!!! :పి డిఎస్ యూ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 10విద్యార్థి ఉద్యమ నేత ఉస్మానియా అరుణ తార కామ్రేడ్ జార్జిరెడ్డి 52వ వర్ధంతి సభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఆధ్వర్యంలో స్థానిక ఆలేరు న్యూడెమోక్రసీ కార్యాలయం వద్ద పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్ మాట్లాడుతూ దోపిడీ మెకాలే విద్యా విధానాన్ని రూపు మాపడం కోసం శాస్త్రీయ విద్యాసాధన కోసం తన ప్రాణాలను అర్పించిన విద్యార్థి ఉద్యమ నేత కామ్రేడ్ జార్జిరెడ్డి అమృతం పొంది 52 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా జిల్లాలో విద్యార్థులు కామ్రేడ్ జార్జిరెడ్డి వర్ధంతి సభలను నిర్వహించాలని పిలుపునిచ్చారు కామ్రేడ్ జార్జిరెడ్డి ఇవి టీజింగ్ ర్యాగింగ్ కు వ్యతిరేకంగా విద్యా కషాయీకరణకు వ్యతిరేకంగా యూనివర్సిటీలో విద్యార్థుల హక్కుల కోసం పోరాడిన విద్యార్థి ఉద్యమ నేత సంస్కరణ సభలు విజయవంతం చేయాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పి డిఎస్ యూ నాయకులు రాచకొండ ఉదయ్ మామిడాల మధు మామిడాల మహేష్ ఎలగందుల సిద్దులు గడ్డం క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# సంపాదకీయం

## ఆగ్రహ జ్వాలలు

'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' పేరుతో ట్రంప్ చేస్తున్న విన్యాసాలు ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్నాయి. అగ్రరాజ్యం సహా పలు దేశాల్లో ఆగ్రహ జ్వాలలు ఎగసిపడుతున్నాయి. తన మిత్ర దేశాలు సహా ప్రపంచంలోని దాదాపు 60 దేశాలపై ట్రంప్ టారిఫ్‌ల మోత మోగించడం ప్రపంచ మార్కెట్లను కుదేలు చేసింది. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ సోమవారం ఒక్క రోజే రూ.14.09 లక్షల కోట్లు ఆవిరై మన దేశ చరిత్రలో మరో 'బ్లాక్ మండే'గా నిలిచిపోయింది. అమెరికా ఉత్పత్తులపై టారిఫ్‌లను ప్రకటించడం ద్వారా చైనా గట్టిగా ప్రతిఘటించడం, మిత్ర దేశాలు సహా చాలా దేశాలు అదే బాటలో వెళ్తుండటం ట్రంప్‌కు మింగుడుపడని వ్యవహారమే! సరైన పత్రాలు లేకుండా అమెరికాలో ఉంటున్న వలసదారులను అవమానకరంగా సంకెళ్లు వేసి, సైనిక విమానంలో పంపినా నోరుమెదపని మోడీ సర్కార్%ౄ%ఇటీవల 26 శాతానికి పైగా వడ్డించిన టారిఫ్‌ల పైనా అదే లొంగుబాటు వైఖరి ప్రదర్శించడం దారుణం. ట్రంప్ తాజా ఆదేశాలతో 6.4 శాతానికి పైగా భారత్ ఎగుమతులు దెబ్బతింటాయి. మన రాష్ట్రంలోని ఆక్వా రంగం కుదేలవుతోంది. దేశం నుంచి అమెరికాకు 2022-23లో ఎగుమతైన 5.6 బిలియన్ డాలర్ల రొయ్యల్లో మన రాష్ట్రం నుంచి వెళ్లినవే 2.4 బిలియన్ డాలర్ల విలువైనవి. దాదాపు 40 శాతం వాటా మన రాష్ట్రానిదే. ఈ పరిణామాలతో 5.75 లక్షల ఎకరాల్లో రొయ్యలు సాగు చేస్తున్న రైతులు ఆందోళనలో ఉన్నారు. గోడౌన్లలో షిప్పింగ్‌కు సిద్ధంగా ఉంచిన రొయ్యల పరిస్థితేమిటంటూ ట్రేడర్లు భయపడుతున్నారు. తాజా టారిఫ్‌లతో ఆక్వారంగంలో 20 శాతం ఎగుమతులు, ఐరన్ అండ్ స్టీల్‌లో 18 శాతం, జెమ్స్, జ్యూయలరీ 15 శాతం, ఎలక్ట్రానిక్స్ 12 శాతం పడిపోతాయని అంచనా. అమెరికాకు ఎగుమతులు సాఫీగా సాగేలా చేయాల్సిన బాధ్యత, కుదరకుంటే డిమాండ్ తగ్గకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిలవడానికి ఆలంబన తెలుగుదేశం పార్టీ. రాష్ట్ర ప్రయోజనాల కోసం టారిఫ్ విషయంలో ట్రంప్ పోకడలను ప్రతిఘటించాలని కేంద్రంపైన, ప్రధాని మోడీపై ఒత్తిడి తీసుకురావడం ముఖ్యమంత్రి బాధ్యత. అధికార పంపిణీ కన్నా రాష్ట్ర ప్రయోజనం మిన్నగా భావించడం అవసరం. మన దేశంలో దాదాపు 50 శాతం మంది ఇప్పటికీ ఆధారపడేది వ్యవసాయ రంగంపైనే. 'గ్రాండ్ ట్రేడ్ అగ్రిమెంట్' చేసుకోవడం ద్వారా తమ దేశం నుంచి వంటనూనెలు, పప్పు ధాన్యాలు, కోడిమాంసం, పాలు వంటి ఉత్పత్తులను భారత్‌లోకి అతి తక్కువ సుంకాలతో డంప్ చేసేందుకు అమెరికా ఆత్రంగా ఉంది. అ దేశంలోని బహుళ జాతి కంపెనీలను విచ్చల విడిగా అనుమతిస్తే ఆహార ధాన్యాల స్వయంసమృద్ధిని నాశనం చేసుకున్నట్టే. కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ యాపిల్ రైతులు ధర లేక కుదేలవుతున్నారు. ట్రంప్ సొంత పార్టీ నేతలు, అనుకూల పెట్టుబడిదారులు సైతం ఆర్థిక అణు యుద్ధం అంటూ ఈ దుందుడుకు చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రపంచ దేశాలను దోచుకుని, యుద్ధాలు చేసి బతుకుతున్న అమెరికా..అధిక టారిఫ్‌లు విధించడం విడ్డూరం. ఈ విపరీత పోకడలు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలన్నింటిపై తీవ్ర ప్రభావం చూపుతాయని పలు సంస్థలు ఇప్పటికే అంచనా వేశాయి. టారిఫ్‌లు ప్రకటించాక 6 లక్షల కోట్ల డాలర్లు, ట్రంప్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి 11 లక్షల కోట్ల డాలర్ల మేరకు స్టాక్ మార్కెట్లలో నష్టం వచ్చినా%ౄ%తన వైద్యం ప్రభావం చూపడానికి సమయం పడుతుందంటూ అమెరికా అధ్యక్షుడు చెప్పుకోవడం సిగ్గుచేటు. తాజా నిర్ణయాల వల్ల అధిక ధరలు, ద్రవ్యోల్బణం పెరుగుతుండటంతో అమెరికన్లు ఇప్పటికే పోరుబాటపట్టారు. 2020 బ్లాక్ లైవ్స్ మేటర్ నిరసనల తరువాత అంత కంటే పెద్దఎత్తున 50 రాష్ట్రాల్లోని 1400 ప్రదేశాల్లో 150కి పైగా గ్రూపుల ఆధ్వర్యాన సాధారణ ప్రజానీకం కదం తొక్కారు. మెడికల్ ఎయిడ్, సామాజిక భద్రతా పథకాలకు నిధుల కోత, అవినీతి తదితర అంశాలపై గళమెత్తారు. వీరికి మద్దతుగా లండన్, ప్యారిస్, బెర్లిన్ తదితర నగరాల్లోనూ జనం నిరసనలు హోరెత్తించారు. ట్రంప్‌నకు టారిఫ్‌లు విధించేందుకు పరిమితులు విధించాలంటూ ట్రంప్ సొంత పార్టీకి చెందిన సెనెటర్ డెమొక్రట్లతో కలిసి అక్కడి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టడం మంచిదే! ట్రంప్ సర్కార్ నిర్ణయాలను ప్రతిఘటిస్తేనే భారత దేశ ప్రయోజనాలు మొత్తం ప్రపంచ వాణిజ్య సరళిని కాపాడుకోవడం సాధ్యం! అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ ఇటీవల గ్రీన్‌లాండ్ పర్యటనకు వెళ్లి 56 వేల మంది జనాభా కలిగి వ్యూహాత్మకంగా కీలకమైన ఈ ఆర్కిటిక్ దీవిని ఎలాగైనా తమ అధీనంలోకి తెచ్చుకోవాలన్న ట్రంప్ పన్నాగాన్ని గురించి గట్టిగా మరోసారి నొక్కిచెప్పడం అమెరికా కండకావరాన్ని తెలియచేస్తోంది. అందుకే ఆయన పర్యటనకు గ్రీన్‌లాండ్ స్థానిక నేతలు, డెన్మార్క్ ప్రభుత్వం నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. గ్రీన్‌లాండ్‌పై డెన్మార్క్ ప్రభుత్వానికే సార్వభౌమాధికారం వుంది. గత కొద్ది వారాలుగా ఉద్రిక్తంగా వున్న అమెరికా-గ్రీన్‌లాండ్ సంబంధాలు దీంతో మరింతగా దిగజారాయి. పిటూఫిక్ స్పేస్ బేస్ (గతంలో తులే ఎయిర్ బేస్)ను వాన్స్ తనిఖీ చేస్తుండగా, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడం కోసం అమెరికా ఎంతకైనా తెగిస్తుందని ట్రంప్ ప్రకటించారు. ఆ దీవిని స్వాధీనం చేసుకునేందుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నించడం ఇదే మొదటిసారి కాదు. 1867లో, రష్యా నుండి అలాస్కాను కొనుగోలు చేసిన తర్వాత అమెరికా, గ్రీన్‌లాండ్‌ను కొనేందుకు డెన్మార్క్‌తో చర్చలు జరిపింది. కానీ అవి ఫలించలేదు. రెండో ప్రపంచ యుద్ధంలో, నాజీ జర్మనీ డెన్మార్క్‌ను ఆక్రమించిన తర్వాత, గ్రీన్‌లాండ్‌లో మిలిటరీ, రేడియో స్టేషన్లను అమెరికా నెలకొల్పింది. 1946లో, గ్రీన్‌లాండ్ కోసం వంద మిలియన్ల డాలర్లు ఇస్తామంటూ అమెరికా ముందుకొచ్చింది. కానీ దాన్ని డెన్మార్క్ తిరస్కరించింది. ఇటీవలే, ట్రంప్ మొదటి హయాంలో కూడా ఇదే రకమైన ఆఫర్ చేశారు. దాన్ని కూడా డెన్మార్క్, గ్రీన్‌లాండ్‌లు మళ్లీ తిరస్కరించాయి. అట్లాంటిక్ సముద్రానికి రెండు వైపులా దేశాల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నప్పటికీ దానితో నిమిత్తం లేకుండా ఇప్పుడు రెండో పదవీకాలంలో ట్రంప్ తన ఆలోచనను మళ్లీ దూకుడుగా ముందుకు తీసుకెళ్ళేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే 19వ శతాబ్దంలో లేదా 20వ శతాబ్దం మధ్యలో వున్న గ్రీన్‌లాండ్‌కు ఈనాటి గ్రీన్‌లాండ్‌కు చాలా తేడా వుంది. గ్రీన్‌లాండ్‌లో జాతీయవాద భావజాలం బాగా పెరిగింది. 80 శాతం మందికి పైగా గ్రీన్‌లాండ్ జాతీయులు పూర్తి స్వాతంత్ర్యం కావాలని కోరుకుంటున్నారు. 85 శాతం మంది జనాభా అమెరికాలో భాగం కావడాన్ని వ్యతిరేకిస్తున్నారని మరో సర్వేలో వెల్లడైంది. గ్రీన్‌లాండ్ కోసం అమెరికా ఇంత గట్టిగా పట్టుబట్టడానికి భౌగోళిక, రాజకీయ కారణాలు అనేకం వున్నాయి. వాతావరణ మార్పుల వల్ల ఆర్కిటిక్ మంచు కరగడం పెరిగితే, ఆ ప్రాంతం నౌకల రాకపోకలకు, వనరుల తవ్వకాలకు మరింత వెసులుబాటుగా మారుతుంది. కేవలం ఐదు దేశాలకు మాత్రమే ఆర్కిటిక్ సముద్రంతో నేరుగా సంబంధాలు వున్నాయి. అవి కెనడా, రష్యా, నార్వే, డెన్మార్క్ (వయా గ్రీన్‌లాండ్), అమెరికా (వయా అలాస్కా). ఈ ప్రాంతంలో రష్యాకు ఇప్పటికే బలమైన మిలటరీ స్థావరం వుంది. గ్రీన్‌లాండ్‌పై పట్టు గనక వుంటే ఆర్కిటిక్‌పై తన పట్టును విస్తరించుకోవడానికి, ఇప్పటివరకు ఎవరికీ అందుబాటులోకి రాని ప్రకృతి వనరులు అందుబాటులోకి తెచ్చుకోవడానికి సులభంగా వుంటుందని అమెరికా భావిస్తోంది. కానీ వ్యూహాత్మకంగా లేదా ఆర్థికంగా ప్రయోజనాలు పొందడం కోసం ఆ భూభాగాన్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేయడం గత సామ్రాజ్యాల ప్రవర్తనను ప్రతిధ్వనిస్తోంది

# వడగళ్ల వాన బీభత్సం -కూలిన మామిడి చెట్లు

### -విరిగిన విద్యుత్ స్తంభాలు -కళ్ళాల్లో తడిసి ముద్దయిన ధాన్యం -వడగండ్లతో రైతుల పరిస్థితి దయనీయం







నంగునూరు ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో గురువారం తెల్లవారుజామున వడగళ్ల వాన బీభత్సం సృష్టించింది. తెల్లవారుజాము వేళ మూడు గంటలకు ఉరుములు, మెరుపులతో ప్రారంభమై ఈదురు గాలులతో మంచు నిప్పులు కురిశాయి. దీంతో పంటలన్నీ నేల రాలాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. వృక్షాలు విరిగి పడ్డాయి. మామిడి తోటల్లో మామిడి చెట్లు వేర్లతో సహా నేలకూలాయి. నంగునూరు మండలంలోని పాలమాకుల, రాజగోపాలపేట, ఖానాపూర్, మైసంపల్లి, ముండ్రాయి, నర్మెట్ట, వెంకటాపూర్, కోనాయిపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలతో పాటు పలుచోట్ల ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో భారీ వడగండ్ల వర్షం కురిసింది. దీంతో కోత దశకు వచ్చిన వరి చేలల్లో వడగండ్ల ధాటికి వడ్లు నేలపాలయ్యాయి. మామిడి తోటల్లో కాయలు రాలి తీరని నష్టం వాటిల్లింది. మామిడి తోటల్లో పెద్ద పెద్ద చెట్లు వేర్లతో సహా నేల కూలాయి. కొన్ని చోట్ల వరి కోసి కల్లాల్లో ఆరబోసుకున్న వరి ధాన్యం తడిసి ముద్దయింది. కొన్ని గ్రామాల్లో పంటలు పూర్తిగా వరి చేలలో ధాన్యం పూర్తిగా రాలిపోయి, గడ్డి మాత్రమే మిగిలింది. చాలా గ్రామాల్లో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. పాలమాకులలో రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. సిద్దిపేట హనుమకొండ రహదారి పక్కనే పాలమాకుల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం సమీపంలో భారీ వృక్షం వేర్లతో సహా నేల కూలింది. ఈ వృక్షం పక్కనే ఉన్న విద్యుత్ స్తంభంతో పాటు అజ్మత్ అలీ ఇంటిపై పడిపోయింది. ఫలితంగా విద్యుత్ స్తంభం విరిగింది. అజ్మత్ అలీ ఇంటికి పాక్షికంగా నష్టం వాటిల్లింది. ముండ్రాయి, నాగరాజు పల్లి రహదారిలో భారీ వృక్షాలు నేలకూలాయి. కూరగాయల తోటలు దెబ్బ తిన్నాయి. గురువారం తెల్లవారుజామున 3 గంటలకు కురిసిన వడగండ్లు మధ్యాహ్నం 12 గంటల వరకు కరగకుండా పొలాల్లో పేరుకుపోయి ఉండటం వడగళ్ల వాన తీవ్రతకు పడుతోంది. ఆరుగాలం కష్టపడి కాపాడుకున్న పంటలు మంచు నిప్పుల(వడగండ్ల) వాన తమకు కడగండ్లు మిగిల్చాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. దీంతో రైతులు కన్నీళ్లు దిగమింగుకుని మామిడి తోటల్లో రాలిన కాయలను ఏరుకుంటున్నారు. మండలంలోని రాంపూర్, మగ్దూంపూర్, అంకుశాపూర్, సిద్ధన్నపేట, జేపీ తండా, బద్దిపడగ, దర్గపల్లి గ్రామాలలో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈ గ్రామాల్లో గాలి దుమారంతో కురిసిన వర్షం పడడంతో మామిడి తోటల్లో కాయలు నేలరాలాయి. ఈదురు గాలులతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పలు గ్రామాల్లో గాలివాన బీభత్సానికి ఇళ్లపై ఉన్న రేకులు ఎగిరిపోయి వస్తు సామగ్రి చెల్లాచెదురైంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వాపోతున్నారు. వడగళ్ల వాన విషయం తెలవగానే మండల వ్యవసాయ అధికారి బి.గీత, వ్యవసాయ విస్తరణ అధికారులు చొప్పరి శిరీష, పవన్, చైతన్య, ప్రేమ్ సాగర్, ప్రవల్లిక, కవిత, సాయి వర్మ, రమ్యశ్రీ ఉద్యానవన విస్తరణాధికారి బాలాజీ రెవిన్యూ అధికారులు ఆయా గ్రామాల్లోని వ్యవసాయ క్షేత్రాల్లో తిరిగి పంట నష్టాన్ని అంచనా వేస్తున్నారు.

# ఈనెల 12న జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

### వ్య.కా.సం నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి




నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10:ఈనెల 12వ తేదీన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు అనుబంధం) జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు గురువారం నాడు ఆయన హుజూర్ నగర్లో జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ..... వ్యవసాయం యాంత్రికరణ అయిన నేపథ్యంలో జీవించేందుకు రెక్కలు తప్ప ఇక ఎలాంటి జీవనఆధార0 లేని వ్యవసాయ కార్మికులకు జీవిత భద్రత కల్పించాలని కనీసం సంవత్సరానికి రెండు వందల రోజుల పని కల్పించాలని కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 700 రూపాయల వేతనం అందించాలని ఉపాధి కూలీలకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోగా ఇటీవల కాలంలో కేవలం ఏడు రూపాయల వ్యతిరేకించి చేతులు దులుపుకోవడం ఉపాధి కూలీలను అవమానించడమే అని ఆయన అన్నారు ఈ వేసవిలో మండుటెండల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు మంచినీటి సౌకర్యంతో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు టెంట్లు పనిముట్లు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాల్సిన కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా కూలీలను హింస పెడుతూ పైశాచిక ఆనందం అనుభవిస్తున్నది ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 12వ తేదీ జరుగుతున్న జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలో ఉపాధి కూలీలు అనుభవిస్తున్న ఈతి బాధల పట్ల చర్చించి పోరాట కార్యక్రమం రూపొందించన్నట్లు ఆయన తెలిపారు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి హాజరవుతున్నారని ఆయన తెలియజేశారు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్ సిపిఐ హుజూర్ నగర్ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రమేష్ రైతు సంఘం జిల్లా గౌరవా ధ్యక్షుడు కొప్పోజు సూర్యనారాయణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జడ వెంకన్న రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జక్కుల రమేష్ మామిడి నరసయ్య మామిడి వెంకయ్య జక్కుల రమణ పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పంపిణీ చేసిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 10 యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో %ూాజూ% ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,ఆలేరు పట్టణంలో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి,%ూాజూ% చైర్మన్ మొగులగని మల్లేష్ గౌడ్,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# జూలకంటి అనసూయమ్మ మృతి బాధాకరం



మునగాల - ప్రతినిధి, ( తెలంగాణ పత్రిక):మునగాల మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి తల్లి జూలకంటి అనసూయమ్మ అనారోగ్యంతో గురువారం మృతిచెందింది. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి లు ఆమె భౌతికకాయంపై పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఆమె మరణం బాధాకరమని, కుటుంబ సభ్యులని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి,షేక్ సైదా బచ్చలకురీ స్వరాజ్యం, సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమపంగ నరసయ్య, తుమ్మల సతీష్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు షేక్ ఖాదర్ గ్రామ శాఖ కార్యదర్శులు మారం వెంకటరెడ్డి, మొగిలిచర్ల సీతారాములు తదితరులు పాల్గొన్నారు.


# 27న జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయండి



చేర్యాల, ఏప్రిల్ 10 ( తెలంగాణ పత్రిక): చేర్యాల పట్టణంలో జరిగిన బిఆర్ఎస్ సమావేశంలో ముస్త్యాల బాల నర్సయ్య, ము స్త్యాల నాగేశ్వరరావు , అంకు గారి శ్రీధర్ రెడ్డి గార్లు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారానికి వచ్చి 16 నెలలు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలలో వ్యతిరేకత వచ్చినప్పటికీ ఇచ్చిన హామీలను అమలు అమలు చేయకుండా బి ఆర్ఎస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేయడం తప్ప రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వరిగబెట్టింది ఏమి లేదని అన్నారు రాష్ట్ర వ్యవసాయంపై ప్రభుత్వానికి ముందు చూపు లేక నీటి కరువును తీసుకొచ్చారు బి ఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు తప్ప ఏ ఒక్క అభివృద్ధి పని చేయలేకపోవడం విచారకరం బి ఆర్ ఎస్ పార్టీ ఈనెల 27న జరిగే వరంగల్లో జరిగే (ఎల్కతుర్తి) భారీ బహిరంగ సభకు విజయవంతం చేయడానికి పట్టణంలోని అన్ని వార్డుల మాజీ కౌన్సిలర్స్ వార్డు ఇన్చార్జిలు వార్డ్ అధ్యక్ష కార్యదర్శులు పార్టీ కార్యకర్తలు పట్టణం నుండి ప్రజలను అధిక సంఖ్యలో తరలించి సభను విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి , మాజీ మున్సిపల్ ఫ్లోలీడర్ లీడర్ మంగోల్ చంటి, పట్టణ కార్యదర్శి బురగోనితిరుపతి గౌడ్ ,నాయకులు మేడిశెట్టి శ్రీధర్ ,పూర్మా వెంకటరెడ్డి, శివ గారి అంజయ్య, తాడం రంజిత కృష్ణమూర్తి, బి రెడ్డి ఇన్నారెడ్డి , ఎండి ఇక్బాల్, యాట యాదగిరి ,పచ్చి మడ్ల సిద్ధిరాములు గౌడ్, మానస గౌడు, పాక పరశురాములు, ఎర్రోళ్ల రామచంద్రం ,కాశెట్టి బాగన్న,యాట బిక్షపతి, రాచకొండ శీను ,ఒగ్గు శ్రీశైలం, భూమిగారి రాజేందర్, పచ్చిమట్ల బాచి, కందుకూరి సిద్ధి లింగం గుప్తా, ఉట్కూరి అమర్ గౌడ్, రాచకొండ వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మఠంపల్లి: ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక)మెగా డిజిటల్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా వారి సౌజన్యంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి( ఏప్రిల్ 14) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం పెదవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదవీడు నందు గురు వారం 1) అంబేద్కర్ జీవిత చరిత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు 2) భారత రాజ్యాంగం దానివల్ల ఉపయోగాలు అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించబడ్డాయి. పై రెండు అంశాల్లో జరిగిన పోటీల్లో ప్రథమ ద్వితీయ కన్సోలేషన్ బహుమతులను విద్యార్థులకు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు కిత శ్రీనివాసరావు, మెగా న్యూస్ రిపోర్టర్ చిలక సైదయ్య, పాఠశాల సోషల్ ఉపాధ్యాయులు గురు ప్రసాద్ సమన్వయకర్తగా వ్య వహరించారు. ఈ సందర్భంగా మెగా డిజిటల్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మాట్లాడు తూ విద్యార్థిని విద్యార్థులలో నైపుణ్యం వెలికితీసి వారికీ ప్రోత్సహం అందజేసేందుకు చిరుప్రయత్నం గా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రాబోయే రోజు లలో ఇంకా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శ్రీమతి ఎం నాగలక్ష్మి, జి ఉపేందర్ రెడ్డి, ఆరే యుగంధర్ రెడ్డి, ఎన్ జ్యోతి బాబు, ఆర్ సైదులు, బి రాజా, శ్రీమతి స్టెల్లా, శాంత కుమారి, బి ప్రభాకర్ రెడ్డి, పి. శ్రీను, కె. బాబు తదితరులు పాల్గొన్నారు.



# నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న టిఎస్ఎస్ సిసిడిసి(ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై నరోత్తం

జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక)జహీరాబాద్ పట్టణం రంజోల్ గ్రామంలోని కాకతీయ కాలనిలో ఈ రోజు జరిగిన ఝరాసంఘం మండలం అనంత్ సాగర్ గ్రామం బి శివన్న నూతన గృహా ప్రవేశ కార్యక్రమంలో టిఎస్ఎస్ సిసిడిసి(ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై నరోత్తం పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు ఈశ్వరప్ప యస్ గోపాల్ సంతోష్ చెంగల్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు



# ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని పెంచాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని 54 ప్రాథమిక పాఠశాలల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు దిశ ఫౌండేషన్, ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్ సహకారంతో చేపట్టిన 80 రోజుల లెర్న్ టు రీడ్ (ఇంగ్లీష్ బోధన కార్యక్రమం) ముగిసిందనున జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ వేడుకకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లల్లో ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఇంగ్లీష్ మాట్లాడుటలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సూచించారు. వివిధ మండలాల నుండి వచ్చిన 1 నుండి 5 వ తరగతి చదివే విద్యార్థులు ఇంగ్లీష్ లో వారి సెల్ఫ్ ఇంట్రడక్షన్, రోల్ ప్లే, సంభాషణ మొదలగు అంశాలను ప్రదర్శించగా కలెక్టర్ సంభ్రమాశ్చర్యానికి గురైపిల్లలను,ఉపాధ్యాయులను మరియు దిశా ఫౌండేషన్ వారి కృషిని కొనియాడారు. తదనంతరం ఉత్తమ ప్రతిబ కనపరిచిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కలెక్టర్ మెమెంటో, సర్టిఫికెట్ లను అందచేశారు. మొదటి దశలో తీసుకున్న 54 పాఠశాలల్లో ఈ సి ఐ ఎల్ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం అయినందున మరో 54 పాఠశాలల్లో చేపట్టాలని మరియు లెవెల్ 1 లో ఉన్న పిల్లలను లెవెల్ 8 వరకు తీసుకెళ్లే వరకు ఈ కార్యక్రమం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. దిశ ఫౌండేషన్, ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్వారు మొదటగా గత నవంబర్ లో 54 ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న ఇంగ్లీషు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి వీడియో లెసన్స్ తో కూడిన డిజిటల్ మెటీరియల్ మరియు వర్క్ బుక్ లను సమకూర్చడం జరిగింది. ఈ మెటీరియల్ ను ఉపయోగించి ఉపాధ్యాయులు గత డిసెంబర్ నుండి పిల్లలకు బోధన చేయడం మరియు యాక్టివిటీ లు చేయించడం ద్వారా పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొని ఇంగ్లీష్ పట్ల భయం పోయి అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడుతున్నారు. గత నెలలో మంత్రి సీతక్క చల్వాయి పాఠశాలను సందర్శించిన సమయంలో విద్యార్థులు ఇంగ్లీష్ లో మాట్లాడడం చూసి మంత్ర ముగ్ధులయ్యారు. ఈ లెర్న్ టు రీడ్ ఇంగ్లీష్ బోధన కార్యక్రమం 80 రోజులు పూర్తి చేసుకొని విజయవంతం అయినందున ఈ రోజు కలెక్టర్ ఆడిటోరియం నందు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జి పాణిని, సెక్టోరల్ అధికారి అర్షం రాజు, సాంబయ్య, దిశా ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, వివిధ మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పనిచేస్తే... గుర్తింపు ఉంటుంది

## - తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ గా "లక్కరసు సూర్య వర్మ". - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడెం లింగమూర్తి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక): కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు కచ్చితంగా గుర్తింపు లభిస్తుందని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడెం లింగమూర్తి అన్నారు. తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ(ఆర్టీఏ) మెంబర్ గా లక్కరసు సూర్య వర్మ నియామకమైన సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లింగమూర్తి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కష్టపడి పని చేయడం నేర్పిస్తుందన్నారు. సూర్య వర్మ పదవులను ఆశించకుండా రైతుల కోసం ప్రజల సంక్షేమ కోసం అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. పార్టీ పటిష్టత కోసం నిర్విరామంగా కష్టపడి అన్ని పరిస్థితులకు ఓర్చుకొని సైనికునిలా పోరాడినారన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని... కన్నతల్లి లాంటిదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి... రాష్ట్రంలో పార్టీ అధికారంలో లేకపోయినా క్షేత్రస్థాయిలో ప్రజల చెంతకు చేరి సేవలందించిన వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా సూర్య వర్మ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్టీఏ) మెంబర్ గా నియమించినందుకు తగిన సేవలు అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సూర్య వర్మను పలువురు శాలువాలతో సత్కరించి స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో జిల్లాలోని ఓబీసీ సెల్ ఆయా మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకోదండ రామాలయ తొలి వార్షికోత్సవ వేడుకలు

## నేత్రపర్వంగా శాంతి కళ్యాణం



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10:నేరేడుచర్లలో నిర్మించిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయం తొలి యేడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి.ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి , ధర్మకర్త రాచకొండ నాగ మాధవ్ ల నేతృత్వం లో ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాసా శాస్త్రి, ఉపేంద్ర శర్మ ల ఆధ్వర్యంలో మొదట గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రవసనం అనంతరం పంచామృతాల కళాశాలతో స్వామివారిలను అభిషేకించారు. అనంతరం పట్టు వస్త్రాలతో స్వామివారిని అలంకరించారు. తదనంతరం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికపై సీతారాముల శాంతి కళ్యాణ వేడుకలు శాస్త్రోక్తంగా సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నేత్రపర్వంగా జరిగిన కళ్యాణ వేడుకలను తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు.ఈ సందర్భంగా భక్తులకు ఆలయ కమిటీ అన్న ప్రసాద వితరణ చేశారు. ఆయా కార్యక్రమాలలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రామ్మోహన్ రావు, కోశాధికారి టి ఎన్ స్వామి, పులిజాల వెంకట రమణారావు ,గోళ్ళ సుధాకర్,యీగా శ్రీనివాస రావు, ఉప్పల కృపాకర్, నాగండ్ల శ్రీధర్, యడవల్లి వెంకటరెడ్డి, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, మాశెట్టి సైదయ్య, పివిటి, చిత్తనూరు సత్యనారాయణ, గుండా సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాసరావు,పొనుగోటి జంగయ్య, రెడ్డిమల్ల వెంకట రమణారెడ్డి, నిమ్మగడ్డ సుబ్బారావు, మురారిశెట్టి రమేష్, కొణతం చిన్న సీతారామ్ రెడ్డి, కొణతం నారాయణరెడ్డి , భువనగిరి అంజయ్య, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి,మల్లారెడ్డి, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, యర్రంశెట్టి జానయ్య, రామ్ రెడ్డి, జెట్టి వెంకటేశ్వర్లు జింకల భాస్కర్, బాలెన సైదులు, కుంకు చిన్నయ్య, మర్రు శ్రీనివాసరావు,కాలం సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుల్లో గందరగోళం

# వేరు కుటుంబాలకు ఒకటే కార్డు జారీ



మునగాల – ప్రతినిధి, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డుల జాబితాలో అన్ని తప్పులే ఉన్నాయంటూ ప్రజలు వాపోతున్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలు ఒక్క కార్డు కూడా ఇవ్వలేదని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు ఇస్తామని ఎన్నిక హామీలో చెప్పింది. పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రతి ఒక్కరికీ ఇస్తామని చెప్పగానే అభయహస్తం పథకం ద్వారా చాలామంది దరఖాస్తు చేసుకున్నారు. గ్రామ సభల్లో మండల అధికారులు చెప్పిన పేర్లు నేడు ఆన్లైన్లో ఉన్న పేర్లకు పొంతన లేదని ప్రజలు వాపోతున్నారు. మునగాల మండలంలో చాలా గ్రామాల్లో దరఖాస్తు చేసుకున్న వాళ్ళకు కొత్త కార్డులు రాకుండా వాళ్ల కుటుంబ సభ్యులందరినీ కలిపి ఒకే కార్డుగా సూచించారు. గతంలో కార్డు లో ఉన్న వాళ్ళ పేర్లు లు కొందరివి లేకుండా చేశారని చెప్తున్నారు. కొత్తగా ఇస్తారనుకుంటే పాత కార్డు లోనే కొత్తవారిని చేర్చడం ఏంటని ప్రజలు ఆలోచిస్తున్నారు. రెండు వేరు కుటుంబాలు ఉన్నప్పటికీ ఒక్క కార్డులోనే పేర్లు వచ్చాయని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్తవారికి వేరే కార్డులు జారీ చేస్తే బాగుంటుందని వాపోయారు.

# శ్రీ బీరప్ప కామరతి అక్క మహంకాళి దేవాలయ భూమి పూజ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 10 జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామంలో శ్రీ బీరప్ప కామరతి అక్క మహంకాళి దేవాలయ భూమి పూజ మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్య బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ కురుమ కులస్తులందరూ ఐక్యంగా ఉండాలని,నెల్లుట్లలో ఇంత అంగరంగ వైభోపేతంగా బీరప్ప స్వామి గుడిని నిర్మాణం చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు, కురుమ కులస్తులు విద్య రంగంలో రాజకీయ రంగంలో ముందుండాలని కోరారు, కురుమ కులస్తులకు ఎక్కడ ఇబ్బంది ఉన్నా నేను అండగా ఉంటానన్నారు.

## గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై

# భారాలు మోపిన కేంద్ర ప్రభుత్వం

## - పేదలను కొట్టి కార్పొరేట్లకు దోచి పెడుతున్న కేంద్ర ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదు- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 10 ( తెలంగాణ పత్రిక):గ్యాస్ సిలిండర్ పై యాభై రూపాయలు పెంచి ప్రజలపై మరింత భారాన్ని కేంద్ర ప్రభుత్వం మోపిందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని నిరసిస్తూ స్థానిక మంచి కంటి భవన్ నుండి అమరవీరుల స్థూపం వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు సామాన్యులపై మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఉందని విమర్శించారు. ఒకవైపున ఉపాధి అవకాశాలు దెబ్బతిని కొనుగోలు శక్తి పడిపోయి ప్రజలు ధీనావస్థలో ఉంటే ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపడం సిగ్గుచేటని విమర్శించారు. కాకుల్ని కొట్టి గద్దలకు పెట్టినట్లుగా పేదల పొట్ట కొట్టి కార్పొరేట్ లో బొజ్జ నింపుతున్నారని అందుకే గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతున్నారని ఆయన ఆరోపించారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గితే పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గాలని కానీ దానికి భిన్నంగా ధరలు పెంచుతున్నారని ఆరోపించారు. గ్యాస్ ధరలు పెంచడమే కాకుండా ప్రజలకు ఇస్తున్న సబ్సిడీని కూడా తగ్గించారని ఆయన ఆరోపించారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలుస్తూ రాష్ట్రంలోని వినియోగదారులపై సంవత్సరానికి 400 కోట్ల భారం మోపుతున్నదని విమర్శించారు. ఇప్పటికే మోడీ ప్రభుత్వం హయాంలో నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అదనంగా గ్యాస్ ధరలు కూడా పెంచి ప్రజలపై భారాలు మోపిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ ధరలు పెంచడం వలన సబ్సిడీ ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా భారమేనని అందుకని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాలను కలుపుకొని గ్యాస్ ధరలు పెంపుదలకు నిరసనగా కేంద్రంపై పోరాడాలని ఆయన సూచించారు.రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ వాంకుడోత్ కోబాల్ నాయకులు నందిపాటి రమేష్ వీరభద్రం కుమార్ ఎన్ఎస్ రాజు రామ్ చరణ్ ముత్తేష్ సలీం రసూల్ బి తదితరులు పాల్గొన్నారు.

## "పోషణ పక్షం" విజయవంతం చేయాలి

# ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

## - పోషణ పక్షం గోడ పత్రికల ఆవిష్కరణ-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: పోషకాహార ప్రాముఖ్యతపై ఈనెల 22 వరకు నిర్వహించనున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో జిల్లా పోషణ పక్షం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ పక్షం–2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ నెల 8 నుండి 22 వరకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయ%శీ% తోఅంగన్వాడి కేంద్రం, ప్రాజెక్ట్ మరియు జిల్లా స్థాయిలో (4) రకాల ప్రతి పాదిత నేపద్యాలు(మొదటి 1000 రోజులపై దృష్టి, లబ్దిదారుల మాడ్యుల్ ను ప్రజాదరణ పెంపొందించడం, పిల్లల్లో ఉభకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి) పైన వివిధ రకాలైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా వ్యాప్తం గా ఉన్నహో 4 ఐ సి డిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న 640 అంగన్వాడి కేంద్రంలలో ఆరు సంవత్సరంల లోపు చిన్నారులలో, గర్భిణులు, బాలింతలలోపో శాకాహరలోపంతో భాధ పడుతున్న వారిని గుర్తించి అంగన్వాడి కేంద్రాల ద్వార అందిస్తున్న పోషకాహారం ఇతర సేవలను పూర్తిగా వినియోగించుకోనేల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జి, జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, డి పి ఆర్ ఓ రఫీక్, తహసీల్దార్ విజయ భాస్కర్, సూపర్ వైజర్, పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ఎల్పిజి గ్యాస్ సిలెండర్

# ధరలను వెంటనే తగ్గించాలి:సిపిఐ



సదాశివపేట, ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక ) ఎన్ డి ఏ ప్రభుత్వం మొన్న ఎల్పిజి సిలెండర్ పై ఏకంగా రూ 50పాయలు పెంచిన ధరలనులను వెంటనే తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ తో నిరసన వ్యక్తం చేయడం జరిగింది సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం తాజుద్దీన్ మాట్లాడుతూ మోదీ గారు గత ఎన్నికల్లో మేం కూడా మళ్లీ అధికారంలోకి వస్తే నిత్యావసర వసంతం తగ్గిస్తామని ప్రతి పేద మధ్యతరగతి ప్రజల ఆదాయాన్ని పెంచుతామని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా ఆచరణకు నోచుకోలేదు పైగా ఏకంగా ఎల్పిజి సిలిండర్ పై 50 రూపాయల పెంచడం నిజంగా సిగ్గుచేటు ఈ పెంపుతో పేద మధ్యతరగతి ప్రజలపై మరింత భారం పడనుంది ముల్గే నక్కపై తాటికాయపడినట్లు కేంద్రం వేవహా రిస్తుంది మరో ప్రక్క అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ అయిల్ తగ్గిన్నాయి ఈ లెక్కన దేశంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గాలి. అయితే దీనికి పూర్తిగా విరుద్ధంగా మోదీ ధరలను పెంచుతున్నాడు ఈయన వూడిగామంతా కార్పెట్ సంస్థలకు కంపెనీకి చేస్తున్నాడు పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి షఫీ, రజినీ,సాదిక్ అలీ,లింగం,మైబెల్లి ఏం రమేష్,శ్రామిమిక మహిళా కార్యదర్శి అనుసుజ యాదవ్,రైతు మహిళా కార్యదర్శి బుజ్జమ్మ తస్లీమ్ రాజమ్మ. శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు

## స్వయంకృషి మహిళా వృద్ధులకు

# సహాయం చేసిన మనం స్వచ్ఛంద సంస్థ

మంగపేట,ఏప్రిల్,10 (తెలంగాణ పత్రిక) ములుగు రోడ్డు, జిల్లాలో ఉన్న స్వయంకృషి మహిళా వృద్ధాశ్రమానికి మనం స్వచ్ఛంద సంస్థ వారు వృద్ధులు నిద్రించడానికి 5 బల్లలను అందజేశారు. ఈ సందర్భంగా మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ములుగు రోడ్ లోని గల స్వయంకృషి మహిళ వృద్ధాశ్రమ వృద్ధులు నిద్రించడానికి బల్లలు కావాల్సిందిగా కోరినారని వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని మనం స్వచ్ఛంద సంస్థ వారు వృద్ధులకు కావలసిన బల్లలను అందజేయడానికి బండి శ్రవణ్ కుమార్ సహకారంతో, ఇందుకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను సహకరించిన వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) కి కృతజ్ఞతలు తెలియజేశారు. నానాటికి వృద్ధాశ్రమాలు పెరిగిపోతున్నాయని కొంత మంది తల్లిదండ్రులను తమ బాధ్యత నిర్వహించకుండా భార్య పిల్లల్ని ముఖ్యం అనుకుంటూ తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలలో విడిచి వెళుతున్నారని బాధ్యత రహితంగా మెదులుతున్నారని సమాజానికి ఇది ఎంత మాత్రం శ్రేయస్కరం కాదని సమిష్టి కుటుంబాలు కలిసిమెలిసిగా ఉన్నప్పుడే పిల్లలు కూడా తమ తల్లిదండ్రులకు విలువనిస్తారని ఉమ్మడి కుటుంబాలు మళ్లీ పురాణావృతం కావాలని ఆశిస్తున్నట్లు తెలియజేశారు. స్వయంకృషి వృద్ధాశ్రమంలోని వృద్ధులు మనం స్వచ్ఛంద సంస్థ సభ్యులు తమకి సౌకర్యవంతంగా నిద్రించడానికి 5బల్లలు అందజేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ రాజేంద్ర ప్రసాద్, బండి శ్రవణ్ కుమార్, చింత ప్రసాద్, శైలేష్, నాగరాజు, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడపడుచు వరం



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10 కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడపడుచులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే వరమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి అన్నారు. గురువారం నేరేడుచర్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కును లబ్ధిదారులు 11వ వార్డుకు చెందిన కల్లూరి పద్మ వైఫ్ ఆఫ్ రామలింగం కు మునిసిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డిలతో కలిసి వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి నాయకత్వంలో నేరేడుచర్ల పట్టణం అన్ని విధాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దూసుకెళ్తుందని, అర్హులైన పేదలందరు సన్న బియ్యం తింటున్నారని, నేడు మహిళలు ఉచిత బస్సుల్లో ప్రయాణం ప్రయాణిస్తున్నారని, ఉచిత విద్యుత్ తో పేదలందరికీ ఉచిత కరెంటు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆకారపు వెంకటేశ్వర్లు, చింతమల్ల సైదులు బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరే కృష్ణారెడ్డి, షేక్ ఇస్తియాక్, శ్రీరామ్ రెడ్డి, సుఖేందర్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన పంచాయతీ రాజ్





మునగాల – ప్రతినిధి, ఏప్రిల్ 10, (తెలంగాణ పత్రిక): మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పంచాయతీ రాజ్ ఏఈ వసంత గురువారం పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపం ఉండవద్దని సూచించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బోల్ల వెంకట రెడ్డి మాట్లాడుతూ కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సహకారంతో ఎన్ఆర్ఈజిఎస్ నుంచి గ్రామానికి వచ్చిన నిధులతో కాలని నుంచి కెనాల్ వరకు సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే పద్మావతి సహకతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్రా శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్లు బాదే ఎర్రయ, రాంపంగు సైదులు, తాళ్ళ పాక బ్రహ్మం, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశిని శ్రీను, కందుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాప్ ల్లో ప్రధాని చిత్రపటం ఏర్పాటు చేయాలంటూ వినతి



మఠంపల్లి, ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సన్న బియ్యం పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా 5 కేజీల బియ్యం ఉన్నందున సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో ప్రతి ఒక్క రేషన్ షాపులో నరేంద్ర మోడీ చిత్రపటం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మఠంపల్లి మండల తాహసీల్దారు మంగా కు మఠంపల్లి మండల బిజెపి అధ్యక్షులు బి వెంకట శివ ఆధ్వర్యంలోగురువారం వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు సంపతి ఆదినారాయణ యాదవ్,పందిరి నరసింహారెడ్డి, గుండా కోటేశ్వరరావు,తుంగం వీరయ్య, మూడవ స్వామి,నాగు నాయ క్,శివాజీ నాయక్ నిమ్మల నాగమణి, బొడ్డు పుష్పలత, రంగానాయక్,తుల్చి యానాయక,సైదా నాయక్, బొడ్డు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# దళారీ వ్యవస్థను నమ్మి మోసపోవద్దు... టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి

నంగునూరు, ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక):దళారి వ్యవస్థను నమ్మి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకోవాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి సూచించారు. గురువారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని గట్ల మల్యాల, ఖాతా గ్రామాలలో ఐకెపి ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఐకేపీ సిబ్బంది, రైతులు, హమాలీలు ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహిస్తే ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవచ్చని చెప్పారు. రైతులు పండించిన ధాన్యాన్ని అరబెట్టుకుని కొనుగోలు సెంటర్లకు తీసుకురావాలన్నారు. దళారీ వ్యవస్థను నమ్మి రైతులు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2320/-రూపాయలు, బి గ్రేడ్ ధాన్యానికి 2300 రూపాయల మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు చొప్పున బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి, పయ్యావుల యెల్లం యాదవ్, మాజీ సర్పంచ్ తిప్పని రమేష్, గాండ్ల రమేష్, బాగు శ్రీకాంత్ యాదవ్, కరెడ్ల వెంకట్ రెడ్డి, పంగ శేఖర్ రెడ్డి, మల్లేశం, రాగుల మైసయ్య, వెంకటేష్, బండారి రాజు, చల్ల శ్రీనివాస్ రెడ్డి, ఆరెపల్లి సురేష్, రజినీకాంత్, ఘనపూర్ భాను తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరగే డిగ్రీ థియరీ పరీక్షలు బహిష్కరణ

## మహాత్మా గాంధీ యూనివర్సిటీ అసోసియేషన్ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 10:తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల అసోసియేషన్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ రెడ్డి పిలుపు మేరకు గత నాలుగు సంవత్సరములుగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం వలన 2వ తారీకు నుండి 9వ తారీకు వరకు జరగవలసిన డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరించిన విషయం తెలిసినదే. అయినప్పటికీ నేటి వరకు కూడా ఫీజు రీయంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లను విడుదల చేయకపోవడం వలన ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల అసోసియేషన్ సభ్యులు వైస్ ఛాన్సలర్ కు వినతి పత్రం ఇచ్చినారు. థియరి పరీక్షలను ఫీజు రీయింబర్స్మెంట్ వచ్చేవరకు నడపలేము అని భవనాల అద్దె చెల్లించే పరిస్థితి లేదని భవన యజమానులు కళాశాలలకు అద్దె చెల్లించలేదని తాళాలు వేసుకుంటున్నారు. ఇప్పుడున్న ఈ సంక్లిష్ట పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఫీజు రియంబర్స్మెంట్ వచ్చేవరకు కళాశాలలో నడపలేమని అన్నారు. 11-04-2025 న జరగవలసిన డిగ్రీ



థియరీ పరీక్షలు బహిష్కరిస్తున్నామని మహాత్మా గాంధీ యూనివర్సిటి పరిధిలో జరగవలసిన 1వ 3వ 5వ సప్లమెంటరీ పరీక్షలు మరియు 2వ 4వ 6వ రెగ్యులర్ పరీక్షలను మహాత్మా గాంధీ యూనివర్సిటీ అసోసియేషన్ ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తెలియజేసినారు.

# అర్హత లేని వైద్యం... రోగుల ప్రాణాలతో చెలగాటం

## - అశాస్త్రీయ చికిత్సా విధానాలతో అర్శమొలల వైద్యం- అర్శమొలల చికిత్సా కేంద్రాలలో అశాస్త్రీయ చికిత్సా విధానాలతో రోగులను దోసుకుంటున్నారు- మొలల వైద్యం పేరుతో ఒక్కో పేషంట్ నుండి రూ. 30,000 పైగా వసూలు చేస్తున్నట్లు వెల్లడి





సూర్యాపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక ): ప్రస్తుత జీవన విధానంతో చాలా మంది పైల్స్ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఒక్కసారి పైల్స్ వస్తే నరకయాతన ఉంటుంది. ఒకే చోట కదలకుండా కూర్చోలేక.. సరిగ్గా నడవలేక.. బాధపడు తుంటారు. పైల్స్ ను మన భాషలో అర్శమొలలు అంటారు. ప్రతి నలుగురిలో ఒకరిని అర్శ మొలల సమస్య వేధిస్తోంది దాన్ని ఆసరాగా చేసుకొని అర్శమొలల చికిత్సా కేంద్రాలలో అశాస్త్రీయ చికిత్సా విధానాలతో రోగులను దోచుకుంటున్నారు. మొలల వైద్యం పేరుతో ఒక్కో పేషంట్ నుండి దాదాపు రూ. 30,000 వేలుకు పైగా వసూలు చేస్తున్నట్లు రోగులు తెలిపారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రం అర్శమొలల దవాఖానల ఇష్టారాజ్యంగా మారింది సరైన అర్హత లేకుండా చట్టవిరుద్ధంగా అర్శ మొలల చికిత్స కేంద్రాలు, క్లినిక్లు మరియు క్లినిక్ దగ్గరలోనే ఇన్పేషెంట్స్ కొరకు పడకలను (బెడ్స్) ఏర్పాటు చేసి ప్రత్యేక కేంద్రాన్ని నడుపుతూ ఇన్పేషెంట్ రోగులకు అవసరమైన అన్ని రకాల మందులు ఇంజెక్షన్లు మెడికల్ పెరిఫెరల్స్ ఫార్మసిస్ట్ లేకుండానే అమ్మకాలు జరుగుతాయి. ఈ కేంద్రాలలో స్టెరాయిడ్ ఇంజెక్షన్లు, అనస్థీషియా ఇంజక్షన్లు మోతాదుకు మించి రోగులకు ఇవ్వడం రక్త నమూనా సేకరణ పాయింట్ కోసం డయాగ్నస్టిక్ సెంటర్లతో మీలాఖత్ అయి రోగులను పీల్చి పిప్పిచేస్తు న్నారు అనస్థీషియా (మత్తు)డాక్టర్ లేకుండానే రోగులకు మత్తు సూది వేసి పైల్స్, ఫిస్టులాతో పాటు వంటి ఆపరేషన్ చేయడం కనీస అర్హత లేని సిబ్బంది సెలైన్ బాటిళ్లు ఎక్కించడం, సూదులు వేసి రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నరు. సరైన అర్హతలు లేకుండా అర్శమొలల కేంద్రాలు, ప్రైవేట్ క్లినిక్స్, డయాగ్నస్టిక్ సెంటర్లు నిర్వహిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ అడ్డగోలు ట్రీట్మెంట్ చేస్తున్న బోగస్ వైద్యుల, సర్టిఫికెట్లను పరిశీలించి ప్రజలకు తెలియజేయాలని అనుమతులు లేని అర్శమొలల చికిత్సా కేంద్రాలు, ప్రైవేట్ క్లినిక్లు డయాగ్నస్టిక్ సెంటర్లపై జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆకస్మిక తనిఖీలు చేసి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ధర్మసాగర్ లో బి టి ఎన్ సి న్యూట్రిషన్ కేంద్రం ప్రారంభం





ధర్మసాగర్ ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో సోంపెల్లి బ్లేస్సి తిమోతి ఆధ్వర్యంలో బి టి ఎన్ సి న్యూట్రిషన్ కేంద్రాన్ని గురువారం బి టి ఎన్ సి సభ్యులతో కలసి ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో హెర్బల్ న్యూట్రీషియన్ కేంద్రం సభ్యులు ఎండి సాదిక్ సాజిదా మాట్లాడుతూ ఒక తల్లి తన బరువు తగ్గించుకోవడంలో భాగంగా అనేక రకాల ఇంగ్లీష్ మెడిసిన్ ఉపయోగించి వాటిని అధిక మోతాదులో తీసుకోవడం వల్ల మరణానికి గురైందని అది చూసి తట్టుకోలేని తన కుమారుడు భవిష్యత్తులో ఎవరు ఇలా అనారోగ్యంతో మరణించకూడదనే ఉద్దేశంతో అతని ఆలోచనలోంచి పురుడు పోసుకున్నదే బి టి ఎన్ సి న్యూట్రిషన్ సంస్థ అని తన తల్లిలా ఎవరు ఇలా చనిపోకూడదనే ఉద్దేశంతోనే బిపి షుగర్ థైరాయిడ్ గుండె జబ్బులు కిడ్నీ జబ్బులు కీళ్ల నొప్పులు అధిక బరువు దేహంలోని ఎలాంటి భాగాలకైనా కూడా దుష్ఫలితాలు లేని హెర్బల్ ప్రొడక్ట్స్ ను రూపొందించి తనపైనే తాను ప్రయోగాలు చేసుకొని దాంట్లో 100 శాతం విజయవంతం అయ్యాడని దానిని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో అన్ని గ్రామాలలో ఈ హెర్బల్ ప్రోడక్ట్ జ్యూస్ ను అందించాలనే ఉద్దేశంతో ధర్మసాగర్ మండల కేంద్రంలో న్యూట్రిషన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని దీనినీ అందరూ వినియోగించుకొని ఆరోగ్యమైన జీవితం గడపాలని పిలుపునిచ్చారు. బి టి ఎన్ సి న్యూట్రిషన్ సెంటర్ ధర్మసాగర్ నిర్వాహకురాలు బ్లేస్సి తిమోతి మాట్లాడుతూ తన కుటుంబంలో అందరూ ఈ హెర్బల్ ప్రొడక్ట్స్ జ్యూస్ వల్ల ఆరోగ్యంగా ఉండగలుగుతున్నారని దీనిని అందరికీ అందించాలని ఉద్దేశంతో ఇక్కడ ప్రారంభించడం జరిగిందని నూటికి నూరు శాతం ఈ హెర్బల్ ప్రొడక్ట్స్ జ్యూస్ వల్ల ఆరోగ్య ప్రయోజనం కలుగుతుందని మండల ప్రజలు ఈ న్యూట్రిషన్ కేంద్రాన్ని ఉపయోగించుకొని ఆరోగ్య జీవితాన్ని గడపాలని కోరారు. ఆరోగ్య సమస్యలు ఉండి బి టి ఎన్ సి న్యూట్రిషన్ తీసుకోవాలనుకునేవారు ధర్మసాగర్ గవర్నమెంట్ కాలేజీ రోడ్డులో గల న్యూట్రిషన్ కేంద్రంలో గాని పూర్తి వివరాలకు 7569867987 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్డు శాంతి సాగర్ సోంపల్లి అన్వేష్ మనోజ్ కుమార్ చిలుక రాజు రాజేందర్ ఇమ్మడి ప్రవీణ్ మాచర్ల బాబు సాంబశివుడు మండల వజ్రమ్మ ప్రవలిక అనుష గౌరీ ప్రసాద్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టండి

## - పీపీపీ విధానంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం-ఇన్వెస్టర్లకు మెరుగైన రాయితీలు కల్పించి పూర్తి సహకారం అందిస్తామని భరోసా

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 తెలంగాణ పత్రిక: దక్షిణాసియా 20వ హెూటల్స్ ఇన్వెస్ట్మెంట్ కాన్ఫరెన్స్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు హెూటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక భేటీ తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పర్యాటక విధానంతో దేశంలో ఎక్కడ లేని విధంగా ఆతిధ్య రంగంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం ముంబయి పోవై లేక్ లో జరిగిన దక్షిణాసియా 20వ హెూటల్స్ ఇన్వెస్ట్మెంట్ కాన్ఫరెన్స్ లో మంత్రి జూపల్లి పాల్గొన్నారు. ప్రఖ్యాత హెూటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో మంత్రి జూపల్లి ప్రత్యకంగా సమావేశమై తెలంగాణ ఆతిధ్య రంగంలో పెట్టుబడులు పెట్టి పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ (పీపీపీ) విధానం ద్వారా పర్యాటకాభివృద్ధి చేయాలని భావిస్తున్నామని, పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు వచ్చే పెట్టుబడిదారులకు పెద్ద ఎత్తున మెరుగైన రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పించి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులకు తొలి గమ్యస్థానంగా తెలంగాణను నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. పర్యాటకులను ఆకర్షించేలా రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, హెరిటేజ్, మెడికల్, వెల్ నెస్ టూరిజంను అభివృద్ధి చేసేలా నూతన పర్యాటక విధానాన్ని రూపొందించామని వివరించారు. రాష్ట్రంలో 2030 నాటికి రూ. 15 వేల కోట్ల పెట్టుబడుల సమీకరణ, 3 లక్షల ఉద్యోగాల కల్పన, రెట్టింపు వృద్ధి, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య ఆధారంగా తెలంగాణను దేశంలో మొదటి ఐదు రాష్ట్రాల్లో ఒకటిగా నిలపాలనే ఆశయంతో పని చేస్తున్నామని పేర్కొన్నారు.



# పాలకవీడు జడ్పీహెచ్ఎస్ స్కూల్ కు బీరువా బహుకరించిన పూర్వ విద్యార్థులు



పాలక వీడు తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10 :జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ పాలక వీడు 1986- 87 బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్కూల్ కు బీరువ బహుకరించినారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ ఎం ఈ ఓ కాటయ్య ది ర్శించర్ల హై స్కూల్ హెడ్మాస్టర్ టి. సత్యనారాయణ రెడ్డి సజ్జాపురం మాజీ సర్పంచ్ గుర్రం ధన మూర్తి బొత్తల పాలెం సత్యనారాయణ పాలక వీడు బైరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ఏర్పాట్లను పరిశీలించిన కమీషనర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతి నిధి (తెలంగాణ పత్రిక) :సామాజిక ఉద్యమ నాయకులు,సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకల ఘనంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్, బిసి సంక్షేమ అధికారులను ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రం లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం వద్ద జయంతి వేడుకల ఏర్పాట్లను ఉత్సవ కమిటీ సభ్యులు,మున్సిపల్ చాలా రెడ్డికమిష నర్, బీసీ సంక్షేమ అధికారి తో కలిసి పరిశీలించారు. భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామలింగం,బీసీ సంక్షేమాధికారి యాదయ్య, మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు కొడారి వెంకటేష్ లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, జయంతి వేడుకలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి, బిసి నాయకులు చిన్నగారి కృష్ణ, తాడూరి అంజయ్య పాల్గొన్నారు

# సాలె రమ కుటుంబాన్ని పరామర్శించిన మాలమహా నాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను...



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 10): ఖమ్మం నగరంలోని వికలాంగుల కాలనీలో నివాసం ఉంటున్న సాలె రమ ఇటీవల అనారోగ్య సమస్యతో మృతి చెందింది. గురువారం ఆమె దశదిన కార్యక్రమానికి వెళ్లిన మాలమహనాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో సంఘం నాయకులు కామ ప్రభాకర్,కరాటే వేణు,జమ్మి వీరబాబు,గుమ్మడి కనక రాజు,సలవాది రామారావు,పుల్లోజి ఉదయ్ ఉన్నారు.

# అమరజీవి కామ్రేడ్ రజబ్ అలీ గారికి నివాళులు అర్పించిన సి పి ఐ మండల నాయకులు



సుజాతనగర్ మండలం ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక) ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండల కేంద్రంలోనిసి పి ఐ పార్టీ ఆఫీస్ నందు నిస్వార్థ, నిబద్ధత కలిగిన కమ్యూనిస్ట్ నాయకుడు, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం ప్రజాక్షేత్రంలో ప్రజల కొరకు పోరాడినటువంటి మహానేత సుజాతనగర్ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ రజబ్ అలీ 29వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. సుజాతనగర్ సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు సుజాతనగర్ మండల సంయుక్త కార్యదర్శి కొమరి హనుమంతరావు మాజీ ఎంపీటీసీ మూడ్ గణేష్ విద్య కమిటీ చైర్మన్ కొమరి కృష్ణ మండే నాగేశ్వరావు ,కత్తి వెంకన్న గారు,జోనబోయిన కొమరయ్య ,ఆకుల వెంకన్న గారు,దొడ్డ వెంకన్న ,భూక్య రవి ,భూష్కని నరేష్ కత్తి రాములు, గుర్రం సత్యం , ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి భూక్య రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానిబి. ఆర్. ఆర్. ఫౌండేషన చైర్మన్ ఆర్థిక సహాయం

చేర్యాల,( కొమురవెల్లి )ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక)కొమురవెల్లి మండలంలో రసులాబాద్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల పోచయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని గుర్తించి మృతురాలి కుటుంబానికి బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబానికి నా వంతు సహాయకారంగా సహాయం అందించడంలో ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పచ్చుమడ్ల స్వామి గజ్జె వెంకటేష్ లింగంపల్లి మధు లింగంపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్త్ యూనివర్సిటీ ఏర్పాటుపట్ల హర్షం వ్యక్తం చేసినకాంగ్రెస్ పార్టీ భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచలో ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విశ్వవిద్యాలయం ప్రస్తుతం అక్కడ ఉన్న మైనింగ్ కాలేజీని అప్‌గ్రేడ్ చేసి ఏర్పాటు చేయబడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు, మరియు దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో) కూడా జారీ అయ్యాయి. ఈ విశ్వవిద్యాలయం భూమి శాస్త్రాలు (ఎర్త్ సైన్సెస్)పై ప్రత్యేక దృష్టి సారించి విద్య, పరిశోధనలను ప్రోత్సహిస్తుంది. ఇది దేశంలో తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కావడం వల్ల తెలంగాణ రాష్ట్ర ఖ్యాతి జాతీయ స్థాయిలో పెరుగుతుందని భావిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలిపారు,హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ఉత్సవాలు సిడిపిఓ అంజమ్మ సుప్రవేజర్ గ్రేసి



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10రాయికోడ్ మండల పరిధిలోని కర్చల్ గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో ఆర్థిక ఉత్సాహాలు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి నుంచి ఒకటవ తరగతికి వెళ్తున్న విద్యార్థులకు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి సర్టిఫికెట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో మొదటిసారిగా ఆర్థిక ఉత్సవాలు వేడుకలు నిర్వహించినందుకు సంతోషకరంగా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో సిడిపిఓ అంజమ్మ, సుప్రవేజర్ గ్రేస్, అంగన్వాడి టీచర్ ఆయమ్మ, తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ జన్మదిన వేడుకలు ఘనంగా



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10 రాయికోడ్ మండల లో శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్ పాటిల్ గా జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్,యూత్ అధ్యక్షులు అంజి. ముదిరాజ్, మండల నాయకులు కాశీ బసవరాజ్ పటేల్ ,మల్లు పాటిల్,రాములు, రాయి కోడ్ గ్రామ అధ్యక్షులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో పోషక పక్వాడ్ కార్యక్రమం



పెబ్బేరు వనపర్తి జిల్లా (తెలంగాణ పత్రిక)10 ఏప్రిల్ పెబ్బేరు మండల పరిధిలో రంగాపూర్ గ్రామంఅంగన్వాడి కేంద్రాలలో గురువారం పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పెబ్బేర్ ప్రాజెక్టులో జిల్లాసంక్షేమ అధికారి సుధారాణి మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలకు పోషకాహారం ఉపయోగాలను వివరించారు. తల్లులకు ప్రీస్కూల్ కార్యక్రమాల గురించి అవగాహన కల్పించి ఓ చిన్నారికి అన్న ప్రసన్న, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిడిపిఓ బాలేశ్వరి,ఏసీ డిపిఓ,ఝాన్సీ లక్ష్మి, సూపర్వైజర్ వినోద,ఎం ఎల్ హెచ్ పి వినీలా,ఏఎన్ఎం శివకుమారి,అంగన్వాడి టీచర్లు నర్మదా,రాదా,లలిత, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



# పెంచిన గ్యాస్ పెట్రోల్ ధరలు వెంటనే తగ్గించాలి

### - నిరసన కార్యక్రమం చేపట్టిన సీపీఎం పార్టీ మండల కమిటీ- సీపీఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు

చర్ల ఫిబ్రవరి 10( తెలంగాణ పత్రిక) మండల కేంద్రంలో పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మచ్చ రామారావు మాట్లాడుతూ బీజేపీ ప్రభత్వం వచ్చిన తర్వత ప్రధాన మంత్రి మోదీ గ్యాస్ ధరలు పెంచుతూ మహిళల పై భారాలు మోపుతున్నారని, ఒక వైపు గ్యాస్ సబ్సిడీ అని చెబుతూనే పూర్తిగా అమలుకాకుండానే మరో వైపు గ్యాస్ ధరలు పెంచి మహిళను ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు ఇలా పెంచుకుంటూ పోతే మహిళలు అందరూ ఏకం అయ్యి బీజేపీ ప్రభుత్వం బుద్ధి చెప్తారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు మహిళా సమస్యలను, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టే దానిలో విఫలం అయ్యారని అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే 6 గారంటీలు ఇస్తామని మహిళలకు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక పథకాలు మర్చిపోయాడన్నారు. ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని, లేకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు



నిర్వహిస్తామని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పామర బాలాజీ, పొడుపుగంటి సమ్మక్క, కారం నరేష్, ఉడుగుల చారువాని, వరదల వరలక్ష్మి, మండల నాయకులు పాముల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో... అగమైన అన్నదాతలు.!?

### - ఎకరానికి రూ.20వేల పంట నష్ట పరిహారం ఇవ్వాలి
### - మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట నియోజకవర్గంలో గురువారం తెల్లవారుజామున కురిసిన అకాల వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో వడగండ్ల వర్షం అన్నదాతలకు తీవ్రమైన నష్టం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆరుగాలం కష్టం నేల పాలు అయిందని బాధను వ్యక్తం చేశారు.. నియోజకవర్గంలో వరి, మొక్కజొన్న, మామిడి, వివిధ రకాల పంటలకు అకాల వర్షం తీవ్ర నష్టం చేసిందన్నారు. నష్ట పోయిన పంటలకు ఎకరానికి రూ. 20వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులతో ఫోన్ లో మాట్లాడినట్లు తెలిపారు. వ్యవసాయ అధికారులను క్షేత్ర స్థాయి లో పర్యటనకు పంపాలని పంట నష్టం అంచనాలు వేసి నష్ట పోయిన రైతుల జాబితాను/నివేదికను ప్రభుత్వానికి పంపాలన్నారు.



ఆందోళనలో ఉన్న అన్నదాతలను అదుకోవాలని చెప్పారు. రైతులు దైర్యంగా ఉండాలని అధైర్య పడవద్దని, ఆందోళన చెందవద్దని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సహాయం అందిస్తామని హరీశ్ రావు హామీ ఇచ్చారు.

## ఘనంగా మంగంపేట
# శ్రీ సీతారాముల శోభాయాత్ర రథోత్సవం



పటాన్చెరు ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక ): – ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి, బాల్రెడ్డి , వెం కటేశం గౌడ్ జిన్నారం మండలానికి చెందిన మంగంపేట గ్రామంలో గురువారం తెల్లవారుజామున సీతారాముల రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ రథోత్సవంలో ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కోలన్ బాల్ రెడ్డి, జిన్నారం వెంకటేశం గౌడ్ పాల్గొన్నారు. అలాగే ఉమ్మడి జిన్నారం మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు ఆలయ ప్రాంగణాన్ని శోభాయమానంగా అలంకరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీరాముడి కృపతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నాయకోటి రాజేష్, దేవాలయ కమిటీ అధ్యక్షులు గణేష్, ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు,డైరెక్టర్ మోహన్, కృష్ణ గౌడ్, శ్రీధర్ గౌడ్, అది రామకృష్ణ, శ్రీకాంత్ గౌడ్,మంగంపేట గ్రామం అధ్యక్షులు వెంకటేష్, మల్లేశం,కదీర్, నాగరాజు, రవి, శ్రీకాంత్, రతన్, కుమార్, నాగరాజు,నవీన్ శ్రీశైలం, బిక్షపతి,ఉమ్మడి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగ పెద్దతేరు మహోత్సవం
## -సిరసనగండ్ల గుట్టపైన శ్రీరాముని బ్రహ్మోత్సవాలు

### -వేలాదిగా తరలివచ్చిన భక్తులు


తెలంగాణ పత్రిక:నాగర్ కర్నూల్ జిల్లాలో కన్ను పండువగా అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి గుట్ట పైన రాములోడి సన్నిధిలో పెద్ద తేరు బ్రహ్మోత్సవానికి వేలాదిగా భక్తులు తరలివచ్చిన వచ్చారు. 14 దశాబ్దం పద్మ నాయకుల హయంలో 300 అడుగుల ఎత్తున గుట్ట పైన వెలసిన శ్రీ సీతారామచంద్ర శిరసనగండ్ల ఆలయం నిర్మించబడింది. రెండో భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సిరిసినగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయం లో పతియేట శ్రీరామనవమికి సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. శ్రీ రామనవమికి ప్రారంభమై అయిన రోజు నుంచి ఈ బ్రహ్మోత్సవాలు వారం రోజులుగా కొనసాగుతూ ఉంటుంది. గురువారం రోజు ఉదయం ఐదు గంటలకి పెద్ద తీరు రత మహోత్సవం ఘనంగా జరిగాయి. సీతారామచంద్ర స్వామి రథోత్సవానికి తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి భారీగా భక్తులు తరలివచ్చారు. అర్చకులు పెద్ద తేరు రథం మహోత్సవం నాడు రతాన్ని బాగా అలంకరించి భక్తులందరూ లాగడం కోసం రతానికి ముస్తాబ్ చేసి భక్తులలు మొక్కులు తీర్చుకోవడానికి మోకు కడతారు . రథానికి అర్చకులు పూజ చేసి రతాన్ని



భక్తులందరికీ కోరికలు తీర్చడానికి భక్తుల మధ్యలోకి తీసుకొచ్చి శ్రీ సీతారామచంద్ర స్వామి రథోత్సవం శ్రీరాముని రథం పైన భక్తుల మధ్యలో ఊరేగించారూ. సిరసనగండ్ల గుట్ట సీతారామచంద్రస్వామి ఆలయాన్ని అయోధ్య నగర్ అని పిలుస్తారు. అయోధ్య నగర్ పైన పెద్దతేరు రథం పైన శ్రీ సీతారామచంద్రస్వామినీ ఊరేగిస్తుంటే అయోధ్య నగర్ పైన జనసంద్రత మధ్యలో భక్తులు జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ నినాదంతో ఊరేగింపును కొనసాగించారు. భక్తులు సుమారు లక్షపైగా శ్రీరాముని దర్శించుకున్నట్టు ఆలయ చైర్మన్ రామ్ శర్మ తెలిపారు.

## వినియోగంలోకి వచ్చిన జిల్లా పోలీసు సాయుధ దళ నూతన కార్యాలయ భవనం

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చొరవతో నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిన జిల్లా పోలీసు సాయుధ దళ కార్యాలయ భవనం పని పూర్తి చేసుకొని వినియోగంలోకి వచ్చింది. నేపథ్యంలోకి వెళితే కొత్త జిల్లాలు ప్రారంభమైనప్పటి నుండి సాయుధ దళ కార్యాలయాన్ని వనపర్తి రెడ్డి సేవా సమితి సంఘ భవనంలో తాతకాలికంగా ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి నెల 88 వేలు అద్దె చెల్లించడంతో పాటు సాయుధ పోలీసులు విధులు నిర్వహించేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కి తెలిసింది. నూతన పోలీసు సాయుధ దళ భవనం నిర్మాణం అసంపూర్తిగా ఉన్న విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రత్యేక చొరవ తీసుకొని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో చర్చించారు. కలెక్టర్ నిధుల నుండి 10 లక్షల రూపాయలు, పెబ్బేరు షుగర్ ఫ్యాక్టరీ 2లక్షల 50వేల రూపాయల సహకారంతో సాయుధ దళ కార్యాలయ నూతన భవనం యొక్క మిగతా నిర్మాణం పూర్తి చేయించారు. అత్యాధునిక హంగులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి సాయుధ పోలీసు అధికారులకు,సిబ్బందికి కానుకగా ఏప్రిల్ నెల 4వ తేదీన తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ తో ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా గురువారం పోలీసు సాయిధ



దళ కార్యాలయ అధికారులు, సిబ్బంది పోలీసు సాయిధ దళ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ప్రత్యేక చొరవతో చూపిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కి పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, హెూమ్ గార్డ్ సిబ్బంది, తమ సంతోషం వ్యక్తం చేస్తూ ఎస్పీని శాలువాతో సన్మానించారు. ఎస్పీ సన్మాన కార్యక్రమంలో జిల్లా పోలీసు సాయుధ దళ అదనపు ఎస్పి వీరారెడ్డి, వనపర్తి జిల్లా ఇన్చార్జ్ అదనపు ఎస్పీ ఉమామహేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పల నాయుడు, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన నూనె కుమార్



కొండపాక, ఏప్రిల్ 10,(తెలంగాణ పత్రిక):సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిదని బిఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ అన్నారు. గురువారం కొండపాక మండలం దుద్దెడ బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దుద్దెడ గ్రామానికి చెందిన జక్కుల మమత 13,500, కురాటి లావణ్య 9500, సంగు రమణ 17,500 రూపాయల చెక్కులను నూనె కుమార్ యాదవ్ అందించారు. ఈ సందర్భంగా నూనె కుమార్ మాట్లాడుతూ దుద్దెడ గ్రామానికి చెందిన ఈ ముగ్గురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కు మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి ల సహకారంతో మంజూరయ్యాయన్నారు. నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడి, ఆర్థికపరమైన ఇబ్బందుల్లో ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవడానికి ఎల్ఓసి ద్వారా, డిశ్చార్జ్ అయిన తర్వాత అయితే సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎస్టి సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, యువజన విభాగం నాయకులు గుర్రాల రాజు యాదవ్, ఆరెళ్ళ అఖిల్ గౌడ్, గాధగోని రాకేష్ గౌడ్, చిక్కుడు సాయి ముదిరాజ్, జక్కుల బాలు యాదవ్, కురాటి రాజు యాదవ్, సంగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో తీవ్ర నష్టం... మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి



నంగునూరు ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక): అకాల వర్షాల వల్ల రైతులకు తీవ్రమైన నష్టాలు కలుగులుతున్నాయని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదేశాలతో నంగునూరు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి గీత, వడగండ్లతో నష్టపోయిన పంటలను గురువారం పరిశీలించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు చేతికందే సమయంలో ప్రకృతి కోలుకోలేని దెబ్బ కొడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన గురువారం తెల్లవారుజామున నంగునూరు మండలంలో బీభత్సం సృష్టించిందన్నారు. ఈదురు గాలులతో కురిసిన వానకు వరి నేలవాలిందని చెప్పారు. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వడగండ్లకు పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. మామిడి నేల రాలిందని ఆవేదన వ్యక్తం చేశారు మండలాల్లో ముంద్రాయి, రాజగోపాల పేట పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం వల్ల పంటలకు తీరం నష్టం జరిగిందని చెప్పారు.

## ధర్మాపూర్ అంగన్వాడి కేంద్రంలో అన్యువల్ డే ప్రోగ్రాం



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10 రాయికోదు మండలు ధర్మపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ మంజుల ఆధ్వర్యంలో అన్యువల్ డే ప్రోగ్రాం జరిపించడం జరిగింది అంగన్వాడి కేంద్రంలో గత మూడు నాలుగు సంవత్సరాల నుంచి ఆటపాట చదువు నేర్చుకొని పై చదువుల గురించికొంత మంది విద్యార్థులకు ప్రాథమిక పాఠశాలకు పంపడం జరిగింది అలాగే విద్యార్థులు పాటలు పాడటం మరియు ఆటలు ఆడటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఖదీర్ మరియు ప్రభుత్వ ఉపాధ్యాయురాలు శ్వేత అంగన్వాడి ఆయమ్మ కమలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

ఎబ్బేరు వనపర్తి జిల్లా10 ఏప్రిల్ (తెలంగాణ పత్రిక) కంచిరావు పల్లి గ్రామంలో ఆదర్శ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్ర%శీ% ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎస్సై యుగంధర్ రెడ్డి,సెక్రెటరీ మల్లయ్య , ఆలయ ధర్మకర్త పుల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ పెద్దలు యువకులు ఆదర్శ వాకార్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# వేములవాడలో నిత్యాన్నదాన సత్రం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

వేములవాడ ఏప్రిల్ 10తెలంగాణ దినపత్రిక దక్షిణ కాశీగా పేరొందిన శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు రాష్ట్రనిత్యాన్నదాన సత్ర భవనానికి టెండర్ నోటిఫికేషన్వేములవాడ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో నిత్యాన్నదాన సత్రం భవన నిర్మాణానికి ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. భవనం సువిశాలంగా ఉండేలా ఎకరంన్నర స్థలంలో, రెండు అంతస్తుల్లో నిర్మించనున్నారు. దీనికోసం ఇప్పటికే ప్రభుత్వం రూ.35కోట్లు మంజూరు చేసింది. 1990 నుంచే నిత్యాన్నదానం ప్రారంభమవ్వగా భక్తులకు పరిమిత సంఖ్యలో భోజన సదుపాయం కల్పిస్తున్నారు. ప్రభుత్వం శుభవార్త చెప్పింది. టీటీడీ తరహాలో రాజన్న సన్నిధిలో సైతం నిత్యాన్నదాన సత్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించిందిలిఇందుకోసం నిత్యాన్నదాన సత్రం భవన నిర్మాణానికి




ప్రభుత్వం టెండర్ జారీ చేసింది. ఆలయ సమీపంలో ఈ సత్రం ఏర్పాటు చేయనున్నారు

# వేములవాడ పట్టణ మోర్చా ఉపాధ్యక్షులుగా సగ్గు రాహుల్ నియామకం

వేములవాడ ఏప్రిల్ 10తెలంగాణ దినపత్రిక భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వేములవాడ పట్టణ బిజెపి శాఖ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ శాఖ ఆధ్వర్యంలో పలు పదవులను వారు భర్తీ చేశారు. వేములవాడ పట్టణ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా పట్టణానికి చెందిన సగ్గు రాహుల్ ను ఏకగ్రీవంగా నియమిస్తూ ఆయనకు నియమక పత్రాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ తను నియమకానికి కృషి చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,



పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డమీద శ్రీనివాస్, పట్టణ బిజెపి నేతలకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# రోడ్డు కి అడ్డం గా పడిన చెట్లని తొలగించిన బ్లూ కోల్ట్ సిబ్బంది

వేములవాడ రూరల్, ఏప్రిల్, 10, తెలంగాణ పత్రిక వేములవాడ రూరల్ మండలం నాగయ్య పల్లి గ్రామ శివారులో నిన్న రాత్రి గాలి,వాన కు కూలిన చెట్లు రోడ్డు కి అడ్డం గా పడటం తో ప్రయాణికుల కు ఇబ్బంది కలుగుతుంది అని గుర్తించిన బ్లూ కోల్ట్ సిబ్బంది శ్రీనివాస్, మల్లేశం, లు వెంటనే అప్రమత్తం అయి స్థానిక ప్రజలతో కలిసి చెట్లను తొలగించి ప్రమాదం జరగకుండా ప్రయాణికుల కి ఇబ్బంది కలగకుండా చూడటం తో స్థానిక ప్రజలు, వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ ఐ మారుతీ బ్లూ కోల్ట్ సిబ్బంది ని అభినందించారు.



# నెహ్రూ నగర్ స్కూల్లో అలరించిన ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 10తెలంగాణ పత్రిక భారతదేశ ఔన్నత్యం, భౌగోళిక, స్వరూప స్వభావాలు, వేష, భాషలు చిన్ననాటి నుండి అవగాహన కలిగి ఉండడానికి ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ కార్యక్రమం ఉపయోగపడుతుందని సిరిసిల్ల మండల విద్యాధికారి దూస రఘుపతి పేర్కొన్నారు. సిరిసిల్లలోని నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎస్ నెహ్రూ నగర్ హెచ్ఎం కే గణేష్ కార్యక్రమాన్ని గురించి వివరించారు. పాఠశాల చిన్నారులు హర్యానా రాష్ట్రాన్ని ఆవిష్కరించిన తీరు అందరిని ఆకట్టు కుంది. విద్యార్థులు హర్యానా రాష్ట్రం గురించి పేర్కొన్న విశేషాలు అలరించాయి అక్కడి ప్రజల భాష, వేషధారణ సాంస్కృతిక కార్యక్రమాల రూపంలో ప్రదర్శించారు. హర్యానా రాష్ట్ర భౌగోళిక స్వరూపాన్ని రాజకీయ అంశాలను స్పృశించారు. హర్యానా ప్రజల వేష ధారణలో పాల్గొన్న విద్యార్థులు తెలుగు వ్యవహారిక పదాలకు హర్యానా భాష లోకి




అనువదించి చెప్పడం గమనార్హం. ఈ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వాసాల హరిప్రసాద్, రఫీయుద్దీన్, త్రివేణి, చందన, కరుణ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ గోశాలకు ఎండు గడ్డి విరాళం





వేములవాడ, ఏప్రిల్, 10, తెలంగాణ పత్రిక.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం కోడెలకు నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల వాస్తవ్యులు వంచ రవీందర్ రెడ్డి సాయి రెడ్డి రైతులు రాజరాజేశ్వర స్వామి వారి ని దర్శించుకొని తిప్పాపురం గోశాలలో 5 ట్రాక్టర్ ల ఎండు గడ్డి ని విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు.

# కొండాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బడిబాట!

భీమరం-మేడిపల్లి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10 కొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆకుల లక్ష్మీ నరసయ్య మరియు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ అబ్దుల్ హమీద్ హాజరై బడిబాట గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ప్రభుత్వం ప్రభుత్వ విద్య కోసం అనేక కార్యక్రమాలను చేస్తూ ఆర్థికంగా బలోపేతం చేస్తుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ అబ్దుల్ హామీద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు మరియు ప్రైవేట్ పాఠశాలకు తేడాలు వివరించడం జరిగింది..అదేవిధంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు, వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నం అని, స్పోకెన్ ఇంగ్లీష్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, అబాకస్ ద్వారా గణితం నేర్పిస్తామని చెప్పడం



జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తార్ ఖలీద్ , గ్రామ కార్యదర్శి ఇషాక్ , పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేష్, రోజా , నరేంద్ర, శ్రేయోభిలాషులు,విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధన్..పాదయాత్రలో మేడిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు

భీమారం-మేడిపల్లి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు, మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డీ మరియు జై బాపు జై భీమ్ జై సంవిధన్ ప్రోగ్రామ్ ఇంచార్జ్ వెలిచాలా సత్యనారాయణ ఆద్వర్యంలో మేడిపల్లి మండలంలోని కల్వకోట మరియు కాచారం గ్రామాలలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేయడం జరిగింది..భారత రాజ్యాంగాన్ని, అంబేద్కర్‌ను కాపాడుకుందాం..బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను, మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ, దాని అనుబంధ సంస్థలు దాడులు చేస్తున్నాయని గుర్తు చేశారు. ఈ దాడులను క్షేత్రస్థాయి నుంచే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేద్కర్‌ను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తూందన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం అందేలా ప్రభుత్వం కృషి చెస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల మర్కెట్ కమిటి చైర్మన్ మాదం వినోద్ యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు మర్కెట్ కమిటి డైరెక్టర్ బలగం రాజేష్ ముభిన్



పాషా జిల్లా నాయకులు ఉరుమడ్ల లక్ష్మన్ మహిళ విభాగం మేధారి లక్ష్మి రాజన్న మాజీ ఎంపీపీ కంటే పోచయ్య మాజీ సర్పంచ్లు బొంగోని రాజగౌడ్ వెలమ నవీన్ రెడ్డీ మాజీ ఎంపీటీసీ దాసరి శంకర్ సీనియర్ నాయకులు , ఉరుమడ్ల నర్సయ్య శ్రీపతి దామోదర్ ముస్కేం జలంధర్ గౌడ్ మరిపెల్లి స్వామి గౌడ్ .. ఎడ్ల లక్ష్మినర్సయ్య సాయిని గంగారెడ్డి పనుగంటి రాజేష్ దేశెట్టి గంగాధర్ , అంకం ప్రభాకర్, వేముల లింబాద్రి , మార్గం నర్సారెడ్డి , యూసుఫ్ , రఫీ , అడ్లగట్ట నరేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు మార్గం నవీన్ శ్రీనాథ్ మరియు ముఖ్య కార్యకర్తలు, ఆయా గ్రామ ప్రజలు తదిరులు పాల్గొన్నారు..

# వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గుండా రవి

**- ఉత్కంఠకు తెర.**
**- ఎట్టకేలకు కుదిరిన సయోధ్య.**
**- చెరి 6 నెలలు అధ్యక్ష పదవి.**

వేములవాడ,ఏప్రిల్,10, తెలంగాణ పత్రిక.వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు బుధవారం బార్ అసోసియేషన్ హాల్లో జరగగా అధ్యక్ష పదవికి పోటీ చేసిన గుండా రవి, గుడిసె సదానందం కు చెరి 48 ఓట్లు రావడంతో ఎన్నిక టై అయింది. దీంతో ఎన్నికల అధికారి ఇద్దరి అభ్యర్థులతో చర్చలు జరపగా ఇరువురు సభ్యులు ఒప్పుకోకపోవడంతో ఎన్నికను ఎన్నికల అధికారి కేశన్న గారి గోపికృష్ణ వాయిదా వేశారు. గురువారం మరొకసారి ఎన్నికల అధికారి ఇద్దరు సభ్యులతో సమావేశం నిర్వహించగా, శాంతియుత వాతావరణం లో ఇరువురు సభ్యులు చెరి ఆరు నెలలు అధ్యక్ష పదవి లో కొనసాగుటకు ఒప్పుకున్నారు. మొదటి ఆరు



నెలలు గుండా రవి, తర్వాత ఆరు నెలలు గుడిసె సదానందం పదవిలో కొనసాగుటకు ఒప్పందం కుదిరింది. దీంతో నిన్నటి నుండి ఉత్కంఠకు దారి తీసిన అధ్యక్ష ఎన్నికలకు తెరపడింది.

# విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మల

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10:తిమ్మాపురం మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి విగ్రహ పున ప్రతిష్ట,వినాయక,నాగశేష నవగ్రహాలు ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా గురువారం క్షీరాదివాస హెూమం, కలశ స్థాపన, పల పుష్పాదివాసం ప్రతిష్ట మూర్తులకు పంచాభిషేకం పలు పూజా కార్యక్రమాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తిమ్మాపూర్ కాంగ్రెస్ మండల నాయకులు మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు. ఆయనకు ఆలయ అర్చకులు వేదమంత్రోచనాలతో శాలువా కప్పి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్ ఆలయ ధర్మకర్త మండలి మున్ననూరు గోవిందరావు గా%శీ%డ్ల అంజయ్య,గడ్డం శ్రీనివాస్ రెడ్డి, రావుల మల్లేశం, రావుల శ్రీనివాస్ గౌడ్,ఇజ్జగిరి శ్రీనివాస్ ,పరుణంది



జలపతి కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ రమేష్ సాగర్ నిస్సార్ సందీప్ మహిళలు భక్తులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్ టు జగిత్యాల జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు - ఆటో డీ

**- ప్రమాదం వల్ల బయట పడ్డ జిలటన్ స్టిక్స్ అక్రమ రవాణా**

గంగాధర ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక) కరీంనగర్ - జగిత్యాల జాతీయ రహదారి పై ఆర్టీసీ బస్సు ఆటో ఢీకొన్న సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే జగిత్యాల వైపు నుండి కరీంనగర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు కరీంనగర్ వైపు నుండి జగిత్యాల వైపు వెళ్తున్న ఆటో గంగాధర మధురానగర్ వద్ద ఢీకొన్నాయి. దీంతో ఆటో అక్కడికక్కడే బోల్తా పడింది. ఆటోలో నుంచి డ్రైవర్ హుటాహుటిన లేచి ఆటోలో నుంచి రెండు బాక్సులు తీసి పక్కనే ఉన్న మురికి కాల్వలో పడేసి పారిపోయాడు. స్థానికులు స్థానిక పోలీసులకు సమాచారం తెలిపాగాఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాక్సులు పరిశీలించి అందులో జిలటన్ స్టిక్స్ అక్రమంగా తరలిస్తున్నట్లు కనుగొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని ఆటో డ్రైవర్ కొరకు గాలింపు చర్యలు చేపట్టారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది అని గంగాధర ఎస్సై తెలిపారు.





# చిన్నారుల తల్లులు పరిశుభ్రత పాటించాలి

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10 చిన్నారుల తల్లులు పరిశుభ్రత పాటించాలని లేకపోతే చిన్నారులకు ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉందని ఐసిడిఎస్ కథలాపూర్ సూపర్వైజర్ హైమద్ బేగం పేర్కొన్నారు తండ్రియాలలో పోషకాహార పక్షోత్సవాల కార్యక్రమం నిర్వహించారు తల్లులు సబ్బుతో గంటకోసారి చేతులను కడుక్కోవాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు వనిత, రమ, వరలక్ష్మి, స్వరూప రాణి పాల్గొన్నారు



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల చింత కుంట, రాజారామ్ తాండ,ఊట్ పెల్లి,పెగ్గెర్ల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రలను రిబ్బన్ కట్ చేసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కథలా పూర్ మండల మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య,కథలా పూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణ రెడ్డి,మార్కెటి కమిటీ మాజీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్ రావు,చెల్ల పెల్లి అంజయ్య,మాజీ ఎంపీటీసీలు ఫోరమ్ అధ్యక్షులు బొడ్డు బాలు,మాజీ సర్పంచులు లావుడ్య సరిత రవీందర్,గజ్జెల స్వామి,జావిడి ప్రతాప్,మాజీ ఉప సర్పంచులు గణేష్, జావిడి జలపతి రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఏజీబీ మహేందర్, పాక్స్ డైరెక్టర్స్ మార్గం శ్రీను,ఆకుల నర్సయ్య,లోక రాజ రెడ్డి, పంచిత శంకర్,మరియు పురుకుటపు గంగారెడ్డి,నూరనేని వినోద్ రావు,బొర్రన,కుంట నరేష్,పాక్స్ సీఈఓ ఉషాకోళ్ళ అరుణ్, సిబ్బంది నక్క రవి, ఏలేటి సంజీవ్,చెన్నవేణి భాను చందర్ తదితరులు ఉ న్నారు.

# అసెంబ్లీలో ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల బిల్లుల పరిస్థితి ఏమిటి వాటి ఆమోదానికి మోక్షం ఎప్పుడు

**- బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదంలో కాలయాపన చెయ్యొద్దని,బిల్లుల అమలు అధికారం ఏ ప్రభుత్వం పరిధిలో ఉందో తేల్చి చెప్పాలి.**

**- రిజర్వేషన్ల బిల్లులు చట్టబద్ధంగా అమలయ్యేంత వరకు బీసీలు రాజకీయాలకు అతీతంగా పోరాడుతూనే ఉండాలి.**



వేములవాడ,ఏప్రిల్,10, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో ప్రెస్ మీట్ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీలో బీసీలకు 42 శాతం స్థానిక సంస్థలలో, విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వం ఆమోధంకై పంపించిన రిజర్వేషన్ బిల్లులకు త్వరగా మోక్షం లభించుటకు రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను కోరారు. రాష్ట్ర ఉభయసభల్లో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన బీసీ రిజర్వేషన్ బిల్లులు గవర్నర్ గారి ఆమోదంతో పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని , రాష్ట్ర గవర్నర్ గారి ఆమోదం లేకుండా పార్లమెంట్లో ప్రవేశ పెట్టరాధని, బీసీ రిజర్వేషన్ బిల్లులు చర్చకు రావని,చట్టబద్ధంగా,సంపూర్ణంగా ఆమోదం పొందడం అసాధ్యమని,రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో ఈ బిల్లులను చేర్చడం సాధ్యపడదని పలు రాజకీయ పార్టీల రాష్ట్ర నేతలు బాహాటంగా పత్రికల ద్వార ప్రకటనలు చేస్తున్నారని,గవర్నర్ గారు ఆమోదం తెలిపార,లేదా అన్న విషయాన్ని తేల్చి చెప్పాలని నరేందర్ ప్రభుత్వాన్ని కోరారు.మరికొంతమంది రాష్ట్ర పార్టీల నేతలు బీసీ రిజర్వేషన్ల బిల్లులు అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉ న్నదనీ ,పార్లమెంట్ ఆమోదం గాని,రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో బిల్లులను చేర్చాల్సిన అవసరం లేదని స్పష్టంగా ప్రకటనలు చేస్తున్నారని,అసలు బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం ఏ ప్రభుత్వం పరిధిలో ఉన్నదో చేల్చి చెప్పాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను బీసీ సంఘాల పక్షాన నరేందర్ కోరారు.రాష్ట్ర వివిధ పార్టీల నేతల బిన్న అభిప్రాయాలలో, బిన్న ప్రకటనలలోఏది సత్యమో, ఏది సత్యమో తెలియక బీసీ సంఘాలు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారని, పార్లమెంట్ ఉభయ సభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లులు చర్చకు రాకుండానే నిరవధికంగా వాయిద పడడం, మళ్ళీ వానాకాలం పార్లమెంట్ సమావేశాలు జరిగేంతవరకు బీసీ రిజర్వేషన్ బిల్లులు పెండింగ్లో ఉండడం చాల బాధాకరమని నరేందర్ తన ఆవేదనను వ్యక్తపరిచారు.ఏది ఏమైనప్పటికి బీసీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదం దిశన అడుగులు వేయాలని, రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా, చిత్త శుద్ధితో కృషి చేయాలని, తెలంగాణ వాదం లాగ, బీసీ వాదాన్ని బలోపేతం చేయడానికి ఉద్యమించాలని, బీసీ రిజర్వేషన్లు చట్ట బద్ధంగా, శాస్త్రీయంగా, సంపూర్ణంగా అమలు జరిగేంతవరకు బీసీ సంఘాలు శ్రమిస్తూనే ఉండాలని బీసీ సంఘాలను నరేందర్ కోరారు.

# అంతర్ జిల్లా దొంగ అరెస్ట్..

**- 25 లక్షల విలువగల 286.570 గ్రాములు(28.6 తులాలు) బంగారు ఆభరణాలు స్వాదీనం.**



ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం బక్క శెట్టి కొమరయ్య అలియాస్ రేగుల అజయ్ కుమార్ తండ్రి: కొమరయ్య, వయస్సు: 53 సంవత్సరాలు, కులము: ముదిరాజ్, నివాసము: తిలక్ నగర్ ,మంచిర్యాల టౌన్, స్వస్థలము: రాజారం గ్రామం మల్యాల మండలం జగిత్యాల జిల్లా, వృత్తి: దొంగతనాలు చేయడం. ఇతను మొదటగా హైదరాబాద్ లోని కోటి లో గల కింగ్ లారీ ట్రాన్స్పోర్ట్ లో పనిచేసి అతని యజమాని జీతం ఇవ్వడం లేదని మొట్టమొదటగా లారీలోని పాటలు పాడె డెక్కును దొంగతనం చేసి పోలీసు వారికి దొరికి జైలుకు వెళ్లి వచ్చినాడు. మరల హైదరాబాద్ లో పలు దొంగతనాలు చేసి పోలీసువారికి దొరికి చంచల్ గుడా జైలుకు వెళ్లి వచ్చినాడు బయటకు వచ్చిన తర్వాత దొంగతనాన్ని తన వృత్తిగా ఎంచుకొని వివిధ ప్రాంతాల్లో పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చినాడు.2018-2021 వరకు వరంగల్ సెంటర్ జైల్లో ఉండి వచ్చినాడు ఇట్టి నేరస్థుడు ఇప్పటి వరకు 25 దొంగతనాల కు చేయడ%శీ% జరిగింది. జగిత్యాల పట్టణం లో ని పలు ప్రాంతాల్లో దొంగతనాలు చేసి తేదీ 09-04-2025 రోజున జగిత్యాల పట్టణ పోలీస్ వారు కొత్త బస్టాండ్ లో చౌరస్తా ఏరియాలో వాహన తనిఖీ చేస్తుండగా సమయం 06:00 గంటలకు అనుమానస్పద స్థితిలో తిరుగుతున్న నెరస్తున్ని పట్టుకుని విచారించగా అతని వద్ద బంగారు నగలు పట్టుబడగా పంచుల సమక్షం లో పూర్తి విచారణ చేసి అనంతరం అతడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించనైనది.నేరస్థుడు ప్రత్యేకించి దొంగతనాలు చేయడానికి అతని వద్ద ఎలాంటి వస్తువులను తీసుకునిపోడు అతిగా మద్యం తాగి దొంగతనానికి వెళ్ళిన ప్రాంతంలో దొరికిన వస్తువులతోనే తలుపుల యొక్క తాళాలు గొల్లాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతుంటాడు. అన్ని కేసులలో రికవరీ అయిన మొత్తం బంగారం - 286.570 గ్రాములు(28.6 తులాలు) విలువ అందాద 25,00,000/.ఇట్టి దొంగను పట్టుకొని అతని వద్ద నుండి దొంగ సొత్తును రికవరీ చేయడానికి ప్రతిభ కనబరిచిన జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ %బా×% లు కిరణ్, గీత, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ లు విశాల్, జీవన్, మల్లేష్ ,గంగాధర్, సంతోష్, రాజిరెడ్డి,లను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ రివార్డు అందజేసి అభినందించారు వేసవి లో జరిగే దొంగతనాలు దృష్ట్యా పోలీస్ శాఖ వారు పలు సూచనలు చేశారు.

# జగిత్యాల కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాచకొండ శ్రీరాములు...

**- వకీల్ సాబ్ రామన్నను సన్మానించిన బిజెపి నాయకులు**



కొడిమ్యాల,ఏప్రిల్,10, తెలంగాణ పత్రిక.జగిత్యాల కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు జరగగా అధ్యక్షులుగా రాచకొండ శ్రీరాములు వఖిల్ ఎన్నిక ఆయిన సందర్భంగా నేడు కొడిమ్యాల మండలం బిజెపి సీనియర్ నాయకులు జగిత్యాలలో రామన్న ఇంటి వద్ద బిజెపి నాయకులు శాలువాతో సన్మానించడం జరిగింది. వారు మాట్లాడుతూ రామన్న వకీల్ అంటేనే ప్రతి సామాన్య బాధితులకు అండ ఏ సమస్య వచ్చినా ఆదుకునే మనస్తత్వం కలిగిన రామన్న అందరికీ అండ అర్ధరాత్రి కూడా తలుపు కొట్టిన బాధితులకు సహాయం సహకారాలు అందించే మంచి మనసున్న రామన్నను బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నిక ఆయన సందర్భంగా మాకు చాలా సంతోషకరమని రామన్న ఇంకా మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆశిస్తూ ప్రజలకు సేవ చేయాలనీ కోరుతూ సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు బీజేపీ సీనియర్ నాయకులు అక్క పెల్లి రవీందర్ మెరుగు కిషన్ గౌడ్ చెన్న దేవేందర్ బూస గంగాధర్ దురిశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మెట్ల చిట్టాపూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం



మెట్టుపల్లి, 10, ఏప్రిల్, ( తెలంగాణ పత్రిక ) మెట్టుపల్లి మండలం మెట్లచిట్టాపూర్ గ్రామంలో మెట్టుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈరోజు మెట్లచిట్టాపూర్ గ్రామం లో ఉచిత కంటి శిబిరం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మెట్పల్లి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం రేకుర్తి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ చే కంటి పరీక్షలు చేశారని దాదాపు 300 మంది కంటి వైద్య శిబిరానికి హాజరైనారు ఇందులో 50. మందికి ఆపరేషన్ అవసరం ఉన్న వారికి లయన్స్ క్లబ్ నుండి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించడం జరిగిందని అక్కడ ఆపరేషన్ చేసి అనంతరం తిరిగి మెట్లచిట్టాపూర్ గ్రామం కు ఉచితంగానే బస్సులో తీసుకు వస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ కంటి వైద్య పరీక్షలు చేయించుకొని లబ్ధి పొందాలని అదేవిధంగా సంవత్సరం ఆరు సార్లు కంటి వైద్య శిబిరం రెండుసార్లు గుండె వైద్య శిబిరం చేస్తామని ఇటీవల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేశామని పట్టణ గ్రామీణ ప్రజలు అత్యధిక మంది సద్వినియోగం చేసుకున్నారని మరియు ప్రభుత్వ పాఠశాలలో గాని హాస్టల్లో గాని ఇతర పేదవారికి ఫుట్పాత్ వ్యాపారులకు అంబ్రెల్లాల్లు లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా అందిస్తుందని పట్టణ గ్రామీణ ప్రజలు లయన్స్ క్లబ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్, సెక్రెటరీ గూండా రాకేష్, క్యాషియర్ నాంపల్లి వేణు గోపాల్ , గడ్డం శంకర్ రెడ్డి, చర్ల పెల్లి రాజేశ్వర్ గౌడ్ ,వెల్మల శ్రీనివాస్ రావు, ఆల్ రౌండర్ గంగాధర్ లయన్స్ క్లబ్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం



మల్లాపూర్:ఏప్రిల్ 10 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని పోషణ మాసం లో భాగంగా సంగెం శ్రీరాంపూర్ అంగన్వాడి సెంటర్ల లో హ్యాండ్ వాష్ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిడిపిఓ మేడం మణెమ్మ సూపర్ వైజర్ శంకరమ్మ అంగన్వాడీ టీచర్ రజిత. ఇంక తల్లులు పిల్లలు హాజరైనారు. సిడిపిఓ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఉ ండాలంటే చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని పిల్లలకి అన్నం తినిపించేటప్పుడు . చేతులు సబ్బుతో కడుక్కోవాలి. అలాగే ఎదిగే పిల్లలకు సమతుల ఆహారాన్ని ఎక్కువగా పెట్టాలని సూచించారు.

# గ్యాస్ సిలిండర్ తో సిపిఎం నిరసన ప్రదర్శన



సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక)పెంచిన వంట గ్యాస్ పెట్రో, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్లలో గ్యాస్ సిలిండర్ తో నిరసన తెలిపారు. సిపిఎం సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గ్యాస్ సిలిండర్ తో సిపిఎం నేతలు, కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్, సిపిఎం సిరిసిల్ల పట్టణ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్ లు మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచడం దారుణంగా పేర్కొన్నారు దీనివల్ల ఉజ్వల పథకం లబ్ధిదారులు సాధారణ వినియోగదారులతోపాటు మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై అధిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరను ఉపసంహరించుకోవాలని, కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకుల ధరలను నియంత్రణ చేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం, అన్ని రకాల సరుకులు వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందని విమర్శించారు. 2014లో బిజెపి అధికారంలోకి రాకముందు గ్యాస్ సిలిండర్ ధర 450 రూపాయలని ఇప్పుడిది వెయ్యి రూపాయలకు పెరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎగ్గంటి ఎల్లారెడ్డి, జిల్లా కమిటీ సభ్యురాలు సూరం పద్మ, గురిజాల శ్రీధర్ సిపిఎం నాయకులు నక్క దేవదాస్, సిరిమల్లె సత్యం, బెజుగం సురేష్, గుండు రమేష్, గోవిందు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా చిర్ర ప్రసాద్



కొడిమ్యాల ఏప్రిల్ 10. తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా చిర్ర ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షుడిగా గంగాధర మహేష్ ప్రధాన కార్యదర్శిగా చిర్ర శ్రీనివాస్ గంగాధర నరేష్.కోశాధికారిగా ముదిగంపల్లి నరేష్ జెయింట్ సెక్రెటరీగా గంగాధర నరేష్ లంక అజయ్ ను ఎన్నుకున్నారు సభ్యులు గంగాధర్ అనిల్ నరేష్ శ్రీకాంత్ రాజేష్ రాజు అజయ్ వినోద్ నవీన్ చంద్రశేఖర్ తదితరులుగా ఎన్నుకోవడం జరిగింది చిర్రా దుర్గాయ్య గంగాధర దేవయ్య చిర్ర ప్రసాద్ ను గ్రామస్తులు కుల సంఘాలు అభినందనలు తెలియజేసినారు.

# నేత కార్మికుడి ఇంట్లో సన్న బియ్యం భోజనం చేసిన మహిళా కాంగ్రెస్ నేతలు



సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక )సిరిసిల్ల బీవై నగర్ నేత కార్మికుడి ఇంటిలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత నళినీ కాంత్ లు సన్న బియ్యం భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దొడ్డు బియ్యం పంపిణీ చేస్తే, వాటిని అమ్మేసి డబ్బులు తీసుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారని మహిళలు వాళ్ళ పిల్లలు, కుటుంబ సభ్యులందరూ కడుపునిండా భోజనం చేస్తున్నారని అన్నారు. ఇది సంతోషకర పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు మడుపు శ్రీదేవి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోడం అరుణ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సామల రోజా, సుధ లతోపాటు సిరిసిల్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి కాజా పాల్గొన్నారు.

# వివాహ నిశ్చితార్ధ వేడుకలో పాల్గొన్న ప్రణవ్ బాబు..



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 10.వీణవంక మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గొట్టే రాజయ్య కుమారుని, నిశ్చితార్థ వేడుక, గురువారం జమ్మికుంట మయూరి ఫంక్షన్ హాల్ లో జరగగా, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు హాజరై, కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు మాదాసి సునీల్, కామెడీ శ్రీపతి రెడ్డి, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్,నల్ల కొండల్ రెడ్డి, చిన్నాల ఐలయ్య యాదవ్, కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, శ్రీపాల్ రెడ్డి, వీణవంక నవతెలంగాణ రిపోర్టర్ ఓరేం సాగర్ కుటుంబ సభ్యులు,జమ్మికుంట కాంగ్రెస్ యువ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ లో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డ్ జన్మదిన వేడుకలు..

మల్యాల, ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక) మల్యాల మార్కెట్ కమిటీ లో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డ్ దొంగ మధురెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరిశ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తినిపించారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ సి సెక్రటరీ వరలక్ష్మి, సూపర్వైజర్ శ్రీదేవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మ్యాక లక్ష్మణ్, బండి రవి గౌడ్,ఏఎమ్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పైడిపల్లి శ్రీనివాస్ ను పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 10.వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త పైడిపల్లి శ్రీనివాస్ మాతృమూర్తి పైడిపల్లి లక్ష్మి పరమపదించారని తెలిసి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి వారి వెంట కార్యకర్తలు జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు, ఐటి కన్వీనర్ గొడుగు వినోద్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి ఆలేరు శ్రీనివాస్ రెడ్డి, ఉడుత కుమార్, సమ్మయ్య,హరీష్ రెడ్డి,బూత్ అధ్యక్షులు ఓదెలు, అరవింద్, గౌడ సంఘం అధ్యక్షులు దూడం శ్రీనివాస్,తోట సంపత్, మహేందర్, పంజాల



సదానందం,కార్యకర్తలు పాల్గొన్నారు

# ఈదురు గాలులతో నేలకొరిగిన మక్కజొన్న

**- రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.**
**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము.**

హుజురాబాద్ ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక)ఇల్లంతకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామంలో ఈదురు గాలులతో నేలకొరిగిన మక్కజొన్న పంటలను పరిశీలించి అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము. మాట్లాడుతూ శ్రీరాముల పల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం విపరీతమైన ఈదురు గాలుల విచ్చడం వల్ల సుమారు 150 ఎకరాల వరకు మక్కజొన్న పంట నేలకొరిగింది. యాసంగి పంట వేసుకున్న మక్కజొన్న పిసు దశ వచ్చేసరికి మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు ఈదురుగాలుల వల్ల మక్కజొన్న పంట నేలకొరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ ద్వారా సమాచారం తెలుసుకొని నెలకొరిగిన మొక్కజొన్న పంటలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులకి ప్రభుత్వం నుండి ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం ఇప్పించాలని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఈదురు గాలులతో వేల ఎకరాల పంట పొలాలు నష్టపోవడం వలన రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం అనావృష్టి



వలన నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమమే ధ్యేయంగా చెప్పుకుంటూ అనేక హామీలు ఇస్తున్నారని కానీ ఆచరణలో రైతును ఆదుకునే పరిస్థితి లేదన్నారు ప్రతి సంవత్సరం బడ్జెట్లో అకాల వర్షాలకు నష్టపోయిన పంట పొలాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ఫసల్ బీమా చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల పంట పొలాలు నష్టపోయిన రైతులందరి తో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ సభ్యులు గ్యారంపల్లి సంతోష్,రైతులు శ్రీకాంత్, శంకర్రావు, రమేష్, పాల్గొన్నారు.

# ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్ అందజేత..

**- కో ఆర్డినేటర్ గుణ సాగర్ నేత..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక ( జమ్మికుంట)ఏప్రిల్ 10.జమ్మికుంట మున్సిపల్ పరిదిలో దర్మారం ప్రాంతానికి చెందిన శనిగరపు రాజయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికి పరిమితమై నడవడానికి కూడా కష్టం గా వుండి ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత ను సంప్రదించగా, గురువారం ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో అతనికి వీల్ చైర్ ను అందించడం జరిగింది.విద్యా, వైద్యం, ఉపాధి మా లక్ష్యం గా గతా పది సంవత్సరాలుగా ఉమ్మడి కరీంనగర్ వరంగల్ ఆదిలాబాద్ జిల్లాలో సేవా కార్యక్రమాలనునిర్వహిస్తున్నాము.మధ్యప్రదేశ్ రాష్ట్రంలో వుండి జన్మభూమి పై మమకారంతో సేవ చేయడం చాలా సంతోష కరమైన విషయం కాలు కోల్పోయి న వికలాంగుల కు జైపూర్ ఫుట్ ను అందించడం,తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం



రక్తదాన శిబిరాలు గ్రామీణ ప్రాంతాలు ఏజెన్సీ ప్రాంతాలలో మెగా వైద్యశిబిరాల తో పాటు కంటి చూపు లేని వారికోసం ఉచితంగా శస్త్రచికిత్స లు చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ రెండవ కార్పోరేటర్ మారెపల్లి బిక్షపతి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భాగస్వామ్య గ్రామీణ అంచనాపై అవగాహన

హుజురాబాద్ ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట మండలం మోత్కులగూడెం గ్రామంలో ఎస్ఆర్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ (పిఆర్ఏ) గ్రామీణ విశ్లేషణాత్మక తులనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం నుండి విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ మహేష్ మరియు అశోక్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పిఆర్ఏ లో విద్యార్థులు సోషల్ మ్యాపింగ్ వెన్ రేఖ చిత్రాలు వంటి వివిధ భాగస్వామ్య పద్ధతులను ఉపయోగించి స్థానిక సంఘంతో సమావేశమయ్యారు. ఈ పద్ధతులు సామాజిక, ఆర్థిక పరిస్థితులు, వనరుల పంపిణీ, సమాజ గతిశీలతను అర్థం చేసుకోవడంలో సాయపడుతుంది అన్నారు. విద్యార్థుల ప్రయత్నాలు ఈ ప్రాంతంలో స్థిరమైన వ్యవసాయాభివృద్ధికి కీలక సమస్యలను, అవకాశాలను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ విద్యార్థులు మూడు నెలలుగా గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలను ప్రదర్శించి



రైతులకు, ప్రజలకు వివరించారు. డీన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ భూపాలరాజ్, రైతు వ్యవసాయ అనుభవం కార్యక్రమం కో-ఆర్డినేటర్ శ్రీకర్ రెడ్డి, శాస్రవేత్త డా,,మహేష్, కెవికె కో-ఆర్డినేటర్ విష్ణువర్ధన్, అశోక్ మార్గదర్శకత్వంతో విద్యార్థులు సాయి వెన్నెల, కీర్తన, అభినయ, వందన, విశేష ప్రీతి, అనూష, మేఘన, అభినయ, దక్షిత, సాయి ప్రసన్న, హరిణి, హారిక, హర్షిత, శృతి, వర్షిత, నిషా, సద్విత, మల్లీశ్వరి తదితరులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-10 ఆర్మూర్ పట్టణ శివారులోని గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించిందని పోలీసులు తెలిపారు. సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడి వయసు 15 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉ ంటుందన్నారు. మృతుని ఒంటిపై ఎరుపు రంగు టీ షర్టు, బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు ఉంది. మృతుని ఆచూకీ తెలిసినవారు ఆర్మూర్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలన్నారు.



# పోలీసుల అదుపులో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-10శంషాబాద్ ఎయిర్ పోర్టులో బీఆర్ ఎస్ నేత, బోధన్ మాజీఎమ్మెల్యే షకీల్ ను సీఎం ఆర్ బియ్యం కుంభకోణం కేసులో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై గతంలో లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. గత కొన్ని నెలలుగా షకీల్ దుబాయ్ లో ఉంటున్నారు. షకీల్ తల్లి మృతి చెందడంతో అంత్యక్రియల కోసం గురువారం హైదారాబాద్ కు రావడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తల్లి అంత్య క్రియల్లో పాల్గొనేందుకు ఆయనకు పోలీసులు అనుమతించారు. ఆతర్వాత షకీల్ ను విచారించే అవకాశముంది.



# హెూమియో పితామహుడు హనీమన్ కు ఘన నివాళి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-10ప్రపంచ హెూమియో దినోత్సవాన్ని గురువారం జిల్లా జనరల్ ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి నాలుగో అంతస్తులో హెూమియో పితామహుడు డాక్టర్ శామ్యూల్ హనీమన్ చిత్రపటానికి ఆయుష్ జిల్లా ఇన్ చార్జి డాక్టర్ జె.గంగదాసు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని హెూమియోపతి వైద్య విధానాన్ని మానవ జాతికి అందించినందుకు హనీమన్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నమన్నారు. ఈ కార్యక్రమం లో డీపీఎం వందన, డాక్టర్ తిరుపతి, ఆయుష్ ఫార్మ సిస్ట్ లు న్యావానంది



పురుషోత్తం,ఉమాప్రసాద్, నీరజ, భిక్షపతి, రమేష్, జిల్లా ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులకు జైలు శిక్షా మరియు 6 మందికీ జరిమానా

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-10 మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 9 మందికి ట్రాఫిక్ ఏసిపి టి నారాయణ సార్ ఆదేశానుసారం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ సార్ తేదీ 10.04.2025 నాడు కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ మేడం ముందర హాజరుపరచగా 06మందికి 11,000/- జరిమానా విధించి మరియు మరో ముగ్గురికి 1. లోకి శివకుమార్ తండ్రి అర్జున్ నివాసము అంబేద్కర్ కాలనీ 2. ఐలాపురం శ్రీకాంత్ తండ్రి గంగారం నివాసము నందివాడ 3. అతుల్ విట్టల్ తండ్రి విటల్ నివాసము నాందేడ్ అను వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది. కావున ఇట్టి సందర్భముగా ట్రాఫిక్ ఏసిపి వాహనదారులకు త్రాగి




నడపరాదని లేని యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

# అమృత్ - 2 పనులను త్వరతగతిన పూర్తి చేయాలి

**- అర్బన్ ఎమ్మెల్యే**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-10నిజామాబాద్ సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ప్రజా ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేంద్ర అండ్ రాష్ట్ర ప్రభుత్వల నుండి నిజామాబాద్ కార్పొరేషన్ కి అమృత్ -2 కింద జరుగుతున్నా అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి 162 కోట్లు,వాటర్ సప్లై 217 కోట్ల మంజూరు అయినా పనులపై సమీక్షా నిర్వహించడం జరిగిందన్నారు. నగరంలో 150 మాన్ హెూల్స్ పునః నిర్మాణం చేసినట్లు అలాగే 45 కొత్తవి నిర్మాణం చేసినట్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఒక కిలోమీటర్ పైప్ లైన్ వేసినట్లు అలాగే వాటర్ సప్లై కొరకు రెండు కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణానికి పనులు జరుగుతున్నట్లు అధికారులు ఎమ్మెల్యే గారికి నివేదిక ఇవ్వడం జరిగింది. వర్షాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరత గతిన పూర్తి చేయాలనీ పనులు నాణ్యతతో పూర్తి చేయాలనీ



అధికారులకు సూచించారు.వేసవి కాలంలో నగర వాసులు మంచినీటికి ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగు చర్యలు తీసుకోవాలని మంచినీటి ట్యాంక్ లు నాలా సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాణ్యతతో వేగవంతం చేసి వేసవిలోగ పూర్తి చేసి ప్రజా ఉపయోగంలో తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ తిరుపతి, డిఇ నగేష్ రెడ్డి, మేఘ ఇంజినీర్ యువరాజ్, ఏఈ వినావాణి, సుకుమార్, సాయి చంద్, శివ కృష్ణ పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి ర్యాలీ ఆర్గనైజర్లతో సమన్వయ సమావేశం నిర్వహించిన పోలీస్ కమీషనర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-10 తేదీ 12-4-2025 నాడు నిజామాబాదులో కంటేశ్వర్ నుండి ఆర్ ఆర్ చౌరస్తా వరకు జరగనున్న హనుమాన్ జయంతి ర్యాలీ సందర్భంగా ఈ రోజు తేదీ 10- 4 -2025 నాడు కమిషనర్ ఆఫ్ కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ హాల్ లో నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్. హనుమాన్ ర్యాలీ నిర్వహకులతో వివిధ సంఘాలతో సమావేశం నిర్వహించారు ర్యాలీ సందర్భంగా పాటించవలసిన నియమ నిబంధనలు చేయవలసినవి చేయకూడనివి వివరించారు ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో ఉత్సవం జరుపు కోవాలని ర్యాలీ ఆధ్యాత్మికంగా నిర్వహించుకోవాలని అదే సమయంలో ఇతరులకు, సామాన్యులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఎవరైనా సరే చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. డ్రోన్ల ను నిషేధించటం జరిగింది అన్నారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్, ఆర్య సమాజ్, ఏబీవీపీ, హిందు వాహిని



తదితరులు పాల్గొని తమ సమస్యలు అభిప్రాయాలు తెలియజేశారు.ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ సాయి కిరణ్ పత్తిపాక, అదనపు పోలీస్ కమీషనర్ ( స్పెషల్ బ్రాంచ్ ) శ్రీనివాస్ రావ్, ఇంచార్జి అదనపు డిసిపి ( అడ్మిన్ ) మస్తాన్ అలీ, ఏసీపి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నిజామాబాద్ రాజా వెంకట్ రెడ్డి మరియు నిజామాబాదులోని ఇన్స్పెక్టర్ లు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# కల్తీ కల్లు నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - ఎన్ హెచ్ ఆర్ సి. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు వడ్ల సాయికృష్ణ

కామారెడ్డి ఏప్రిల్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాలో కల్తీకల్లు దుకాణాల నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) కామారెడ్డి జిల్లా అధ్యక్షులు వడ్ల సాయికృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి జిల్లాలోని నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలాల్లో కల్తీ కళ్ళు బాధితుల సంఖ్య సుమారు 64 కు చేరిందని ఇందులో కొంతమంది ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఆయన అన్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. నిషేధిత మత్తు పదార్థాలు కల్లులో కలపడంతోనే బాధితులు అస్వస్థకు గురైనట్లు తెలుస్తున్నదని ఆయన అన్నారు. ఈ విషయంలో యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ విభాగం అధికారులు, వైద్య శాఖ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి అట్టి కల్తీ కల్లు దుకాణాలను సీజ్ చేయాలని, నిందితులపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. దీనిపై మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఒక సమగ్ర రిపోర్టు పంపనున్నట్లు ఆయన తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే షకీల్ మాతృమూర్తి మృతి పట్ల జీవన్ రెడ్డి సంతాపం



### -షకీల్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:- బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ మాతృమూర్తి మృతి పట్ల బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బోధన్ లో జీవన్ రెడ్డి ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు.అనంతరం ఆయన షకీల్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు. జీవన్ రెడ్డి ఆమె అంత్యక్రియలలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# రక్తదానంతో చిన్నారుల ప్రాణాలను కాపాడాలి



### - 14న తా డవాయి లో మెగా రక్తదాన శిబిరం
### - సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాణి

కామారెడ్డి ఏప్రిల్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 14 సోమవారం రోజున తాడ్వాయి మండల కేంద్రంలో కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషనల్ (ఐవిఎఫ్),అంబేద్కర్ యువజన సంఘాలు,స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను సీనియర్ సివిల్ జడ్జ్,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి గారు వారి కార్యాలయంలో విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా 20 వేల మంది తలసేమియా చిన్నారులు ఉండడం చాలా బాధాకరం అని,వారి ప్రాణాలను కాపాడడానికి యువత పెద్ద సంఖ్యలో రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.ఈ శిబిరానికి సహకరిస్తున్నా ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, సూపరిండెంట్ వంచ చంద్రసేన్ రెడ్డి, డాక్టర్ దేవ లు పాల్గొన్నారు

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కొరకు స్థలం పరిశీలన.

పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10.పోతంగల్ మండలంలోని సోంపూర్ గ్రామ శివారులో (పోచారం శ్రీనివాస్ రెడ్డి కాలనిలోని(రాం గంగానగర్)లో ప్రభుత్వ భూమిని (15.15 )గ్రా.ల విస్తీర్ణంలో, ఎస్సీ బీసీ ఎస్టీ మైనార్టీల కోసం ఏసి లేవల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణం చేపట్టుట కొరకు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అధికారులు.. డిఈ సుబ్బరాయుడు ఏఈ నాగేశ్వరరావు తహసిల్దార్ కాంబ్లె గంగాధర్ సర్వేయర్ నాయకులు మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ సోంపూర్ మాజీ సర్పంచ్ నాగరాజు గౌడ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

### - శుభ్రపర్చిన ధాన్యం తెచ్చి పూర్తి మద్దతు ధర పొందాలని రైతులకు హితవు





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక ఏప్రిల్:-10 ఆర్మూర్ మండలం మంథని, జక్రాన్పల్లి మండలం కేశ్ పల్లి గ్రామాలతో పాటు మోర్తాడ్ మండల కేంద్రంలో ఐకెపి మహిళా సంఘాలు, సహకార సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. ధాన్యం తూకంలో ఏమైనా తేడాలు ఉంటున్నాయా అని ప్రశ్నించగా, ఒక్కో బస్తాకు 41.5 కిలోల చొప్పున తూకం జరుపుతున్నారని రైతులు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిలువ చేసిన ధాన్యం రాశులను సందర్శించి వాటి నాణ్యతను పరిశీలించారు. గ్రెయిన్ క్యాలిపర్ ద్వారా నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా సన్న ధాన్యం ఉందా లేదా అని కలెక్టర్ స్వయంగా పరిశీలన జరిపారు. మంథని గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో తూకం వేస్తున్న ధాన్యం అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించి ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యాన్ని తరలించి ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతు ధర పొందాలని, సన్న ధాన్యానికి అదనంగా క్వింటాలుకు 500 రూపాయలు చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతోందని గుర్తు చేశారు. ఇసుక, మట్టి బెడ్డలు, సేంద్రీయ పదార్థాలు, పొట్టు, తాలు గింజలు వంటివి లేకుండా, తేమ 17 శాతానికి మించకుండా ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తద్వారా పూర్తిస్థాయిలో రైతులకు మద్దతు ధర అందడమే కాకుండా, రైస్ మిల్లుల వద్ద కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ హితవు పలికారు. కాగా, కొనుగోలు కేంద్రాల వద్ద మాయిశ్చర్ యంత్రాలు, టార్పాలిన్లు, వెయింగ్ మెషిన్లను సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉంచాలని అన్నారు. అకాల వర్షాలు కురిసేందుకు అవకాశాలు ఉన్నందున రైతుల నుండి వేగవంతంగా ధాన్యం సేకరిస్తూ, వెంటదివెంట నిర్దేశించిన రైస్ మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. సన్నాలు ప్రభుత్వం బోనస్ చెల్లిస్తున్నందున గత సీజన్ తో పోలిస్తే ఈసారి యాసంగిలో 80 శాతానికి పైగా సన్న రకం ధాన్యం పండించారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కొనుగోళ్లను వేగవంతం చేస్తూ, నిర్దిష్ట గడువుకు ముందే ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు వెంటదివెంట బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల నుండి ఎప్పటికప్పుడు ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయాలని ఆదేశించారు. రైతుల నుండి ధాన్యం కొన్న వెంటనే వారికి పూర్తి వివరాలతో కూడిన రసీదును తప్పనిసరిగా అందించాలని, ధాన్యం సేకరణకు సంబంధించిన వివరాలను కూడా సంబంధిత రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఇంచార్జ్ డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజాగౌడ్, డీసీఓ ఎన్.శ్రీనివాస్ రావు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మోర్తాడ్ కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:- 10 మోర్తాడ్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఉడకబెట్టిన కోడిగుడ్లు, నిర్ణీత రోజులలో మాంసాహారం అందిస్తున్నారా అని ఆరా తీశారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఎంపీడీఓ తిరుమల, తహశీల్దార్ కృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.స్వప్న తదితరులు ఉన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ ధ్యేయం..

### - ప్రజల మేలుకోరేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10. కోటగిరి మండలంలోని సుద్దులం ఏక్లాస్ పూర్ క్యాంప్ కొత్తపల్లి గ్రామాలలో మండల అధ్యక్షుడు షాహీద్ హుస్సేన్ ఆధ్వర్యంలో కార్యక్రమం మండల ఇంచార్జ్ జావీద్ విక్రమ్ పాల్గొని జైబాపు జైభీమ్ జై సంవిదాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కించపరుస్తూ అవహేళన చేస్తూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే ధోరణిలో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశం రాజ్యాంగాన్ని కాపాడుకోవడం అని లక్ష్యంతో గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల మేలుకోరే ఇది కాంగ్రెస్ పార్టీని అని గుర్తు చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గాంధీజీ చిత్రపటాలకు పట్టుకొని వీధుల గుండా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అమలు పర్చిన ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటా తిరుగుతూ గ్రామస్తులకు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సన్న బియ్యం కార్యక్రమంలో పాల్గొని రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలు అందరూ సన్న బియ్యం భోజనాన్ని తినాలని ఉద్దేశంతో రేషన్ షాపులలో సన్నబియ్యాన్ని గ్రామ ప్రజలకు పంపిణీ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు మాజీ ఎంపీటీసీ డిసిసి కొట్టం మనోహర్ జిల్లా మైనార్టీ కార్యదర్శి వాహిద్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అఫ్జల్ ఖాన్



కొత్తపల్లి సహకార సంఘ డైరెక్టర్ పిర్యా నాయక్ సిద్ది సైదయ్య గోపు సాయిలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల మృతి చెందిన దక్షిణ ప్రాంగణం విద్యార్థినికి సంతాపం తెలిపిన తోటి విద్యార్థులు, అధ్యాపకులు




కామారెడ్డి ఏప్రిల్ 10,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణం కు చెందిన సోషల్ వర్క్ విభాగం విద్యార్థిని పూజ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించింది. ఆమె మృతికి సంతాప సూచకంగా జాతీయ సేవా పథకం క్యాంపులో మౌనం పాటించి విద్యార్థులు అధ్యాపకులు మరణించిన విద్యార్థినికి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా ఎన్ ఎస్ ఎస్ అధికారి మరియు సోషల్ వర్క్ విభాగం అధిపతి డాక్టర్ అంజయ్య బందెల మాట్లాడుతూ విద్యార్థిని మృతి వారి కుటుంబానికి తీరనిలోటని అన్నారు. మిగతా విద్యార్థులు కూడా బయటకు వెళ్ళినప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించిన జీవితమే కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు ఆ విద్యార్థిని కుటుంబానికి సానుభూతి తెలిపారు.కార్యక్రమంలో మరో అధికారి డా.హరిత లక్కరాజు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# కల్లు దుకాణంపై ఎన్ ఫోర్స్‌మెంట్ దాడులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-10 ఎడపల్లి మండలంలోని జానకంపేటలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కల్లు దుకాణంపై ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు.సీఐ స్వప్న ఆధ్వర్యంలో కల్లు దుకాణంపై దాడి చేసి 350 లీటర్ల కల్లును పారబోశారు. అనంతరం నిర్వాహకుడు అమర శ్రీనివాస్‌పై కేసు నమోదు చేశారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ రాజన్న, కానిస్టేబుల్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత బీసీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

### -బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్

చెన్నూర్/ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక):ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవల ఓ సమావేశంలో మాట్లాడుతూ, బీసీల హక్కుల కోసం ఎన్నోఏళ్లుగా ఉద్యమిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో ఢిల్లీలో జరిగిన బీసీల పోరు గర్జన సభ విజయాన్ని ఓర్వలేక ఎమ్మెల్సీ కవిత బీసీ లపై ఆఅనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మందమర్రి పట్టణంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. పదేండ్లు అధికారంలో ఉండి ఏనాడూ బీసీల కోసం పాటుపడకుండా కనీసం పూలే విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయలేని వాళ్ళు నేడు అధికారం పోగానే బీసీల పట్ల చూపించే కపట ప్రేమను బీసీ సమాజం గమనిస్తుందన్నారు. ఓ వైపు బీసీల హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని చెప్పుకుంటేనే మరో వైపు బీసీల కోసం ఏర్పాటు చేసిన సభలను కించపరిచేలా మాట్లాడటం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. ఎమ్మెల్సీ కవిత ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకోవాలన్నారు. బీసీల పోరు గర్జన సభ పట్ల చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పి బీసీల ఉద్యమానికి మద్దతు తెలిపి మీ చిత్తశుద్ధి నిరూపించు కోవాలని ఆయన హితవు పలికారు.



# ప్రైవేట్ ఆస్పత్రులపై ఉక్కుపాదం



- అకస్మాత్మిక తనిఖీలు నిర్వహించిన డిఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్.....
- నిబంధనలు పాటించని ప్రవేట్ ఆసుపత్రులపై చర్యలు తప్పవని డిఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్ స్పష్టం చేశారు.
- మెడికల్ లో మందులు కొంటే రిసిప్ట్ ఇవ్వరు.
- అడిగితే యంత్రాలు చెడిపోయాయి అని సాకు
- మ్యాన్యువల్ అడిగితే బుక్లెట్లు లేవని అంటారు.



**-ఎమ్మార్పీకి ధరకు అధికంగా డబ్బులు వసూల్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 10:- ఆదిలాబాద్ జిల్లాలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రుల్లో రేట్ చాట్, రికార్డులు, ఫైర్ సేఫ్టీ, లైసెన్స్, డాక్టర్ల సర్టిఫికెట్లను ఆయన పరిశీలించారు. అలాగే పలు మెడికల్ షాపులను కూడా తనిఖీ చేయడం జరిగింది.ఆయా మండలాల ఆసుపత్రుల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, ఇతరత్రా అంశాలను పరిశీలించి నిర్వాహకులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ మేరకు డి ఎం హెచ్ ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ... వేసవి నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా ఫైర్ సేఫ్టీ సరి చేసుకోవాలని సూచించారు. ఆస్పత్రిలో పనిచేసే డాక్టర్లు అర్హులైన వారు మాత్రమే ఉండాలన్నారు. నిబంధనలను విధిగా పాటిస్తూ... నాణ్యమైన సేవలను అందించాలని సూచించారు.

# మహాలక్ష్మి ఆలయంకు సీసీ రోడ్డు మంజూరు





**- అడిగిన వెంటనే పనులు ప్రారంభించిన ఆడే గజేందర్ కి ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 10 :-బోథ్,నేరడిగొండ వడూర్ గ్రామంలోని మహాలక్ష్మి ఆలయం వద్ద, భక్తుల సౌకర్యార్థం సీసీ పనులు గురువారం రోజు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయిడి రవి,మాజీ ఎంపీటీసీ ఉప్పు పోశెట్టి,మాజీ ఎంపీటీసీ ఎరెడ్ల చిన్నారెడ్డి, గదె ఉషన్న, మాజీ( వీడీసీ) చైర్మన్ దరందాస్ మహేందర్, పాల రమణ, సంగు భోజన్న, బొల్నెట్టి రాములు, పాల శంకర్, ఇషాక్, రహిల్ మాలిక్, అసిఫ్, అల్లూరి నవీన్, గద్దం నవీన్,కుంట శంకర్, కొరమశెట్టి చిన్నయ్య, సుధీర్, అశోక్, సురేష్, రామ్ లింగన్న,విజ్జు, ధనరాజ్,నాయకులు ,కార్యకర్తలు, వడూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేవాలయంలో ప్రత్యేక పూజలు

మందమర్రి టౌన్ ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక)మంచిర్యాల జిల్లాలోని మందమర్రి పట్టణంలో గల హరిహర దేవస్థానంలో సింగరేణి రిటైర్మెంట్ కార్మిక సంఘం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సింగరేణి రిటైర్మెంట్ కార్మిక సంఘం మందమర్రి పట్టణ అధ్యక్షుడు. వాసాల శంకర్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ఇంటికి చేరుకోవాలని తొందరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామని. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే నల్లాల ఓదెలు. ఎంతోమందికి తన వంతు సహాయ సహకారాలు అందించి చెన్నూర్ నియోజకవర్గం లో మంచి పేరు సంపాదించుకున్న నల్లల ఓదెలు ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ అందరి కలుపుకొని కలుషితం లేని నిన్ను మనసుతో ప్రేమించేవాడు అని అలాంటి ఓదెలకు ఆ దేవుడు సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని హరిహర దేవుడు అయ్యప్ప స్వామిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని. వాసల శంకర్ అన్నారు. అంతేకాకుండా నల్లాల ఓదెలు మళ్లీ రాజకీయాలలో చురుకుగా పాల్గొనే విధంగా ఆ భగవంతుని



ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వాసాల శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జక్కం రాజయ్య పోలు సంపత్ ఆసం కొమురయ్య శనిగారపు రాజేష్ దాసరి ఎల్లారం నాయిని శంకర్ ఈర్ల సర్జన్. మదిరే కేదారి. తులసి రామ్. కొమురయ్య. బచ్చలి భీమయ్య పిరయ్య పాశం శంకర్. వీరితోపాటు సింగరేణి వర్క్ షాప్ సివిల్ డిపార్ట్మెంట్ సెక్రటరీలు లైన పారుపల్లి రాజేశం. కలువల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు,

# నాచారం డివిజన్‌లో రాఘవేంద్ర నగర్‌లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**- ఏఐసీసీ టీపీసీసీ డిసిసి పిలుపు మేరకు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 10 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నాచారం లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నాచారం డివిజన్ అధ్యక్షులు బండారి శ్రీకాంత్ గౌడ్,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కోర్డినేటర్ చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,ఈ పాదయాత్ర ప్రారంభానికి వారు వారి ఆశయాలను స్మరించుకుంటూ, రాజ్యాంగ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "లిభారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించినది . ఇది మన దేశాన్ని ప్రజాస్వామ్య మార్గంలో ముందుకు నడిపే దీపస్తంభం. అలాంటి రాజ్యాంగాన్ని రక్షించడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత" అని అన్నారు.ఈ పాదయాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం కల్గించి, రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టబడిందని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రాజ్యాంగ విలువలపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రజలు రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో జి. కృష్ణ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సేవాలాల్ వెంకటేశ్ , నూతునకంటి రాజు, మెతుకు శ్రీనివాస్ రెడ్డి , సునీల్ రెడ్డి, బండారి రఘు రాకేష్, గొల్లం నరేష్, నరేష్, జాఫర్, సిహెచ్. బాలరాజ్, మహమ్మద్ షాహిద్, బాలరాజ్, జి. శేఖర్ రెడ్డి, ఈ. కృష్ణ యాదవ్, రవి యాదవ్, నర్సింహరావు, అజీమ్, సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, జి. రాకేష్, రాజేష్, కుమార్, చంద్రశేఖర్, మహేష్, చందు, వి. శ్రీమంత్ గౌడ్, రాజేష్, బాలు యాదవ్, ముద్సుదన్ చారి, జి. క్రాంతి, అబ్రహం, టీ.హెచ్. బాలరాజ్, నాయక్, సుజాత, ఉమా, షాహీన్, ప్రవీణ్ గౌడ్, లీలావతి, సేవ్దాల్ వెంకటేష్, రమేష్, భారతమ్మ, పూర్ణిమ లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన దుర్గం క్రాంతికి ఫ్రెండ్స్ సేవింగ్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానం...

మందమర్రిటౌన్ ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక) మందమర్రి కి చెందిన సుజాత రమేష్ దంపతుల కుమారుడు దుర్గం క్రాంతి 552.5 ర్యాంకు సాధించిన సందర్భంగా ఫ్రెండ్స్ సేవింగ్ సొసైటీ ఘనగా సన్మానం చేశారు. వారు మాట్లాడుతూ ప్రాథమిక విద్య లో తల్లిదండ్రులు కష్టాలను గుర్తించుకొని జీవితంలో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని లక్ష్యం పెట్టుకుని పదో తరగతి 9.7%స్త్రజుఝ% సాధించినందుకు తిరుపతిలో డిప్లమా మైనింగ్ పూర్తిచేసి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా గోల్డ్ మెడల్ మరియు 30 వేల టాబు స్వీకరించి ఆశ్చర్యపరిచి డిప్లమా అయిపోయిన అతి తక్కువ కాలంలో సింగరేణి ఉద్యోగం ఓవర్ మాన్ సాధించి మరోసారి అందరి మనుషులు పొందుతూ ఉద్యోగం చేస్తూ బీటెక్ మరియు డిగ్రీ పూర్తి చేసి ఎన్నో కష్టాలను భరిస్తూ ఈరోజు గ్రూప్ గ్రూప్ వన్ సాధించినందుకు అందరికీ ఆదర్శపరుడయ్యాడు. తల్లిదండ్రులు చదివించినందుకు తగిన బహుమతి అందజేశాడు



కొడుకు అనేవాడు నీలాగా ఉంటే లోకంలో తల్లిదండ్రులు మనస్థాపం అనేది ఉండదని. ఏది ఏమైనా కొడుకు అంటే నీ లాగా ఉండాలని అభిప్రాయం కలిగించావు అంటూ ఫ్రెండ్స్ సేవింగ్ సొసైటీ శనిగారపు కుమార్ దుర్గం స్వామి కాదాస్ రవీందర్ కోల రాజేష్, దుర్గం రవి, గొర్ల శ్రీనివాస్, పూసల సంపత్ అన్నారు

# కొన్ని గంటల్లోనే పునరుద్ధరించిన విద్యుత్ శాఖ...



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- 10 :-బోథ్,తలమడుగులోని ప్రాంతంలో గురువారం రోజున సుమారు ఉదయం మూడు గంటల ప్రాంతంలో వీచిన ఈదురు గాలులకు చెట్టు విరిగి 33 కె.వి. అర్లి - టీ ఫీడర్ పై ఖింసరి గ్రామ శివారు లో గల వ్యవసాయ భూమిలో పడగా రెండు స్పాన్ల ఫీడర్ లైన్ తెగడంతో పాటు ఇన్సులేటర్స్



కూడా ఫెయిల్ అవడం జరిగింది. ఈ ఘటన తెలుసుకున్న వేణు వెంటనే విద్యుత్ సిబ్బంది స్పందించి తెగి పడిన లైన్ కు మరమత్తులు నిర్వహించి ఉదయం వరకు ఆ యొక్క ఫీడర్ మీద గల అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిఈ జి.హరికృష్ణ, ఏ ఈ సతీష్ కుమార్ విద్యుత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల కోసం (యుడిఐడి) ఎంపిక శిబిరాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10:- గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల కోసం అర్హుల ఎంపిక శిబిరాన్ని అదనపు కలెక్టర్ సందర్శించి వైద్యాధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో యూడిఐడి కార్డుల మంజూరుకు రెండు రోజుల పాటు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేడు దృష్టిలోపం ఉన్న దివ్యాంగులకు శిబిరం నిర్వహించామని, శుక్రవారం ఆర్థోపెడిక్ విభాగపు దివ్యాంగులకు శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రేపటి శిబిరానికి స్లాట్ లు ఎంపిక చేసుకున్న వారంతా తప్పకుండా హాజరు కావాలన్నారు. గురువారం శిబిరానికి 20 మంది దివ్యాంగులకు స్లాట్ బుక్ చేసుకోగా, వారిలో 12 మంది మాత్రమే శిబిరానికి హాజరైనట్లు తెలిపారు. హాజరు కానీ 8 మంది దివ్యాంగులు మళ్లీ శిబిరాన్ని ఏర్పాటు చేసినప్పుడు ముందుగా స్లాట్ లను ఎంపిక చేసుకొని



రావాలని సూచించారు. దివ్యాంగులకు వారి సహాయకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శిబిరంలో అన్ని వసతులను కల్పించాలన్నారు. తాగు నీటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. వైద్యులంతా దివ్యాంగుల వైకల్య ధ్రువీకరణ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డా. గోపాల్ సింగ్, అధికారులు సృజన్ రెడ్డి, వైద్యులు, దివ్యాంగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మా భూమి రథయాత్రను విజయవంతం చేద్దాం

**- ధర్మ సమాజ్ తలమడుగు మండల అధ్యక్షులు అగ్గిమల్ల నవీన్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 10 :-బోథ్,తలమడుగు మండలం లోతెలంగాణ లో బీసీ,ఎస్సి, ఎస్టీ మైనార్టీ,అగ్రవర్ణ పేదల రాజ్య స్థాపనకై డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపట్టే 1లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్ర విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అగ్గి మల్ల గణేష్ అన్నారు. బుధవారం తలమడు గు మండలంలోని పలుగ్రమాల్లో పర్యటించారు. అనంతరం మండల కేంద్రంలో కర పాత్రలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 14 ఆదిలాబాద్ డైట్ మైదానంలో బహిరంగ సభ ఉంటుంది. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అగ్రకులాల పేదలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో 90 శాతం గల యస్సి బీసీ ఎస్టీ పిడిత ప్రజల రాజ్యాధికారం కోసం ప్రజలను చైతన్య పరుస్తూ తమ సొంత కళ్ల పై తమ రాజ్యం సాదించుకోవడానికే ఈ మా భూమి రథయాత్ర ను డియస్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ ప్రారంభించడం జరుగుతుంది



అని జనాభా ప్రతిపదికన న్యాయం చెయ్యకుండా ప్రజలను మోసం చేస్తున్న ఈ పార్టీలను ప్రజల ముందు ఎండగట్టెందుకే ఈ రథయాత్ర అని మహనీయులు కలలు కన్న రాజ్యం సాధించుకొనుటకు అన్ని సబ్బండా వర్గాల ప్రజలు భాగస్వామ్యం అయ్యి కలసి మా భూమి రథయాత్ర విజయవంతం చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ధర్మ సమాజ పార్టీ తలమడుగు మండల, ప్రధాన కార్యదర్శి గంగన్న, శివకుమార్, ప్రేమ్ ,గోవర్ధన్,సాయికుమార్,తదితరులు పాల్గొన్నారు

# అనుమానాస్పద స్థితిలో ఇరువురి బాలుర మృతి

కామారెడ్డి ఏప్రిల్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఇరువురు బాలురు అనుమానస్పద స్థితిలో కుంటలో పడి మృతి చెందిన ఘటన కామారెడ్డి జిల్లా రాఘవపూర్ గ్రామ శివారులో గురువారం చోటు చేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండాకు చెందిన తేజ వత్ సాయికుమార్, భూక్య





సురేష్ అనే ఇరువురు బాలురు ముత్యంపేట గ్రామంలోని కళ్ళు దుకాణంలో రోజు పనికి చేస్తున్నారు గత మూడు రోజులగా వారు పనికి వెళ్లి ఇంటికి రాలేదు గురువారం ఇరవై బాలుర మృతదేహాలు రాఘవపూర్ గ్రామ శివారులోని కుంటలో తేలాయి, వీరి మృతిపై పలు అనుమానాలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు సమాచారం తెలుసుకున్న దేవునిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను బయటకు తీయించారు అనంతరం పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు ఇరువురు బాలురు మృతికి గల కారణాలు తెలియ రాలేదు స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందారా లేక ఎవరైనా కావాలని గుంతలోకి నెట్టేశారా అనే కోణంలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# 90 శాతం సబ్సిడీతో మత్స్యకారులకు రుణాలు ఇవ్వాలని

**- టిఏంకెఎంకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మ**

శంషాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 10, తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో ముదిరాజ్ మత్స్యకార మహిళల సమావేశం జిల్లా కో కన్వీనర్ నీరటి అనురాధ అధ్యక్షతన గురువారం నాడు నిర్వహించారు . ఈ సమావేశంలో సంతకాల సేకరణోద్యమం ప్రారంభించి టిఏంకెఎంకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి మత్స్య సొసైటీ చెరువుకుంటల్లో కావాల్సినంత చేప,రొయ్య పిల్లలను ఉచితంగా పంపిణీ చేయడానికి సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలని ఈ ఏడాది బడ్జెట్ ను సవరించి మత్స్య పరిశ్రమ అభివృద్ధి మత్స్యకారుల సంక్షేమానికి 5 వేల కోట్లు రూ, కేటాయించాలని,కోహెడ లో అవుటర్ రింగ్ రోడ్ ప్రక్కన గత ప్రభుత్వం 10 ఎకరాల స్థలం కేటాయించిందని మార్కెట్ నిర్మాణం కోసం 47 కోట్ల రూ,,బడ్జెట్ కేటాయించినప్పటికీ పనులు మాత్రం ప్రారంభించకపోవడం శోచనీయం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న రియల్ ఎస్టేట్ %ు% రాజకీయ బడా బాబుల నుండి





చెరువులు కుంటలను రక్షించాలని,మత్స్య మిత్ర మహిళా గ్రూపులను పునరుద్ధరించాలని వాటి అభివృద్ధి కోసం ప్రతి మహిళా సొసైటీకి 10 లక్షల రూ,,ఆర్థిక సహాయం చేయాలని,సహజంగా మరణించిన మత్స్యకారులకు 10లక్షల ఇన్సూరెన్స్, ఎక్స్ గ్రేషియా,ఇవ్వాలనిడిమాండ్ చేశారు. ఏప్రిల్ మే నెలలో రాష్ట్ర వ్యాప్తంగా మత్స్య సహకార సంఘాలు చేపల మార్కెట్లలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వేలు అధ్యయనం చేస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై మే 15 న జాతీయ డిమాండ్స్ డే సందర్భంగా ఇందిరా పార్క్ వద్ద మత్స్యకారులతో మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. మండల జిల్లా స్థాయిలో ఆందోళన చేస్తూ సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని అధికారులకు వినతి పత్రాలు ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టిఏంకెఎంకెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నీరటి మల్లేష్, మత్స్య మహిళా ఆర్గనైజింగ్ కమిటీ జిల్లా కో కన్వీనర్ నీరటి అనురాధ, నీరటి జ్యోతి,మాధవి,సరస్వతి లక్ష్మి,లతిక, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిది..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక)ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. గురువారం నాడు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను అందచేశారు. (1) బట్ట కవిత జగన్ గూడా గ్రామం, శామీర్పేట్ మండలం 60,000 (2)జనగామ బాల కృష్ణ బాలాజీనగర్, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 60,000 (3.)కంసమ్మ కేశవపూర్ గ్రామం, శామీర్పేట్ మండలం 44,000(4) కయ్యం సునీత జగన్ గూడ గ్రామం, శామీర్పేట్ మండలం 60,000(5)సాదిక్ ఇక్బాల్ కేశారం గ్రామం, శామీర్పేట్ మండలం 60,000 (6)కప్పల వెంకటేష్ దమ్మాయిగూడ మున్సిపాలిటీ 44,000,,,

# ఉస్మానియా విశ్వవిద్యాలయ డాక్టరేట్ అందుకున్న ఉప్పల్ కళాశాల అధ్యాపకుడు పోతరాజు వెంకటేశ్వర్లు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 10 ( తెలంగాణ పత్రిక ) ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లోని చరిత్ర విభాగంలో అతిథి అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న పోతరాజు వెంకటేశ్వర్లు ఉ స్మానియా విశ్వవిద్యాలయం నుండి పిహెచ్.డి పట్టాను పొందినాడు. "తెలంగాణ ఉద్యమంలో మాదిగల పాత్ర" అనే అంశంపై అచార్య డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో పరిశోధన చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం అధ్యక్షులు డాక్టర్ లావణ్య చేతుల మీదుగా పీహెచ్డి డిగ్రీ పొందారు. డా. పోతరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పీహెచ్డి డిగ్రీ పొందడంలో ఎన్నో సవాళ్ళని అధిగమించడంలో సహకారం అందించిన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా. పోతరాజు వెంకటేశ్వర్లు ని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎన్ రవిప్రసాద్, అకడమిక్ కో ఆర్డినేటర్ కె గీత,



స్టాఫ్ క్లబ్ సెక్రెటరీ డా.జి.తిరుపతయ్య, డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ, పి.విజయ్ కుమార్ మరియు ఇతర అధ్యాపక బృందం, విద్యార్థి బృందం సన్మానించి అభినందించారు.

# భూములు పరిశీలించేందుకు హైదరాబాద్ చేరుకున్న సుప్రీం కమిటీ

**- నేషనలిస్ట్ హబ్" న్యూస్ ఏపీ%ు% టి ఎస్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 10 ( తెలంగాణ పత్రిక ) కంచ గచ్చిబౌలి లోని 400 ఎకరాల వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం మీద సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం విషయం తెలిసిందే, దీనిపై క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని సర్వోన్నత న్యాయస్థానం కమిటీకి ఆదేశాలు జారీ చేసింది, వాస్తవ పరిస్థితులు అధ్యయనం చేసేందుకు నిన్న సాయంత్రం 7:45 గంటలకు ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న పర్యావరణ, అటవీ శాఖల సాధికారిక కమిటీ చైర్మన్ సిద్ధాంత దాస్, మరో ముగ్గురు సభ్యులు గురువారం ఉదయం 10 గంటలకు గచ్చిబౌలి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చేరుకోనున్న సుప్రీంకోర్టు పరిధిలోని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ, కంచె గచ్చిబౌలి భూముల్లో క్షేత్రస్థాయి పరిశీలన, వాస్తవ పరిస్థితుల అధ్యయనం, మధ్యాహ్నం 2 గంటలకు ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశం కానున్న కమిటీ.




# నాచారం హిందూ స్మశానవాటికను వైకుంఠ ధామం గా తీర్చి దిద్దుతా...

**- కార్పొరేటర్ శాంతి సాయిజెన్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 10 ( తెలంగాణ పత్రిక ) నాచారం ఎర్రకుంట లోని హిందూ స్మశాన వాటికలో చాలా కాలం క్రితం నిర్మించిన స్నానాల గదులు మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి వీటి స్థానంలో కొత్త మరుగుదొడ్లు స్నానాల గదుల నిర్మాణానికి, అలాగే ఒక అదనపు బర్నింగ్ ప్లాట్ ఫామ్ నిర్మాణం కొరకు ప్రతిపాదనలు తయారు చేయడమైనది. ఇదే విషయమై నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి స్మశాన వాటికను పర్యటించారు. ఈ కార్యక్రమంలో డి ఈ బాలకృష్ణ ఏ ఈ కీర్తి క్వాలిటీ డి ఈ పవన్ ఏ ఈ వినీత్ టిఆర్ఎస్ నాయకులు దాసరి కర్ణ కట్ట బుచ్చన్న గౌడ్ చిలుక శంకర్



రామచందర్ వినయ్ మల్లికార్జున గౌడ్, యాదగిరి కృష్ణ శ్రీరాములు వెంకటేశ్వర్లు వాసు తదితరులు పాల్గొన్నారు

# ఉస్మానియా యూనివర్సిటీలో ఎన్ఎస్యుఐ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 10 (నిజం చెపుతాం) నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (. ఎన్ ఎస్ యు ఐ .) 55 వ దినోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ లో ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ మెడ శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన వవస్థపాక వేడుకల లో ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్ ఎస్ యు ఐ విద్యార్థులతో కలిసి జెండా ఎగరవేయటం జరిగింది ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ నీ గురించి మాట్లాడుతూ మన భారతదేశం లో ప్రధాన రాజకీయ పార్టీ కాంగ్రెస్ పార్టీ అయిన మన నేషనల్ కాంగ్రెస్ పార్టీ 1971 ఏప్రిల్ 09 న ఇందిరాగాంధీ జాతీయ విద్యార్థి సంస్థ గా ఏర్పాటు చేశారు.. విద్యార్థుల సమస్యల పరిష్కారమే ఒక ఎజెండాగా ఎన్ ఎస్ యు ఐ సుదీర్ఘ పోరాటం చేస్తుంది.భారతదేశం లోని విద్యార్థులు యువత ప్రయోజనాల ను ప్రాతినిత్యం వహించడం, అలాగే రాజకీయ సామాజిక సమస్యలలో వారిని నిమగ్నం చేయటం ఎన్ ఎస్ యు ఐ యొక్క ప్రధాన లక్ష్యం



అని అన్నారు.. అదే పోరాట స్ఫూర్తి తో 55 వ వసంతం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి లోకానికి అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు..ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ అనుబంధం విద్యార్థులు తదితర నాయకులు పాల్గొన్నారు,

# చిల్కానగర్ డివిజన్ లో సుమారు 80 లక్షల నిధులతో సిసి రోడ్ల శంకుస్థాపన ఎమ్మెల్యే బండారి,కార్పొరేటర్ బన్నాల

**- అభివృద్ధిలో దూసుకుపోతున్న చిల్కానగర్ డివిజన్**

**- నిధులకు కొరత లేదు ... అభివృద్ధికి హద్దు లేదు.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 10 ( తెలంగాణ పత్రిక ) చిలుకానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ, న్యూ రాంనగర్ కాలనీ, రాఘవేంద్ర నగర్ కాలనీ లో సుమారు 80 లక్షల నిధుల వ్యయం తో ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ ఫార్మర్ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి సిసి రోడ్ల శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ 70 శాతం స్లమ్ ఏరియా ఉండడం కారణంగా ఎక్కువ నిధులు వెచ్చించి చిల్కానగర్ డివిజన్ కు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని డివిజన్ లో సుమారు 80% పనులు పూర్తి చేశామని మిగతా 20 శాతం పనులను కూడా తొందరలో పూర్తి చేస్తామని ఎక్కడ కాలి ప్రభుత్వ స్థలాలు పార్కులలో ఓపెన్ జిమ్ లను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ప్రణాళిక బద్ధంగా వచ్చిన నిధులను స్ట్రామ్ వాటర్ డ్రైన్ ,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ అనంతరం సిసి రోడ్లతో ఒక ప్రణాళిక బద్ధంగా పనులను పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని వారిని అభినందించారు. అనంతరం కార్పొరేటర్



గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో నాలుగు సంవత్సరాలల్లో సుమారు 85 కోట్ల రూపాయల నిధులు వివిధ అభివృద్ధి పనులకు వెచ్చించడం జరిగిందని, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నిధులు వెచ్చించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అనునిత్యం అధికారులను సంప్రదిస్తూ పెద్ద ఎత్తున నిధులు కేటాయింప చేసే విషయంలో సహకరిస్తున్నందుకు వారికి డివిజన్ ప్రజల తరఫున మా తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామని కొనియాడారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డి ఇ వినీల్ గౌడ్, ఏఈ రాధిక , వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు కాలనీల, బస్తీల అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకంలో దళారులను నమ్మి మోసపోకండి

**- సికింద్రాబాద్ తహసీల్దార్ పాండునాయక్**

**- ప్రజలు నేరుగా అధికారులను కలవండి**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఏప్రిల్ 10 తెలంగాణ పత్రిక : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతీ, యువకుల స్వయం ఉపాధిని కల్పించడానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే వారు ఇన్కమ్,క్యాస్ట్ సర్టిఫికెట్ల కోసం దళారులను నమ్మవద్దని సికింద్రాబాద్ ఎమ్మార్వో పాండు నాయక్ సూచించారు. ఈ మేరకు ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ సికింద్రాబాద్ ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చే లబ్దిదారులు దళారులను నమ్మకుండా నేరుగా అధికారులు,సిబ్బందిని కలవాలని ఇన్కమ్, క్యాస్ట్ దరఖాస్తు చేసుకున్న వారు సరైన ధ్రువపత్రాలు ఉంటే ఎలాంటి ఆటంకం లేకుండా తాము



సర్టిఫికెట్లను త్వరితగతిన జారీ చేస్తామన్నారు.కార్యాలయం బయట కొందరు దళారులు తిష్ట వేసి ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చే ప్రజలను మభ్యపెట్టి తాము ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్లను త్వరగా చేపిస్తామని చెబుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని... అలాంటి వారిని నమ్మి నగదు ఇచ్చి ప్రజలు మోసపోవద్దని ఎమ్మార్వో పాండు నాయక్ వెల్లడించారు.అని అర్హతలు ఉన్న ఇన్కమ్ క్యాస్ట్ సర్టిఫికెట్లు ఇవ్వడానికి మా సిబ్బంది గానీ,ఎవరైనా లంచం అడిగితే తన దృష్టికి తీసుకురావాలని తాములేని పక్షంలో ఉ న్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లొచ్చు అని ఆయన స్పష్టం చేశారు. బ్రోకర్లు, దళారులను అరికట్టేందుకు తాను ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ఎవరైనా ఎమ్మార్వో కార్యాలయంలో దళారులు తిష్ట చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మార్వో పాండు నాయక్ హెచ్చరించారు.

# శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం పునఃర్నిర్మాణానికి 2,50,000,

**- మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ఏప్రిల్ 10 ( తెలంగాణ పత్రిక )రామంతపూర్ డివిజన్ ,న్యూ గోఖలే నగర్ శ్రీ అయ్యప్ప స్వామి వారి విగ్రహ పునః ప్రతిష్ట రజతోత్సవ ఆహ్వాన కార్యక్రమం లో మాజీ



కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు పాల్గొని ఆలయం పునర్నిర్మాణానికి 2,50,000 ,రెండు లక్షల యాభై వేల రూపాయలు ఇచ్చారు ,అలయ కమిటీ వారికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో మురళీధర్ , దయాకర్ రెడ్డి ,నరేష్ గుప్తా ,రాజి రెడ్డి , చంద్రా రెడ్డి ,రేవు నరసింహ ,సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# లక్ష్మణ చందా నూతన ఎస్సైగా ఎం డి మాలిక్ రెహమాన్ నియామకం

నిర్మల్ (ఆర్ సి )ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక) నిర్మల్ జిల్లాలోని లక్ష్మణ్ చందా మండల కేంద్రంలో లక్ష్మణచాంద పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా ఎం డీ మాలిక్ రెహమాన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై సుమలత బదిలీ అనంతరం ప్రొబేషనరీ ని పివిస్ కు కేటాయించారు. భైంసా రూరల్ ఎస్సైగా పనిచేసిన ఎండి మాలిక్ రెహమాన్ తాజాగా లక్ష్మణ చాంద పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వచ్చారు




Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# వైద్య సహాయంలో మానవీయ కోణం

**- 2వ విడుతలో 396 మందికి రూ.77.83 లక్షల సాయం**
**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వెల్లడి**



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10:నిరుపేదలకు వైద్య సహాయం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం మానవీయ కోణంలో ఉదారతను చాటుతూ ఎక్కువ మందికి లబ్ధిచేకూర్చుతున్నదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో తిమ్మాపూర్ మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వివిధ వ్యాధులతో బాధపడే నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద నిధులను ప్రభుత్వం విడుదల చేస్తోందని తెలిపారు. అంతే కాకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ఆపరేషన్ల నిమిత్తం సమయానికి ఎల్ఓసీలు అందజేస్తూ వారి ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేస్తున్నామన్నారు.మానకొండూర్ నియోజకవర్గానికి సీఎంఆర్ఎఫ్ కింద 12వ విడుతలో 77,83,700 రూపాయలు మంజూరైనట్టు ఆయన వివరించారు. అందులో భాగంగానే తిమ్మాపూర్ మండలానికి చెందిన 84 మందికి మంజూరైన 21,84,500 రూపాయల విలువ చేసే చెక్కులతోపాటు 87 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు చేస్తున్నట్టు వివరించారు. అలాగే మానకొండూర్ మండలంలో 109 మందికి 27, 51,000 రూపాయలు, శంకపట్నం మండలంలో 50 మందికి 11,56,500 రూపాయలు, గన్నేరువరం మండలంలో 40 మందికి 10,40,000 రూపాయలు, బెజ్జంకి మండలంలో 46 మందికి 14,14,500 రూపాయలు, ఇల్లంతకుంట మండలంలో 67 మందికి 17,32,000 మంజూరైనట్టు ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి,తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, బుదారపు శ్రీనివాస్, ఎస్. కొండల్ రావు, కొత్త తిరుపతిరెడ్డి, పోలు రాము, రమేశ్, రెడ్డిగాని రాజు, కె.సంపత్, ఎలుక రాజు, తమ్మనవేణి రాములు యాదవ్, బానాల కరుణాకర్, ఎలుక శ్రీధర్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బోయిని లింగయ్య, బోయిని దివాకర్ , గోనెల మొండయ్య, బుర్ర అశోక్ తోపాటు రెవెన్యూ ఇన్ స్పెక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళీ రోడ్డెక్కి పోరాటం చేస్తాం...

**- దళితబందు సాధన సమితి.**



హుజురాబాద్ ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక)దళితబందు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో దళితబందు రెండవ విడత నిధులకు సంబందించిన గ్రౌండింగ్ ప్రక్రియ మొదలుపెట్టలని స్థానిక జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మరియు జమ్మికుంట ఎంపీడీఓ లకు యూనిట్ వెరిఫికేషన్ వెంటనే మొదలుపెట్టాలని వినతిపత్రం అందించడం జరిగింది. జిల్లా కలెక్టర్ నుండి యూనిట్ వెరిఫికేషన్ చేయాలనీ ఆదేశాల వచ్చిన కూడా అధికారులు దళితబందు విషయంలో కొంచం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ఇది ముమ్మాటికీ దళితులను మభ్యపెట్టాలని ప్రభుత్వం చేస్తున్న కుట్ర గతంలో రోడడెక్కి ఎన్నో పోరాటాలు చేసి చివరికి ప్రభుత్వమే దిగివచ్చి దళితబందు మంజూరు చేయాలనీ జనవరి 27న ఎస్సీ కార్పొరేషన్ ఈడి నిండి ఆర్డర్ కాపీ రిలీజ్ చేసింది అయిన కూడా అధికారులు దీనపై ఏలాంటి ప్రక్రియ మొదలుపెట్టడం లేదు అంబేద్కర్ జయంతి లోపు దళితబందు గ్రౌండింగ్ మొదలుట్టకపోతే మళ్ళీ 5000 కుటుంబాలతో రోడడెక్కి పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నాం స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ వచ్చేలోపే దళితబందు మంజూరు పూర్తిస్థాయిలో అయిపోయే విదంగా ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని దళితబందు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం సభ్యులు డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి నియోజకవర్గ ఇంచార్జ్ కోలుగూరి సురేష్, కోలుగూరి నరేష్, అకినపల్లి ఆకాష్, సరిగోమ్ముల విజయ్, అకినపల్లి శిరీష, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# చౌక ధర దుకాణాల ద్వారా ఉచిత సన్నబియ్యం పంపిణీ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లుపల్లి గ్రామంలో గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో ఏఎంసి డైరెక్టర్ గంగరాజు గౌడ్ గారు రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు సన్న బియ్యం తినే భాగ్యాన్ని రేవంత్ సర్కార్ కల్పించినందుకు పేదలు ప్రతిరోజు ఒక పండగల భావించుకొని సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు లబ్ధిదారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోమిరిశెట్టి తిరుపతి మరాఠీ బుధయ్య,బురవేణి రాజు,రావర్తి బాబు,బొల్లు సత్యం,డీలర్ లత,గ్రామ పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు

# భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలి...






**- బాధ్యత మన అందరిపై ఉంది.**
**- జమ్మికుంట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వీరంనేని పరశురాం రావు.**

హుజురాబాద్ ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక)ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర గురువారం రోజున జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్ మడిపల్లి గ్రామాలలో జరుగగా అంకుషాపూర్, మడిపల్లి గ్రామాల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కడిపికొండ తిరుపతిరెడ్డి ఐలోని సాంబశివరెడ్డి ల అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం హాజరయ్యారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వీరంనేని పరుశురామ్ రావు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని అవమానపరిచేలా సాక్షాత్తు భారత పార్లమెంట్ లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడం చాలా బాధాకరమని భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని భావితరాలకు రాజ్యాంగ ఫలాలు అందించే ఏకైక పార్టీ కాంగ్రెస్ నని కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టిన పది సంవత్సరాల నుండి భారతదేశంలోని బిజెపి పాలిత రాష్ట్రాలలో దళిత గిరిజనులపై విపరీతమైన అనేక దాడులు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గూడెపు సారంగపాణి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి పింగిలి రాకేష్ , జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మిల్కురి తిరుపతిరెడ్డి, యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిలు పర్లపెల్లి నాగరాజు, చెన్నవేన రమేష్, యువజన కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం కార్యదర్శి ఇజ్జిగిరి శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గెటి కుమారస్వామి, వాసాల రామస్వామి, అంబాల రాజు, మ్యాకమల్ల అశోక్, మాసాడి కిషన్ రావు, వడ్లూరి రాములు, జన్నే రమేష్, మంగ అశోక్, పల్లకొండ అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర...







గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10 రాజన్న సిరిసిల్ల గంభీరావుపేటలో ఏఐసీసీ, పిసిసి, పిలుపుమేరకు మండల పరిధిలోని సముద్ర లింగాపురం,మల్లుపల్లి,తుర్కాసిపల్లి, గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ నినాదంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు మహాత్మా గాంధీజీ సుభాష్ చంద్రబోస్, విగ్రహాలకు పూలమాలవేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు అనంతరం హమీద్ పాదయాత్ర గురించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలో బడుగు బలహీన వర్గాలకు అండదండగా నిలిచిందని అభివర్ణించారు ఈ దేశంలో నరేంద్ర మోడీ బిజెపి బిఆర్ యస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని రాజ్యాంగాన్ని కాపాడాలని రాజ్యాంగ విలువలను పరిరక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని మహాత్మా గాంధీ యొక్క ఆశయాన్ని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెల్తు దేశంలో భవిష్యత్ తరాలకు ఎలాంటి ముప్పు వాటిల్ల కూడదని అవినీతిని నియంత్రించడానికి ఈ పాదయాత్రనుప్రారంభించడం జరిగిందన్నారు తెలంగాణ రాష్ట్రాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఈ యాత్ర కొనసాగుతుందని వారు వివరించారు ఇట్టి కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి ఏఎంసి డైరెక్టర్లు, భూక్య విఠల్, కొత్తపెల్లి బాల్ రెడ్డీ, గంగరాజు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి, బీసీ అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు పార్టి సోషల్ మీడియా శంకర్,ఎస్సీ అదికార ప్రతినిధి కుడెల్లి ప్రవీణ్ కుమార్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పంతం సురేష్ ,మరియు అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచులు భూమరాజం మాజీ ఎంపీటీసీ పర్శరాములు, గ్రామ శాఖ అధ్యక్షులు కురెల్లి రామచంద్రం,పార్టీ సీనియర్ నాయకులు జంగం రాజులు, భాస్కర్ కిషన్ గౌడ్, వేణు,దేవాగౌడ్, సి రాజం, యండి తానూర్, సయ్యద్ హుస్సేన్,షేక్ షాదుల్,షేక్ పాషా సయ్యద్,షాదుల్,కరీం ప్రజలు పెద్ద ఎత్తున ఈపాదయాత్రలో పాల్గొన్నారు

# నిఘా వైఫల్యం..??ఆగని ఇసుక మాఫియా...?? సహకరిస్తుంది ఎవరు..??

**- గుట్టు చప్పుడు కాకుండా రాత్రిళ్ళు ఇసుక రవాణా...**
**- ప్రవేట్ వ్యక్తుల నిఘాలో ఇసుక అక్రమ రవాణా..**
**- మైనర్ లే డ్రైవర్లు.. మైకంలో అధికారులు..**



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 10. వీణవంక మండలంలోని కోర్కల్, గ్రామం మానేరు వాగు నుంచి అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతుంది. అధికారుల సహాయంతో ఇసుకను ఇష్ట రాజ్యాంగ తోడుతూ అక్రమంగా ఇసుక రవాణా చేపడుతున్నారు. మండలం నుంచి హుజురాబాద్,హనుమకొండ, వరంగల్, వంటి ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్నారు. పోలీస్ శాఖలో కొంతమంది క్రింది స్థాయి సిబ్బంది ఇసుక మాఫియా తో కుమ్మక్కై ఇష్ట రాజ్యాంగ తోడుస్తున్నారు. మల్లారెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ ఇసుక రీచ్ లో ఉన్న మైనింగ్ అధికారులే అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అనుమతుల పేరుతో ఇసుక మాఫియా అక్రమ దందా కొనసాగిస్తున్నారు. ఇసుక తరలింపులో ట్రాక్టర్ యజమానులు పోటీపడుతూ ఇష్టానుసారంగా ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్నారు. నిత్యం వేగంగా వెళుతున్న ట్రాక్టర్లతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు, ఎక్కువగా మైనర్లే నడుపుతున్నారు,రాత్రనకా, పగలనకా, పోలీస్ స్టేషన్ ముందు, రెడ్డిపల్లి, బ్రాహ్మణపల్లి, మల్లన్నపల్లి, కిష్టంపేట మీదుగా, గన్ముకుల క్రాస్, బొంతుపల్లి మీదుగా కేశపట్నం కు,వీణవంక మీదుగా హుజురాబాద్ కు రవాణా చేస్తూ, ప్రతిరోజు గ్రామాల వద్ద ఇసుక యజమానులు ముందుగా బండి పై వచ్చి చూసుకుంటూ ఇసుక ట్రాక్టర్లు పంపించడం జరుగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్ని వాగులపై నిఘా పెట్టి అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

# రేణికుంట వాసి సంపత్ కు మూడు చక్రాల బ్యాటరీ బైక్ అందజేత



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10:తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామానికి చెందిన బోయిని సంపత్ అనే వికలాంగునికి మానకొండూర్ శాసనభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బ్యాటరీతో నడిచే మూడు చక్రాల బైక్ ను అందజేశారు. గురువారం క్యాంపు కార్యాలయంలో ఈ బైక్ ను అప్పగించారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇటీవల రేణికుంట గ్రామానికి వెళ్లినప్పుడు బోయిని సంపత్ తన గోడు వెళ్లబోసుకున్నారు. రోడ్డు ప్రమాదానికి గురైన సంపత్ కాళ్లు చితికిలబడంతో నడవలేని పరిస్థితుల్లో మంచానికే పరిమితమైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సానుకూలంగా స్పందిస్తూ బ్యాటరీ బైక్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు జిల్లా మహిళా సంక్షేమ శాఖ నుంచి 40 వేల రూపాయల విలువ చేసే మూడు చక్రాల బ్యాటరీ బైక్ ను సమకూర్చి సంపత్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, రేణికుంట గ్రామశాఖ అధ్యక్షుడు ఎలుక రాజు, పార్టీ నాయకులు తమ్మనవేణి రాములు యాదవ్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, కొండల్ రావు, కరుణాకర్, ఎలుక శ్రీధర్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బోయిని లింగయ్య, బోయిని దివాకర్ , గోనెల మొండయ్య, బుర్ర అశోక్, బోయిని నారయ్య తదితరులు పాల్గొన్నారు.

# అజ్ఞాత భక్తుడు కాగిత రూపకంగా తన మొరను విన్నపించుకున్న భక్తుడు...

ఎలిగేడు, ఏప్రిల్08, (తెలంగాణ పత్రిక) - ఎలిగేడు మండల్, రాములపల్లి గ్రామంలోని శ్రీ భవాని నాగలింగేశ్వర స్వామి ఆలయంలో, నిర్వహించిన సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవానికి వచ్చిన ఒక అజ్ఞాత భక్తుడు, తన భూమి సమస్యపై ఎంతమంది అధికారుల చుట్టూ తిరిగిన తన సమస్య పరిష్కారం కాకపోవడంతో మనోవేదన చెంది, శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి వచ్చి కాగిత రూపకంగా తన సమస్యను వ్రాసుకుని వచ్చి భక్తులు కానుకలు సమర్పించే ఉండిలో వేయడం జరిగినది ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు సీతారాముల వారి హుండీ ఆదాయం 99000/- రూపాయలు వచ్చాయని ఆలయ కమిటీ తెలిపారు. ఇకనైనా అధికార యంత్రాంగం నా సమస్య పరిష్కరిస్తానని భగవంతుని ఆశీస్సులు నాకు నిండుగా ఉ ంటాయని అభిలాషిస్తున్నానని అజ్ఞాత భక్తుడు హుండీలో వేయడం జరిగిందని తెలిపారు.

# సంయుక్త్ ఫ్రెండ్స్ యూత్ వారి ఆధ్వర్యంలో వితరణ కార్యక్రమం



కోరుట్ల తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 10. కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్ సంయుక్త్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాదయాత్రగా వెళ్తున్న హనుమాన్ దీక్షపరులకి అరటి పండ్లు మరియు గ్లూకోస్ వాటర్ అందించారు, ఇలాంటి సమాజ సేవలో తాము ఎప్పుడూ ముందు ఉ ండి తమ యొక్క సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్న%శీ% అని యూత్ సభ్యులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు శశి రిశ్వంత్, కౌశిక్, రాజేష్ ,వరుణ్, భీమ్రాజ్ పటేల్ ,మహీధర్ ,సుమంత్, సతీష్ మరియు ఆదర్శనగర్ కాలనీ సభ్యులు బురుగు రామస్వామి గౌడ్ ,ముత్యాల గంగాధర్, పడాల వెంకటేశ్వరరావు, తాళ్లపల్లి శ్రీనివాస్ ,స్కంద కాశీ వినోద్ కుమార్ ,ఆరేటి రాజేందర్ , ఉష కోల రాములు, చిలువేరి సాయికృష్ణ పాల్గొన్నారు

# తెలంగాణలో బిజెపి తిరుగులేని శక్తిగా అవతరించింది.. భవిష్యతంతా బిజెపిదే...

**- మొన్నటి ఎమ్మెల్సీ ఫలితాలే ఇందుకు నిదర్శనం...**
**- ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బిజెపి...**
**- సీఎం రేవంత్ రెడ్డి బిజెపిని అడుగుపెట్టనీయమని పగటి కలలు కంటున్నాడు..**
**- బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు...**



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10:తెలంగాణలో బిజెపి ఎక్కడుందన్న గత ముఖ్యమంత్రి కెసిఆర్ ఫామ్ హౌస్ కు పరిమితమయ్యారని, బిజెపి ఏంటో కెసిఆర్ కు తెలిసి వచ్చిందని, నేడు కెసిఆర్ ధోరణిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని, ఆయన కూడా బిజెపి సత్తా ఏంటో తెలిసి వచ్చేలా చేస్తామని, మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి శక్తి ఏంటో చూపెట్టామని, భవిష్యత్తు అంతా బిజెపి దే నని , తెలంగాణలో తిరుగులేని శక్తిగా బిజెపి అవతరించిందని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జామనపల్లి గ్రామంలోని గందె రామారావు కళ్యాణ మండపంలో క్రియాశీలక సభ్యుల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత 44 సంవత్సరాలుగా బిజెపిని నిలువరించాలని, అడ్డుకోవాలని చూసినా అనేక రాజకీయ పార్టీలు కనుమరుగయ్యాయని తెలిపారు. బిజెపిని అడుగుపెట్టనీయమని రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పగటి కలలు కంటుందన్నారు. అత్యధిక కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీగా బిజెపికి ప్రపంచంలోనే రికార్డు ఉందన్నారు. ప్రజలకు బిజెపి పట్ల ఉన్న విశ్వాసంతోనే దేశంలోని 16 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు , ఇంకో 6 భాగస్వామ్య ప్రభుత్వాలు(ఎన్డీఏ)కొనసాగుతున్నాయన్నారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని, అందుకే స్థానిక సంస్థలకు కూడా ఎన్నికలు నిర్వహించడానికి భయపడుతుందన్నారుఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాండ్ల గోపాల్ గూడెం శ్రీనివాస్ గుర్రం కమలాకర్ రెడ్డి మాదాసు శివరామకృష్ణ శ్రీనివాస్ సునీల్ శేఖర్ యుధిస్టర్ శ్రీనివాస్ శంకరయ్య అమరేందర్ రమేష్ సాయి శ్రీకాంత్ సంజీవ్ శ్రీనివాస్ రాజు హరీష్ వినయ్ రవి అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# వంట గ్యాస్ ,చమురు ధరలను పెంచి దేశ ప్రజలను వంచించిన ప్రధాని మోడీ

**- పేదలపై పన్నులు సంపన్నులకు రాయితీలు**
**- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కామారెడ్డి జిల్లా నాయకులు ఏ ప్రకాష్**



కామారెడ్డి ఏప్రిల్ 10,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కేంద్రం ప్రభుత్వం పెంచిన చమురు ధరలు,వంట గ్యాస్ ధరలకు నిరసనగా రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఎదురుగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కామారెడ్డి జిల్లా నాయకులు ప్రకాష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్లుగా సంపన్నులైనా కార్పొరేట్ల కుమ్ముగాస్తు దేశ ప్రజలు ముఖ్యంగా పేదలపై ధరలు, పన్నులు పెంచి వాళ్ల వెన్ను వీరుస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా చమురు-కుడాయి రేట్లు తగ్గిన ఇక్కడ పెట్టుబడిదారుల కు వత్తాసు పలుకుతూ పెట్రోల్ వంట గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుచేటు అన్నారు. మతం మత్తులో దేశ ప్రజలను ముంచి తుగ్లక్ ను మించిన మతి లేని పరిపాలన చేస్తున్నాడు అన్నారు. ప్రజల మస్థికాన్ని పక్కదోవపట్టిస్తు దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు. ధరలు, నిరుద్యోగం, ఆకలి, పేదరికం, ద్రవ్యోల్బణం లాంటి సమస్యలను పట్టించుకోకుండా, పరిష్కరించకుండ మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు" ఇట్లా ప్రజలను మరింత భారం వేయడం శోచనీయం అన్నారు. కేంద్రం పేదల పొట్టకొట్టడం తప్ప పేదలను ఆదుకున్నది లేదు అన్నారు. కోటీశ్వరులకు మేలు చేసేందుకే చమురు - వంట గ్యాస్ లను పెంచి తమ నైజం చాటుకున్నారు అన్నారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ పెంచిన ధరలను తాగించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో పీ.వో. డబ్ల్యూ జిల్లా నాయకులు అనిత ,హేమలత ,స్వర్ణ, కార్మిక సంఘం నాయకులు నారాయణ, రమేష్ పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు జి సురేష్ జిల్లా నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పలాభిషేకం...





**- సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో సహపంక్తీ భోజనాలు చేసిన కాంగ్రెస్ నాయకులు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని సముద్రలింగాపూర్ గ్రామంలో ఈరోజు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో భాగంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి గ్రామంలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు అనంతరం గాంధీ విగ్రహానికి పూల వేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఎస్సి వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదింపజేసి కేంద్రానికి పంపిన సందర్భంగా గల్ఫ్ ఎన్నారై కుటుంబాలు,ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీల యువకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం చేసి ఎస్సి మాల వార్డులో తుర్కకాశి పల్లిలో మంజూరైన సిమెంటు రోడ్డు పనులకు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బీజేపీ రాజ్యాంగము గురించి మాట్లడుతున్న తీరును కండించడం జరిగింది,కాంగ్రెస్ పార్టీ గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి గురించి అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి మాట్లాడడం జరిగింది, తదనంతరం ఎస్సి వార్డులో రేషన్ షాపులో పంపిణీ చేస్తున్న సన్నబియ్యంతో సహపంక్తి భోజనాలు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమిద్,నాయకులు పర్శ హన్మండ్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ర రెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు కూరేల్లి రామచంద్రం,మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పూజం భూమరాజు,మాజీ ఎంపీటీసీ పర్శరాములు,మండల ఎస్సిసెల్ అధ్యక్షుడు పంతం సురేష్,కిషన్ గౌడ్,ఎస్ రాజయ్య, ఎర్ర దేవగౌడ్, రమేశ్ నాయక్,వేణుగోపాల్,పాలోజి రాజు,సత్తయ్య, యాశీన్,శంకర్,గణేశ్, దేవయ్య, బలరాం రెడ్డి,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ లింగారెడ్డి, విఠల్ నాయక్,ప్రవీణ్, షోషల్ మీడియా శంకర్,షానూర్, వేముల అంజగౌడ్,కూడేల్లీ లక్ష్మన్,డా:రాజు,నవాజ్, నాంపల్లి,పాల్గొన్నారు.

# తాత్కాలిక అధ్యాపకులను గుర్తించి రెగ్యులర్ చేయాలి

**- మేనిఫెస్టో ప్రకారం మాట నిలబెట్టుకోవాలి**
**- జీవో 21 రద్దు చేయాలి**




కామారెడ్డి, ఏప్రిల్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో పనిచేస్తున్న తాత్కాలిక అధ్యాపకులు గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఇటీవల విశ్వవిద్యాలయాలలో సహాయ ఆచార్యుల నియామకానికై విడుదల చేసిన జీవో 21 ని వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఆ జీవోలో తాత్కాలిక అధ్యాపకులకు సంబంధించిన సర్వీసులు పరిగణలోకి తీసుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాము గత కొన్ని సంవత్సరాలుగా అన్ని అర్హతలు కలిగి ఉండి వివిధ విభాగాలలో తాత్కాలిక అధ్యాపకులుగా పనిచేస్తున్నామని, ఇప్పటికీ తమకు ఉద్యోగ భద్రత లేకపోయినా అర్ధాకలి, అరకొర జీతాలతో తాము పనిచేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో తాత్కాలిక ఆధ్యాపకులకు 12 నెలల 50 వేల రూపాయలతో కూడిన వేతనం అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక తమ ఊసే మర్చిపోయారని వాపోయారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వారు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. గతంలో ఈ సమస్యపై ప్రభుత్వానికి సంబంధించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు తమ గోడు వెళ్ళబోసుకుంటూ అనేకమార్లు వినతి పత్రాలను అందజేశామని తెలిపారు. వారు ప్రతిస్పందిస్తూ ప్రభుత్వం దృష్టికు మీ సమస్య తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ %ఎ%ఇచ్చారు. 12 విశ్వవిద్యాలయంలో గత రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న సుమారు 1000 మంది తాత్కాలిక అధ్యాపకుల కుటుంబాలను రోడ్డున పడకుండా వెంటనే ప్రభుత్వం చర్య తీసుకుని తమను ఆదుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు.

## రైతుల కు గిట్టుబాటు ధర లభించడానికే

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**



కామారెడ్డి ఏప్రిల్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ధాన్యం పండించిన రైతులకు మద్దతు ధర లభించుట కోసమే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని సేకరించడం జరుగుతుందని రైతులకు ఎల్లవేళలా తమ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు గురువారం కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని షబ్బీర్ అలీ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం రైతుబంధు రైతు బీమా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని రైతాంగానికి ఉచిత కరెంటు సైతం అందిస్తుంది తన ప్రభుత్వం అని ఆయన అన్నారు పండించిన రైతులకు గిట్టుబాటు ధర లభించేందుకే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వమే సేకరిస్తుందని గిట్టుబాటు ధరను చెల్లించి రైతులను ఆదుకుంటున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ భూమయ్య కాంగ్రెస్ నాయకులు చంద్రకాంత్ రెడ్డి ఇంద్రకరణ్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రంలో పోషన అభియాన్ కార్యక్రమం



హుజురాబాద్ ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక) గురువారం రోజు జమ్మికుంట మేదరీవాడ అంగన్వాడి కేంద్రంలో పోషన అభియాన్ లో భాగంగా పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహిం జరిగినది.ఇందులో భాగంగా తల్లులు 1000 రోజుల గురించి సూపర్ వైజర్ అవగాహన కల్పివడం జరిగింది. అదేవిధంగా గర్భిని, బాలింతలకు. తల్లులకు పోషకాహరం గురించి, చిరుదాన్యాలు, ఆకుకూరల గురించి అవగాహన ఇవ్వడం జరిగింది. గర్భిణీలో రక్తహిత నివారణకు సంబందించిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.6 నెలలు నిండిన జిల్లలకు అన్న ప్రాసరన చేయడం జరిగింది. మరియు ప్రీ స్కూల్ మేళ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసి డి ఎస్ సూపర్వైజర్ శిరీష్ , అంగన్వాడీ టీచర్లు కవిత,పద్మ ,బి.శారద, ఎ.రమా పాల్గోన్నారు.

# సి. ఎం రిలీఫ్ ఫండ్ పేదలకి ఒక భారీ భరోసా

**-నిర్మల్ జిల్లా డీసీసీ**





నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10:- సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్మల్ నియోజకవర్గంలోని 57 మంది లబ్ధిదారులకు రూ. 21.82 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూనే, నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద నిధులు విడుదల చేస్తోందని తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్యచికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందన్నారు. బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ ,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది,పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను,మాజీ కౌన్సిలర్లు ఆయన్నగారి పోశెట్టి ,నల్లూరి పోషెట్టి,సోన్ ,దిలావర్పూర్ మామడ నర్సాపూర్ మండల అధ్యక్షులు మధుకర్ రెడ్డి ,సాగర్ రెడ్డి ,భుజంగా శ్రీనివాస్ రెడ్డి ,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్ ,గాజుల రవి కుమార్,లక్ష్మంచంద జెడ్ పి టి సి ఓస రాజేశ్వర్ ,నిమ్మ సాయన్న , తదితరులు అరుగుల రమణ ,కటకం రాజారెడ్డి ,కొట్టె శేకర్,సబా కలీం ,అంగూరు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాసర ఐఐఐటి తో పాటు అన్ని యూనివర్సిటీల్లో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన



నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10:- బుధవారం జరిగిన ఉన్నత విద్యామండలి సమావేశం లో బాగంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 800 మంది కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను అరెస్టు చేసిన నేపథ్యంలో, ఈ రోజు అన్ని యూనివర్సిటీలలో సంపూర్ణ బంద్ పాటించారు. ఆర్‌జీయూకేటీ-బాసరలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు యూనివర్శిటీ గేట్ వద్ద టెంట్ వేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా తమ సేవలను నిష్టగా అందిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమను గుర్తించలేదని, తాజాగా విడుదలైన జి.ఓ నంబర్ 21 ద్వారా తమ ఉద్యోగ భద్రతకు ముప్పు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. వారు డిమాండ్ చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట్ టీచర్లను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని, వారికి పేస్కేల్‌తో కూడిన ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# లక్ష్మణ చందా నూతన ఎస్సైగా ఎం డి మాలిక్ రెహమాన్ నియామకం




నిర్మల్ (ఆర్ సి )ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక) నిర్మల్ జిల్లాలోని లక్ష్మణ్ చందా మండల కేంద్రంలో లక్ష్మణచాంద పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా ఎం డీ మాలిక్ రెహమాన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై సుమలత బదిలీ అనంతరం ప్రొబేషనరీ ని పిఎస్ కు కేటాయించారు. భైంసా రూరల్ ఎస్సైగా పనిచేసిన ఎండి మాలిక్ రెహమాన్ తాజాగా లక్ష్మణ చాంద పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వచ్చారు

# భవిష్యత్ పోరాటానికి సన్నద్ధంగా

అఖిల భారత కిసాన్ సభ 1936 ఏప్రిల్ 11న లక్నోలో ఏర్పడింది. అప్పటికే వివిధ రాష్ట్రాలలో పని చేస్తున్న రైతు సంఘాల నాయకులందరూ దానికి హాజరయ్యారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా కాంగ్రెస్, కమ్యూనిస్టు, సోషలిస్ట్ పార్టీలకు చెందిన రైతు నాయకులు అందరూ హాజరయ్యారు. ఆ సమావేశంలో మూడు కర్తవ్యాలు రూపొందించారు. 1. భారత స్వాతంత్ర్యం కోసం పోరాటం, 2. జమిందారీ విధానం రద్దు కోసం పోరాటం, 3. ఆర్థిక, సాంఘిక దోపిడీదారులకు వ్యతిరేకంగా పోరాటం. స్వామి సహజానంద సరస్వతి అధ్యక్షుడిగా, ఎన్.జి.రంగా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఎ.ఐ.కె.ఎస్ పతాకంగా ఎర్రజెండాను ఎంపిక చేసుకున్నారు ఎ.ఐ.కె.ఎస్ పిలుపుతో దేశం నలుమూలలా రైతాంగం పెద్ద ఎత్తున స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నది. అప్పటివరకు పట్టణాలకు, విద్యావంతులకు పరిమితమైన స్వాతంత్ర్య ఉద్యమం గ్రామీణ ప్రాంతాలలో విస్తరించి సకల ప్రజా ఉద్యమంగా మారింది. మరోవైపు జమీందారుల, వారి తాబేదారుల నిరంకుశాలకు, ఆర్థిక, సాంఘిక దోపిడీలకు వ్యతిరేకంగా పోరాటాలు ప్రారంభమయ్యాయి. కేరళలో పున్నప్ర-వాయలార్, బెంగాల్‌లో తెబాగా, మహారాష్ట్రలో వర్లి ఆదివాసి, అస్సాంలో సుర్మావాలీ, త్రిపురలో ఆదివాసి పోరాటాలు జరిగాయి. ఈ పోరాటాలను అణచడానికి సాయుధ బలగాలను ప్రయోగించగా రైతాంగం చెదరకుండా, బెదరకుండా ప్రాణ త్యాగాలతో పోరాడి హక్కులను సాధించుకున్నారు.ఎ.ఐ.కె.ఎస్ పిలుపుతో ఆంధ్ర రాష్ట్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఇచ్చాపురం నుండి తడ వరకు చారిత్రాత్మకమైన 'రైతు రక్షణ యాత్ర' జరిగింది. 1512 మైళ్ళు కాలినడకన గ్రామాలు పర్యటిస్తూ జమిందారులు, వారి తాబేదారుల దోపిడీలను దౌర్జన్యాలను వెలికి తీస్తూ రైతాంగాన్ని చైతన్య పరుస్తూ యాత్ర సాగింది. యాత్ర ముగింపుగా దళం సేకరించిన వివరాలతో, మహాజర్లతో మద్రాసు ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఆ నాటి రాష్ట్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. అనంతరం 'ఎస్టేట్ ల్యాండ్ యాక్ట్ చట్టం' వచ్చింది.ఈ క్రమంలో రాష్ట్ర వ్యాపితంగా జమిందారుల దౌర్జన్యాలకు, దోపిడీలకు వ్యతిరేకంగా పోరాటాలు విజృంభించాయి. మునగాల, చల్లపల్లి, మందస పోరాటాలలో ఎందరో రైతులు, మహిళల ప్రాణ బలిదానం జరిగింది. అంతిమంగా వీర తెలంగాణ సాయుధ పోరాటం జరిగింది. ఈ పోరాటాల ఫలితం స్వాతంత్ర్యం అనంతరం జమిందారీ విధానం రద్దుకు దారితీసింది. ఈనాముల రద్దు చట్టం, కౌలుదారీ చట్టాలు, భూసంస్కరణల చట్టాలు వచ్చాయి.స్వాతంత్ర్యానంతరం అఖిల భారత కిసాన్ సభ ఆధ్వర్యంలో సాగునీటి ప్రాజెక్టుల కోసం, పంటల మద్దతు ధరల చట్టం కోసం, ఆహార భద్రత చట్టం కోసం పోరాటాలు సాగాయి. రైతుల వద్ద పంటలు సేకరించే మార్కెట్ల చట్టాలు వచ్చాయి. పంజాబ్‌లో భాక్రానంగల్ ప్రాజెక్టు కోసం, ఆంధ్రాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం, రాయలసీమ కరువు సమస్యల పైన పలు పోరాటాలు సాగాయి. బంజరు భూముల ఉద్యమాలు జరిగాయి. ఎరువుల బ్లాక్ మార్కెట్‌కు వ్యతిరేకంగా పోరాటాలు సాగాయి. ఈ కాలంలో అధికారంలోకి వచ్చిన పార్టీలు వారి వారి స్వతంత్ర సంఘాలు స్థాపించుకున్నాయి. ఎ.ఐ.కె.ఎస్ తన ప్రస్థానాన్ని ముందుకు కొనసాగించింది.1991 దశకంలో వచ్చిన సరళీకరణ విధానాలు వ్యవసాయ రంగాన్ని ఒక కుదుపు కుదిపాయి. ఎ.ఐ.కె.ఎస్ ఒంటరిగా సరళీకరణ విధానాలను, డంకెల్ డ్రాఫ్ట్‌ను ప్రతిఘటించింది. సరళీకరణ విధానాలు ఫలితంగా వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయింది. రైతుల ఆత్మహత్యలు ప్రారంభమైనాయి. పాలక వర్గాలు రైతుల ఆత్మహత్యలను వక్రీకరించే ప్రయత్నం చేయగా, కిడ్నీలు అమ్ముకుంటున్న రైతుల దుస్థితిని ఎ.పి రైతు సంఘం వెలికి తీసింది. జస్టిస్ పి.ఎ. చౌదరి నాయకత్వాన ఏర్పడిన కమిషన్ అనేక విషయాలను బహిర్గతం చేయడంతో తప్పని స్థితిలో ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలను గుర్తించిరది. క్రమంగా అన్ని సంఘాలు వివిధ రూపాలలో పోరాటాలు ప్రారంభించాయిఅనంతరం డాక్టర్ ఎం.ఎస్ స్వామినాథన్ కమిషన్ ఏర్పరిచింది. స్వామినాథన్ కమిషన్ కూలంకుషంగా పరిశీలించి నేటి వ్యవసాయ సంక్షోభానికి పరిష్కారాలు సూచించారు. అందులో ప్రధానమైనది సి2 ప్లస్ 50 పంటల మద్దతు ధరల పథకం, పాలక పార్టీలు అమలుకు పూనుకోలేదు. 2013 భూసేకరణ పునరావాస చట్టం వచ్చిందిఅఖిల భారత కిసాన్ సభ సి2 ప్లస్ 50 చట్టం కోసం, రుణ విముక్తి కోసం అనేక రైతు సంఘాలను కలుపుకొని ఆలిండియా కిసాన్ సంఘర్ష్ కోఆర్డినేషన్ కమిటీని ఏర్పరిచింది. ఆ కమిటీలో 240 సంఘాలు చేరాయి. సి2 ప్లస్ 50 అమలు కోసం, రైతు రుణ విమోచన చట్టం కోసం పోరాటం ప్రారంభించాయి. సి2 ప్లస్ 50 ప్రకారం మద్దతు ధరల చట్టం చేయాలని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని బిజెపి ప్రభుత్వం హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన అనంతరం ఎన్నికలలో ఇచ్చిన వాగ్ధానానికి భిన్నంగా వ్యవహరించింది. మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీల హస్తగతం చేయడానికిగాను అప్రజాస్వామికంగా మూడు వ్యవసాయ చట్టాలు తెచ్చింది.

మూడు వ్యవసాయ చట్టాలకు నిరసనగా 2020 నవంబరు 26న 'చలో ఢిల్లీ'కి పిలుపు ఇవ్వగా రైతాంగం పెద్ద ఎత్తున కదిలింది. ఎ.ఐ.కె.ఎస్ చొరవతో మొత్తం 540 సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎమ్)గా ఏర్పడ్డాయిపదమూడు మాసాల అనంతరం గత్యంతరం లేని స్థితిలో బి.జె.పి ప్రభుత్వం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుంది. ఢిల్లీ పరిసరాలలో జరిగే ఉద్యమాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలకు అన్ని జిల్లాలకు విస్తరించడంలోను ఉద్యమానికి కార్మికవర్గం ఇతర ప్రజాతంత్ర ఉద్యమాల మద్దతు కూడగట్టడంలో ఎ.ఐ.కె.ఎస్ ప్రధాన పాత్ర వహించింది.ఉద్యమ విరమణ సందర్భంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వానికి రాతపూర్వకంగా హామీ ఇచ్చింది. ఆ హామీని అమలుపరచకుండా రైతాంగాన్ని మోసగించింది. వ్యవసాయ, అనుబంధ రంగాలన్నిటిలో అదాని, అంబానీల ఉద్యోగులను సలహాదారులుగా నియమించింది. నేడు ఆ హామీకి భిన్నంగా మరలా మూడు చట్టాలను రూపొందించింది.రాష్ట్ర ప్రభుత్వ అజమాయిషీలో ఉన్న సహకార వ్యవస్థను కేంద్రం అధీనంలోకి తీసుకుంది. సహకార పరపతి సంఘాలను పాడి సహకార సంఘాలను మత్స్య సహకార సంఘాలను ఏకం చేసి, వాటిని కార్పొరేట్ అనుకూల సంపన్న వర్గాలకు అప్పజెప్పే విధంగా చట్టాలు మార్పు చేసింది. ఇప్పుడున్న మార్కెట్ చట్టాలను నిర్వీర్యం చేస్తూ కంపెనీల ప్రయోజనాలకు

# చేయూతను అందిపుచ్చుకుని గౌరవప్రదమైన జీవనాలు వెళ్లదీయాలి








**- జిల్లా జడ్జి సునీత కుంచాల హితవు**
**- డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో మినీ మోడ్యూల్ క్యాంపు**
**- దాతల సహకారంతో కుట్టు మెషీన్లు, సానిటరీ నాప్కిన్ వెండింగ్ మెషీన్లు పంపిణీ**
**- పాల్గొన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, సీ.పీ సాయి చైతన్య**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-10 వివిధ పరిస్థితుల కారణంగా సమాజంలో దుర్భర స్థితిలో జీవనాలు వెళ్లదీస్తున్న వారికి తోడ్పాటుగా నిలిచేలా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరపున అందిస్తున్న చేయూతను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని గౌరవప్రదమైన జీవనాలు వెళ్లదీయాలని జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాల హితవు పలికారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మినీ మోడ్యూల్ క్యాంపు నిర్వహించారు. దాతల సహకారంతో పలువురికి కుట్టు మెషీన్లు, ప్రభుత్వ బాలికల పాఠశాలలు, డిచ్పల్లి మానవతా సదన్, కస్తూర్బా విద్యాలయాలకు సానిటరీ నాప్కిన్ వెండింగ్ మెషీన్లు పంపిణీ చేశారు. లేబర్ డిపార్ట్మెంట్ తరపున అసంఘటిత రంగ కార్మికులకు గుర్తింపు కార్డులను, మెప్మా ఆధ్వర్యంలో 21 స్వయం సహాయక సంఘాలకు రూ. 2.50 కోట్ల విలువ గల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును అందజేశారు. జిల్లా జడ్జితో పాటు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తదితరులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ, ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్లు, అసంఘటితరంగ కార్మికులు వంటి వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చి, సమాజంలోని పేదరిక నిర్మూలనకు పాటుపడాలనే జాతీయ న్యాయ సేవా సంస్థ లక్ష్యానికి అనుగుణంగా డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో ఈ మోడ్యూల్ క్యాంపు ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇదివరకు కూడా విద్యార్థినులు, యువతులకు స్వీయ రక్షణలో శిక్షణ కార్యక్రమాలను, పలువురికి అవుట్ సోర్సింగ్ పద్ధతిన ఉద్యోగాలను కల్పించామని, అనాధ బాలికలను దత్తత తీసుకుని కార్పొరేట్ విద్య సంస్థలలో చదివించడం జరుగుతోందని, డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల విద్యార్థులకు అవగాహన వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. ఏకకాలంలో 14 వేల మంది విద్యార్థినులు, యువతులకు కరాటే శిక్షణ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ లో నమోదయ్యిందని హర్షం వెలిబుచ్చారు. జిల్లా యంత్రాంగంతో పాటు, అన్ని శాఖలు, అన్ని వర్గాల వారి సహకారంత్, తోడ్పాటుతోనే డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టగలిగామని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక తోడ్పాటును అందించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అందించిన సహకారం మరువలేనిదని జిల్లా జడ్జి డీఎల్ఎస్ఏ తరపున కృతజ్ఞతలు తెలిపారు. వివిధ వర్గాల వారికి అందిస్తున్న తోడ్పాటును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, ఎంతగానో పని ఒత్తిడితో కూడుకుని ఉండే విధుల్లో కొనసాగుతున్నప్పటికీ జిల్లా జడ్జి విస్తృత స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమాలలో జిల్లా యంత్రాంగం తరపున భాగస్వామ్యం అయ్యే అవకాశం లభించడం సంతోషాన్ని కలిగించిందని, ఇకముందు కూడా డీఎల్ఎస్ఏ కార్యక్రమాలకు తప్పనిసరిగా సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఆయా వర్గాల అభ్యున్నతిని కాంక్షిస్తూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందిస్తున్న తోడ్పాటును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకున్నప్పుడే నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాలకు సార్ధకత చేకూరుతుందని అన్నారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ, పేదరికం అంటే కేవలం ఆర్థికపరమైనది మాత్రమే కాదని, అందాల్సిన సేవలు అందకపోవడం, విద్య, వైద్య సేవలకు దూరంగా ఉండడం వంటివి కూడా పేదరికంగానే పరిగణించబడతాయని అన్నారు. ఎవరికి వారు తమ హక్కుల గురించి అవగాహన కలిగి ఉన్నప్పుడే, వాటిని పరిపూర్ణంగా పొందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ఏదైనా విషయంలో హక్కులకు భంగం కలిగితే వాటి కోసం వివిధ మార్గాలలో కృషి చేయవచ్చని సూచించారు. వివిధ వర్గాల వారికి డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో తోడ్పాటును అందించేందుకు జిల్లా జడ్జి కనబరుస్తున్న చొరవ ఎంతో అభినందనీయమని ప్రశంసించారు. ఈ తరహా తోడ్పాటును సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కుట్టు మెషీన్లు, సానిటరీ నాప్కిన్ వెండింగ్ మెషీన్లు సమకూర్చిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పద్మావతి, హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ రెడ్డి, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నాయకుడిగా ఎదిగిన అల్లి రాజేందర్‌కు ఘన సన్మానం



చెన్నూర్/ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక):ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ఫెడరేషన్(ఏఐసిడబ్ల్యూఎఫ్)జాతీయ కార్యదర్శి (ఆఫీస్ బేరర్) గా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ కార్యదర్శిగా కొనసాగుతున్న అల్లి రాజేందర్ ఎంపిక కావడం హర్షణీయమని యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు సాంబారు వెంకటస్వామి అన్నారు. గురువారం మందమర్రి ఏరియా లోని సింగరేణి సివిల్ విభాగం కార్యాలయంలో సివిల్ విభాగం సిఐటియు, ఐఎన్టియుసి యూనియన్ నాయకులు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా అల్లి రాజేందర్ కు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా తో ఘనంగా సన్మానించి, మిఠాయిలు పంచి, శుభాకాంక్షలు తెలుపుతూ, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు వెంకట స్వామి మాట్లాడుతూ, ఏఐసిడబ్ల్యూఎఫ్ 11వ మహాసభలు జార ఖండ్ రాష్ట్రం రాంచీలో నిర్వహించగా, సింగరేణి నుండి తుమ్మల రాజారెడ్డి జాతీయ ఉపాధ్యక్షుడిగా, జాతీయ కార్యదర్శిగా మంద నరసింహారావు తో పాటు అల్లి రాజేందర్ జాతీయ కార్యదర్శిగా ఎన్నికయ్యారనీ అన్నారు. యూనియన్ సివిల్ విభాగం పిట్ కార్యదర్శి ఏ రాజ్ కుమార్ మాట్లాడుతూ, అల్లి రాజేందర్ సమస్యలపై తనకున్న అవగాహన మేరకు అందరిని చైతన్య చేయడంలో ఎప్పుడు ముందుంటారని, సమస్యను ఏ విధంగా పరిష్కరించాలో అందరికీ తెలియజేస్తూ, అదే విధంగా ఒక సాధారణ కార్మికుడిగా తన పని తన చేసుకుంటూనే, సమస్యలపై యాజమాన్యంపైపోరాడుతారని,అలాంటి వ్యక్తి జాతీయ కార్యదర్శిగా ఎన్నిక కావడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. సిఐటియు యూనియన్ యువతకు ప్రాధాన్య కల్పించడం లో ముందుంటుందని అనేందుకు ఇదే నిదర్శనమని తెలిపారు. అనంతరం ఐఎన్టియుసి సివిల్ విభాగం పిట్ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, తనకు, అల్లి రాజేందర్ కు మంచి అనుబంధం ఉందని, యూనియన్ల భేదభావం లేకుండా, ఎవరు ఏది అడిగినా కాదనకుండా సమస్యలు ఎలా పరిష్కరించుకోవాలో అందరికీ తెలియజేస్తాడని తెలిపారు. అందరితో కలిసి ఉంటూ, కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. రాజేందర్ విధుల్లో చేరినప్పటి నుండే కష్టపడి పని చేసే మనస్తత్వం కలవాడని, ఆయన వ్యక్తిత్వమే నేడు ఆయనకు సిఐటియు యూనియన్ లో తగిన గుర్తింపు తెచ్చిందని అభిప్రాయ పడ్డారు. అనంతరం సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ, రాజేందర్ తన దగ్గరికి వచ్చే కార్మికులు కాంట్రాక్ట్, పర్మినెంట్ కార్మికులనే తేడా లేకుండా అందరితో ఒకే విధంగా ప్రవర్తిస్తూ, కలిసిమెలిసి ఉంటారన్నారు. ఆయన భవిష్యత్తులోనూ పర్మనెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ విభాగం యూనియన్ గౌరవ అధ్యక్షుడు సత్తయ్య, అధ్యక్షులు బి మహేందర్, ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి బి కుమారస్వామి, ఆర్గనైజర్ రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్, శంకర్, ఐఎన్టియుసి అసిస్టెంట్ పిట్ కార్యదర్శి గట్టు నరసయ్య, కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-10 రౌడీ షీట్ ఉన్న ప్రతి ఒక్కరిపై ప్రత్యేకంగా నిఘామార్పు రాకపోతే పిడి యాక్ట్ అమలు చేస్తాం నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట రెడ్డి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి హెచ్చరించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ 5వ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీషీటర్ల ప్రవర్తన లో మార్పు కోసం నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య ఆదేశాలు మేరకు గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఏసీపీ రౌడీషీటర్ల నేర చరిత్ర, వారిపై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎసీపీ మాట్లాడుతూ.. ఇప్పటి నుండి రౌడీ షీటర్స్ ఉన్న వారి పేర్లు గాని, మొహాలు గాని ఎలాంటి కేసులోనైనా, గ్రూపు తగాదాలలో ఐనా ఎవరి ప్రోద్బలంతో, ప్రభలంతోనైనా, ఎవరైనా ఫోన్లలలో చెప్పడం వలన గాని నేరాలలోపాలుపంచుకోకూడదని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ కు హాజరైన వారిలో ఎవరైనా భవిష్యత్తులోనేరాలలో పాలుపంచుకుంటే చట్టం లో ఉన్న యాక్ట్ ల ప్రకారం శాశ్వతంగా జైలు జీవితం గడప వలసి వస్తుందనిహెచ్చరించారు. కౌన్సెలింగ్ నిర్వహించడానికి ప్రధాన కారణం మీ నేర ప్రవృత్తిని విడిచి కుటుంబ సభ్యులతో కలిసి మంచి జీవన ఉపాధి ఏర్పరచుకొని సత్ప్రవర్తనడం మెలగాలని



అన్నారు. చెడు బుద్ధితో కొంతమంది చెప్పిన మాటలు విని,నమ్మి చట్ట వ్యతిరేకమైన కార్యకాలపాలు పాల్పడితే.... జైలు పాలు అవడం తప్పదని, బిర్యానీ ప్యాకెట్లు, మందు, కొంత డబ్బులభిస్తుందేమో కానీశాశ్వతమైనదికాదన్నారు. రౌడీ షీటర్ల పై ప్రత్యేకంగా ప్రతిరోజు పోలీస్ స్టేషన్ పిలిపించవచ్చు, రాత్రి, పగలు సమయంలో మీ ఇండ్లను సందర్శించి మిమ్మల్ని చెక్ చేయడం జరుగుతుందన్నారు. మీపై ఒక ప్రత్యేక టీం చేత నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది మిమ్మల్ని గమనిస్తూ ఉంటాం అన్నారు. కొంతమంది తమ ఫ్రెండ్స్ ను కొట్టారని,కొంతమంది మెప్పు కోసం, డబ్బుల కోసం జల్సాలకి, మత్తు పదార్థాలకు అలవాటు పడిగొడవలకు, నేరాలకు పాల్పడుతు, చట్టాన్ని చేతులకు తీసుకొంటున్నారు అది చట్టరీత్యా నేరం అన్నారు.



స్నేహితులు, ఇతరుల కోసం చట్టవ్యతిరేకమైనకార్యాకలపాలకు పాల్పడి కేసులునమోదు అయి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఏదైనా సమస్య ఉన్న, అపాయం ఉన్న, ఎవరైనా దాడులకు పాల్పడిన, ఇబ్బంది కి గురిచేసిన పోలీస్ వారిని సంప్రదించాలని, డయాల్ 100 కి కాల్ చేయాలని సూచించారు. వెంటనే పోలీస్ స్పందిస్తారు అన్నారు. ఈ సందర్భంగా చాలా కాలం నుండి రౌడీషీటు ఓపెన్ అయి ఉండి గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాల్లో పాల్గొనకుండా సత్ప్రవర్తన కలిగి ఉన్న వ్యక్తు లను గుర్తించి వారి యొక్క రౌడీషీట్లను తీసేసే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్త్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, 5వ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ గంగాధర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాలకు ఆత్మ వంటిది భారత రాజ్యాంగం...

### టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



నంగునూరు, ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక):బడుగు, బలహీన వర్గాలకు భారత రాజ్యాంగం ఆత్మలాంటిదని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల జై బాపు, జై భీమ్, జై సంవిధన్ పాదయాత్ర ఇంచార్జులు బొమ్మల యాదగిరి, పయ్యావుల యెల్లం యాదవ్ ఆధ్వర్యంలో ఖాతా, ఘణపూర్, సిద్దన్నపేట గ్రామలలో గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఆత్మలాంటి భారత రాజ్యాంగాన్ని బీజేపీ ప్రభుత్వం నుండి కాపాడుకోడానికి ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు కాంగ్రెస్ పార్టీతో కలిసి రావాలన్నారు. లేకుంటే రాజ్యాంగం రద్దు చేసే కుట్రలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ తిప్పని రమేష్, గాండ్ల రమేష్, బాగు శ్రీకాంత్ యాదవ్, కరెడ్ల వెంకట్ రెడ్డి, పంగ శేఖర్ రెడ్డి, మల్లేశం, రాగుల మైసయ్య, వెంకటేష్, బండారి రాజు, చల్ల శ్రీనివాస్ రెడ్డి, ఆరెపల్లి సురేష్, రజినీకాంత్, ఘనపూర్ భాను,పాల్గొన్నారు.

## బైకు ఢీకొని రైతు మృతి



తెలంగాణ పత్రిక/ కొల్చారం: మోటార్ సైకిల్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాల పాలైన రైతు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన గురువారం కొల్చారం మండలం రంగంపేటలో జరిగింది కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్, మృతుని కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రంగంపేట గ్రామానికి చెందిన ఓరెడి ఎల్లయ్య (55) బుధవారం రాత్రి రంగంపేట మాధురి ఫామ్ సమీపంలోని తన వ్యవసాయ పొలం పశువులకు మేత కోసుకొని రోడ్డు పక్కన నిలిపిన తన టీవీఎస్ ఎక్సెల్ వద్దకు వస్తుండగా వెనక నుండి వచ్చిన మోటార్ సైకిల్ ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిక తరలించారు. చికిత్స పొందుతూ ఎల్లయ్య గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయానికి రూ.51వేల విరాళం



నంగునూరు, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పెద్ద తాళ్లల్లో నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి ప్రముఖ వ్యాపారవేత్త దాసరి లింగమూర్తి(దాసు) రూ.51 వేల విరాళం అందజేశారు. ఈ మేరకు దేవాలయ రూ.51 వేలను ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కోల రాజు, తాళ్లపల్లి వీరయ్య గౌడ్, కోల సతీష్,గోనేపల్లి శివ గౌడ్, కోల యాదగిరి గౌడ్ లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయానికి తమ గ్రామానికి చెందిన వ్యాపారవేత్త దాసరి లింగమూర్తి(దాసు) తన వంతుగా సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు.

## ఘనంగా న్యాల్కల్ మండల మాజి జడ్పిటిసి స్వప్న భాస్కర్ జన్మదిన వేడుకలు

జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక)న్యాల్కల్ మండల మాజి జడ్పిటిసి స్వప్న భాస్కర్ జన్మదిన సందర్భంగా ఈరోజు ఎమ్మెల్యే క్యాంపున్యాల్కల్ మండల మాజి జడ్పిటిసి స్వప్న భాస్కర్ జన్మదిన కార్యాలయంలో కేక్ కటింగ్ నిర్వహించి జన్మదిన శుభాకంక్షలు తెలిపిన శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం పాక్స్ చైర్మన్ మచ్చేందర్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్ మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్ మొహిద్దీన్ మాజి కౌన్సిలర్ అబ్దుల్లా ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్ మాజి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్ మాజి సర్పంచ్ శేఖర్ రెడ్డియువ నాయకులు మిథున్ రాజ్ నాయకులు గణేష్ చంద్రయ్య,దీపక్ తదితరులు



# తెలంగాణ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

## - తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు బైరాగి మోహన్-

## జర్నలిస్టుల సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 10, (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు పలు సమస్యలతో సతమతం అవుతున్నారని, ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి, జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు బైరాగి మోహన్ అన్నారు. గురువారం సిద్ధిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ పట్టణంలో గల అంబేద్కర్ చౌరస్తాలో, దుబ్బాక నియోజకవర్గంలోని రాయపోలు మండల కేంద్రంలో తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు వార్తలు రాసి ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులతో పాటు, ఉద్యమ వార్తలు రాసిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటో, వీడియో, డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలిపిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు, జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. జర్నలిస్టుల భవిష్యత్ కార్యాచరణ ఈ సమ్మేళనంలో రూపొందించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమానికి



ఫోటో, వీడియో, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయం చేయాలని కోరారు. ఏప్రిల్ 13 వ తేదీన సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమ్మేళనం కార్యక్రమానికి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, జర్నలిస్ట్ నాయకులు ఆనంద్ రావు, చంద్రకాంత్ రెడ్డి, ప్రవీణ్, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, జర్నలిస్టులు మహమ్మద్ గౌస్, మన్నే గణేష్, కొంగరి శ్రీనివాస్, ఉషనగళ్ళ నర్సింలు, ఇంద్రకరణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు -డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్

జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక ) జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రచోత్సవ సభకు సంబంధించిన గొడ పత్రిక ను బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 27న ఎల్కతుర్తి బిఆర్ఎస్ రచోత్సవ సభకు జహీరాబాద్ నియోజకవర్గం నుండి సుమారు 5 వేలకు పైగా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తరలి వెళుతున్నారని అన్నారు తెలంగాణ ను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దేనని పదేళ్ల కేసీఆర్ పాలన దేశంలో నంబర్ వన్ గా మారిందని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని పాలించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు కాంగ్రెస్ పార్టీకి గెలిపించి పెద్ద తప్పు చేశామని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు ఎల్కతుర్తిలో జరుగనున్న రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజల భవిష్యత్ గురించి దిశా నిర్దేశం చేయనున్నారని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ మాజి



జడ్పీటీసీ స్వప్న భాస్కర్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం పాక్స్ చైర్మన్ మచ్చేందర్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్ మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్ మొహిద్దీన్ మాజి కౌన్సిలర్ అబ్దుల్లా ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్ మాజి ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్ మాజి సర్పంచ్ శేఖర్ రెడ్డి యువ నాయకులు మిథున్ రాజ్ నాయకులు గణేష్ చంద్రయ్య దీపక్ తదితరులు పాల్గొన్నారు

# ఎక్సైజ్ సిఐ కార్ డ్రైవర్ ఓవరాక్షన్

తెలంగాణ పత్రిక/కొల్చారం/మెదక్ ఎక్సైజ్ సీఐ కారు డ్రైవర్ వార్త కవరేజ్ కి వెళ్ళిన విలేకరులపై ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు ఎదుటే విలేకరుల ఫోన్ గుంజుకొని జులుం చేసిన ఘటన గురువారంహౌ మెదక్ జిల్లాలోనిహౌహౌ కొల్చారం మండలం రంగంపేట లో జరిగింది. గురువారం రంగంపేట వైన్స్ లో తనిఖీకిహౌ మెదక్ ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు ఎస్సై ఆధ్వర్యంలో సిబ్బంది రంగంపేట వైన్స్ దుకాణానికి వచ్చారు. అధికారులు తనిఖీ చేస్తున్నారు ఫోటోలు తీయడానికి స్థానిక విలేకరులు వెళ్ళగా ఎక్సైజ్ సిఐ అద్దెకారు డ్రైవర్ విలేకరుల వద్ద ఫోన్ లాక్కున్నాడు. విషయం తెలిసిన స్థానిక విలేకరులందరూ వైన్స్ వద్దకు చేరుకొని ఎక్సైజ్ అధికారులను నిలదీయడంతో ఎక్సైజ్ అధికారులు అక్కడి నుండి గతంలో కూడా గతంలో కూడా ఈ కారు డ్రైవర్ పై కూడా పలు ఆరోపణలు ఉన్నాయి. కారు డ్రైవర్ ను మధ్యవర్తిగా ఉంచుకొనిహౌ గత కొన్ని సంవత్సరాలుగా మెదక్ ఎక్సైజ్ కార్యాలయ సిబ్బంది వైన్స్ దుకాణాల యజమానుల వద్ద నుండి, కల్లు దుకాణాల యజమానుల నుండి మామూలు వసూలు చేస్తున్నట్లు గతంలో అనేకమార్లు ఆరోపణలు వచ్చాయి. గురువారం ఎక్సైజ్ అధికారుల రంగంపేట



వైన్స్ లో తనిఖీ చేస్తుండగా ప్రైవేటు వ్యక్తి అయిన డ్రైవర్ సైతం అధికారులతో కలిసి వైన్స్ గోదాంలోకి వెళ్లి తనిఖీ చేయడం గతంలోని ఆరోపణలకు బలం చేకూర్చింది. ఎక్సైజ్ అధికారుల దాడులకు సంబంధించి కల్లు దుకాణాల యజమానులకు, బెల్టు దుకాణాల నిర్వాహకులకు ముందస్తు సమాచారం ఇస్తూ దుకాణాల నిర్వహకులకు , ఎక్సైజ్ అధికారులకు మధ్యవర్తిగా వ్యవహరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

## మంగంపేట లో ఘనంగా

# సాగిన సీతరాములా రతయాత్ర

### సీతారాముల రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ వైస్ ఎంపీపీ గంగు రమేష్

పటాన్చెరు ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక ):సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మంగంపేట గ్రామంలో అంగరంగ వైభవంగా జరుపుకుంటున్న సీతారాముల రథోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ వైస్ ఎంపీపీ గంగు రమేష్ గార్లు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలందరూ ఏకమై కన్నుల పండుగ ఏర్పాటు చేసిన రథోత్సవ కార్యక్రమం అభినందనీయమని మాజీ ఎంపీపీ తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్.వైస్ ఎంపీపీ గంగు రమేష్ గార్లకు ఘనంగా సన్మానించడం జరిగింది.ఆ సీతారాముల కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని రాబోయే రోజుల్లో మరింత ఉన్నత పదవిలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వార్డు సభ్యులు నాయకులు యువకులు మంగంపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## వేసవికాలంలో దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు



హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక)వేసవికాలంలో బాటసారుల, ప్రయాణదారుల దాహార్తిని తీర్చేందుకు జలదానం అనే కార్యక్రమాన్ని జన వికాస ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని కేబీ కాలనీలో గడిపే స్వామి జ్ఞాపకార్థం కూతురు కొండ్ర రమాదేవి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు బాలవికాస కోఆర్డినేటర్లు జ్యోతి, నిర్మల, శ్రీమతి తెలిపారు. జన వికాస ఆధ్వర్యంలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ బాల థెరీసా జింగ్ రాస్ ఆధ్వర్యంలో జలదానం అనే కార్యక్రమాన్ని వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు జన వికాస సంస్థకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేబీ కాలనీ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం. ధనలక్ష్మి, బాలవికాస సభ్యులు జి.కనకవ్వ, జి. స్వప్న, కే. సుజాత,బి.లావణ్య, భాగ్య, కాలనీవాసులు కొండ్ర రమాదేవి, సుజాత, లక్ష్మి, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పథకాలతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి..!



హుస్నాబాద్ ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు బడుగు బలహీన వర్గాలకు అనుకూలంగా ఉన్నాయని వాటిని ప్రజలంతా ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీతో కలిసి నడవడానికి ప్రజలంతా సంసిద్ధంగా ఉన్నారని హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య అన్నారు హుస్నాబాద్ పట్టణంలో నాలుగవ వార్డులో జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న పథకాల గురించి విస్తృతంగా ప్రచారం నిర్వహించి వారికి అవగాహన కల్పించారు రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని అదేవిధంగా పథకాలు చాలా బాగున్నాయని బలహీన వర్గాల ప్రజలు అంటున్నారని వారన్నారు రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ఎంతో బాగుందని దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పోషణ ఆరోగ్య తనిఖీలు పరిశుభ్రతపై అవగాహన




చిన్నశంకరంపేట, ఏప్రిల్ 11, (తెలంగాణ పత్రిక):పోషణ ఆరోగ్య తనిఖీలు పరిశుభ్రతపై మంగళవారం సూపర్వైజర్ అంజమ్మ అవగాహన కలిగించారు.చిన్నశంకరంపేట మండలం బాగిర్తి పల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గర్భిణులను బరువులు ,ఎత్తులు చూచి వారి భోజన స్థాయి గురించి గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన అటువంటి, పోషకాహారం ,ఆరోగ్య తనిఖీలు ,పరిశుభ్రతలపై సూపర్వైజర్ అంజమ్మ అవగాహన కల్పించారు. అతి తక్కువ బరువు ఉన్న పిల్లలను, బరువు ఎత్తి చూసి వారి పనులకు పెరుగుదలపై, అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజమ్మ, అంగన్వాడీ టీచర్స్ పద్మ, ఇంద్ర, ఆయా లు అంజమ్మ అంగన్వాడీ టీచర్స్ వరలక్ష్మి, ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వెదర్ ఆటోమేటిక్ స్టేషన్‌ల పరిశీలన




చిన్నశంకరంపేట, ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక ) మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సముదాయంలో ఉన్న వెదర్ ఆటోమేటిక్ మ్యానువల్హౌరెయిన్ గేజ్‌లనుహౌజిల్లా అధికారి బద్రీనాథ్ గురువారం హౌపరిశీలించారు. జిల్లాలో 21 మ్యానువల్ రెయిన్ గేజ్‌లను 36 ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లను తనిఖీ చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అబ్దుల్, మెదక్ డివిజనల్ డిప్యూటీ గణాంక అధికారి రవి, ఏఎస్ఓ ఎలియా పాల్గొన్నారు.

## మంత్రి దామోదర్ రాజనర్సింహ కలిసిన కాంగ్రెస్ పార్టీ చైర్మన్ గ్రామపాటి అధ్యక్షులు



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10 జోగిపేట్ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ను కలిసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసప్ప ధర్మాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

## రేణుక ఎల్లమ్మ దేవాలయానికి రూ.10 వేల చందా

నంగునూరు ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన నంగునూరులో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మాణానికి రాంపూర్ మాజీ సర్పంచ్ అనగోని లక్ష్మి కుమారుడు అనగోని పరశు రాములు గౌడ్ రూ.10వేల విరాళం అందజేశారు. ఈ మేరకు గురువారం విరాళం డబ్బులను గౌడ సంఘం సభ్యులు జాగీరు ఎల్లా గౌడ్, బూరుగు నరసింహులు గౌడ్, అరే శ్రీనివాస గౌడ్ తదితరులకు గురువారం అందజేశారు.



## అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం





హుస్నాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక)గిరిజన సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్ వెళ్తున్నారని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బోడ మోహన్ నాయక్,భీమా సాహెబ్ లను గురువారం తెల్లవారుజామున పోలీసలు గృహ నిర్బంధం చేశారు. ఈ ప్రభుత్వ చర్యను ప్రజాస్వామ్యవాదులు ఖండించంచాలనిఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీమా సాహెబ్ మాట్లాడుతూ గిరిజన సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకులను ఇలా అక్రమంగా అర్ధరాత్రిలు అరెస్టు చేయడం దుర్మార్గమని ఖండించారు ప్రభుత్వం ప్రజా ఉద్యమాలను అణచివేయకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అప్పుడే ప్రభుత్వానికి ప్రజలలో విశ్వాసం పెరుగుతుందని అన్నారు

### రేషన్ కార్డుదారులు సన్న బియ్యం తీసుకున్న తర్వాత

# వారికి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలి

**- వనపర్తి జిల్లా కేంద్రంలోని బండార్ నగర్ లో ఉన్న 19వ నెంబర్ రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ - రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీపై డీలర్ తో కలెక్టర్ ఆరా- పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశం- పకడ్బందీగా పేదలకు సన్న బియ్యం ఇవ్వాలి- ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి- నల్లచెరువు ట్యాంక్ బాండ్ సందర్శన- నల్ల చెరువు ట్యాంకుబండ్ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలి- చెరువు కట్టపై ఏర్పాటు చేయనున్న వాకింగ్ ట్రాక్ పై మొక్కలు రెండు మూడు రోజుల్లో నాటాలి**

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి:వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 తెలంగాణ పత్రిక: రేషన్ దుకాణాల్లో తప్పనిసరిగా బియ్యం నిల్వకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించడమే కాకుండా, రేషన్ కార్డుదారులు సన్న బియ్యం తీసుకున్న తర్వాత వారికి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ వనపర్తి జిల్లా కేంద్రంలోని బండార్ నగర్ లో ఉన్న 19వ నెంబర్ రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా సందర్శించారు. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీపై డీలర్ తో ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ దుకాణాల్లో తప్పనిసరిగా బియ్యం నిల్వకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించడమే కాకుండా, రేషన్ కార్డుదారులు సన్న బియ్యం తీసుకున్న తర్వాత వారికి తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని సూచించారు. పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతోనే, ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని, కాబట్టి పకడ్బందీగా పేదలకు సన్న బియ్యం ఇవ్వాలని చెప్పారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇకనుంచి ప్రతి నెల తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. నల్ల చెరువు ట్యాంకుబండ్ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. చెరువు కట్టపై ఏర్పాటు చేయనున్న వాకింగ్ ట్రాక్ పై మొక్కలు రెండు మూడు రోజుల్లో నాటాలని సూచించారు. అదేవిధంగా కొత్తగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ దగ్గర సీసీ కెమెరాలు అమర్చాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఓపెన్ జిమ్ మీదుగా వెళ్ళిన విద్యుత్తు లైను పక్కకు అమర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలకి ఇబ్బంది లేకుండా చుట్టూ ఫెన్సింగ్ తో పాటు, విద్యుత్ స్తంభాలకు లైట్లు కూడా ఏర్పాటు చేయాలని చెప్పారు. జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలో ఉన్న షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహాలను కలెక్టర్ సందర్శించారు. పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. అక్కడే ఉన్న ప్రిమెట్రిక్ హాస్టల్ ను కూడా సందర్శించి భవనంలో విద్యార్థుల వసతి సామర్థ్యంపై ఆరా తీశారు. అదే ప్రాంగణంలో నూతన భవన నిర్మాణానికి సంబంధించి పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని పంచాయతీ రాజ్ డిఈకి సూచించారు. అనంతరం కేటీఆర్ నగర్ లో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి మరమ్మతులు



చేయడానికి అవకాశం ఉందా అనే విషయంపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా, బసవన్న గడ్డలో ఉన్న బీసీ బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. అక్కడ విద్యార్థులకు వసతి విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కాశీ విశ్వనాథ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మహారాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్న

# కొత్తకోట పోలీసులు వనపర్తి డి ఎస్పీ

## - బంగారు దుకాణంలో 6తులాల బంగారం దొంగతనం



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 తెలంగాణ పత్రిక: బంగారు కొనుగోలు చేయాలని దుకాణానికి వచ్చి బంగారు బిస్కెట్ దొంగతనానికి పాల్పడిన సంఘటన వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలో చోటుచేసుకున్నదికేసు వివరములు: ఫిర్యాది దారునికి కొత్తకోట టౌన్ లో శ్రీ శివహనుమాన్ అనే జ్వెలేరి షాప్ కలదు. తేదీ:03.04.2025 నాడు ఉదయం అందజ 10:00 గంటల సమయంలో పిర్యాది ఇప్పటిలాగే తన జువెలరీ షాపు తెరిచి మహబూబ్ నగర్ లో పని ఉండగా తన గుమాస్తా అయిన మహేందర్ మరియు రవి లకు షాపు. చూసుకోమని బాధ్యతలు అప్పగించి వెళ్ళినాడు, పిర్యాది షాప్ నుండి వెళ్ళే సమయంలో గోల్డ్ బిస్కెట్ బరువు దాదాపు 60.159 గ్రాములు గలదానిని పిర్యాది కూర్చునే చోట కౌంటర్లో పెట్టి, లాంగ్ చైన్ పుస్తెలతాడు చేయడానకి వర్కర్ కి ఇవ్వమని చెప్పి వెళ్ళినాడు, సిర్యాది మహబూబ్ నగర్ లో ఉండగా పిర్యాది యొక్క గుమస్తా మచ్చేందర్ తనకు ఫోన్ చేసి కౌంటర్లో ఉన్న బంగారు బిస్కెట్ కనిపించడం లేదని చెప్పగా వెంటనే పిర్యాది షాప్ కి వచ్చి షాపులో ఉన్న సీసీ కెమెరాలు చూడగా ఉదయం దాదాపు 11:15 నిమిషాలకు ముగ్గురు ఆడవాళ్లు మరియు ముగ్గురు చిన్నపిల్లలతో కలిసి తన షాపు దగ్గరికి వచ్చి షాపులో గుమస్తాతో బేరమాడుతున్నట్లు నటించి అందులో నుండి ఒక అమ్మాయి వయసు దాదాపు 12.సంవత్సరాలు షాపు కౌంటర్లో నుండి గోల్డ్ బిస్కెట్ దొంగిలిం చినట్లుగా స్పష్టంగా కని పించినది, అట్టి దొంగలు కస్టమర్లు గా నటించి పిర్యాది షాప్ లో నుండి బంగారు బిస్కెట్ దొంగిలిం చుకొని పారిపోవడం జరిగింది. నేరస్తులను పట్టుకోవడానికి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్, వనపర్తి పర్యవేక్షణలో,వనపర్తి డి ఎస్పీ, వెంకటేశ్వర్ రావు, కొత్తకోట సీఐ, రాంబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, తేది 10.04.2025 నాడు నిందితులలో ఏడుగురిని అదుపులోకి తీసుకొని, ప్రశ్నించగా, నిందితులు తాము చేసిన నేరమును ఒప్పుకున్నారు. నేరం చేసిన తీరు: మొత్తం ఏడుగురు వ్యక్తులు అందులో ఇద్దరు మగ వారు, ఐదు మంది ఆడవారు, అందులో ఇద్దరు అందాజ 12 సంవత్సరాలు గల అమ్మాయిలు, ముందుగానే వేసుకున్న పథకం ప్రకారం తేదీ 02.04.2025 నాడు రాత్రి 10:30 గంటల కు కొత్తకోట పట్టణానికి వచ్చి, ఆర్ కె రెసిడెన్సీ అను పేరు గల లాడ్జి లో రూమ్ తీసుకొని బస చేసినారు. తిరిగి తేది 03.04.2025 నాడు ఉదయం పుట బంగారు షాపును చూసుకొని అందులో షాప్ కౌంటర్ లో యజమాని లేదని గమనించి షాపులోకి ఆడవారు అందరూ బంగారు కొనుగోలు చేయుచున్నట్లుగా నటించి బంగారు షాపులో ఉన్న వ్యక్తికి అడ్డంగా ముగ్గురు నిలబడి మాట్లాడుతూ ఉండగా అందులో మిగితా ఇద్దరు కలిసి ఒక కుర్చీ తీసుకొని దాని పై ఎక్కి కౌంటర్ టేబుల్ గ్లాస్ అర నుండి బంగారు బిస్కెట్ను షాపులో పనిచేస్తున్న వ్యక్తికి కనిపించకుండా దొంగిలించినారు. అక్కడి నుండి బయటకు వచ్చి ఆటోలో కొద్ది దూరం వెళ్లి పథకం ప్రకారం అప్పటికే అక్కడ వారి వెంట వచ్చిన మగవారు కారు ఆపుకొని, వీరికోసం ఎదురు చూస్తూ ఉండగా, అట్టికారు ఎక్కి కర్నూల్ వైపుకు పారిపోయినారు.

నేరస్తుల వివరాలు

1: నంద కిషోర్ పవార్ తండ్రి కిషోర్ పవార్, వయస్సు 30 సంవత్సరాలు, కులం పర్తి, వృత్తి: వ్యవసాయం, నివాసం: రాంగవన్ గ్రామం చన్నవంగి మండలం, జాల్నా జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం.

2: రోహిత్ మచ్చీంద్ర దుకాలే సియో మచ్చీంద్ర దుకాలే, తండ్రి మచ్చింద్ర దుకాలే, వయస్సు: 22 సంవత్సరాలు, కులం: వడ్డార్, ఓసీ: అగ్రిల్ రో పచోడ్ గ్రామం, పైఠాన్ మండలం, ఔరంగాబాద్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం.

3: ఆకాష్ అన్ కుష్ పాదుల్కర్ అలియాస్ అలియాస్ సీతాల్ భర్త సోలే అదుల్కర్ అజయ్ జ్యోతిరామ్ బేబ్ సేజ్ 22 సంవత్సరాలు, కులం కులం దిసాడి, డిగ్రాడ్ గ్రామం, దేవరత్ పోస్ట్, బీడ్ జిల్లా, మహారాష్ట్ర.

5: నిర్మల భాయి కాలే భర్త పండిత్ కాలే వయస్సు: 64 సంవత్సరాలు, కులం పార్ధ రంగవరం గ్రామం, చన్నవంగి మండలం మహారాష్ట్ర రాష్ట్రం

6, మైనర్ బాలిక వయస్సు : 13 సంవత్సరాల

7: మైనర్ బాలిక వయస్సు సుమారు 12 సంవత్సరాలు

నేరస్తుల నుండి స్వాదీనం

6 తులాల బంగారం. 1స్విఫ్ట్ డిజైర్ కారు

3- సెల్ ఫోన్లు స్వాధీనం.

కేసును చెడించి నేరస్తులను పట్టుకుని, వారి నుండి నగదును మరియు బంగారు వస్తువులను స్వాదీనం చేసుకోవటానికి సహకరించిన పోలీసు అధికారులు, సిబ్బందిని కొత్తకోట సీఐ, రాంబాబు, కొత్తకోట ఎస్సై, ఆనందు, సిసిఎస్ ఎస్సై, రామరాజు, కానిస్టేబుళ్లు, మురళి, యుగంధర్ గౌడ్, సత్యనారాయణ,మహిళ కానిస్టేబుల్, ప్రవళిక, డి ఎస్పీ అభినందించి నగదు రివార్డు అందజేశారు. కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, కొత్తకోట సీఐ, రాంబాబు,కొత్తకోట ఎస్సై, ఆనందు, సిసిఎస్ ఎస్సై, రామరాజు పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు సందర్బంగా పండ్ల పంపిణి కార్యక్రమం



చిన్నకోడూరు, ఏప్రిల్ 10,(తెలంగాణ పత్రిక):డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కోరిమి రాజు, బర్ల స్వామి, కల్లూరి నర్సింలు, జక్కుల నాగరాజు, నిమ్మల అజయ్ తది తరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల, కళాశాల ఇబ్రహీం నగర్లో "పోషణాపక్షం" కార్యక్రమం

చిన్నకోడూరు, ఏప్రిల్ 10, (తెలంగాణ పత్రిక):సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ ప్రాజెక్టు ఐసిడిఎస్ సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శారద పోషకాహారం పట్ల విద్యార్థినులకు అవగాహన కల్పించారు. పోషకాహారలోపంవల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందున విద్యార్థినిలు మంచి పోషక విలువలు ఉన్న చిరుధాన్యాలను తినాలని సూచించారు. రక్తహీనతకు గురికాకుండా పల్లిపట్టీలు అటుకులు బెల్లంతో చేసిన పదార్థాలను విద్యార్థినిలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రతపట్ల అవగాహన కల్పించారు. విద్యార్థినిలకు రక్తపరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శారద, సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ అమరావతి, పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్, ఉపాధ్యాయుల బృందం, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం జోత్స్న రాణి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాలుగు వేల ఎకరాలలో పంట నష్టం...

## - ప్రాథమిక అంచనాలతో జిల్లా కలెక్టర్ కు నివేదిక - టి రాధిక, సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి



నంగునూరు ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో గురువారం తెల్లవారుజామున కురిసిన వడగళ్ల వర్షాలకు 3,869 ఎకరాలలో వరి మొక్కజొన్న పంటలకు నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశామని సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి టి.రాధిక తెలిపారు. గురువారం ఏడీఏ పద్మ, మండల వ్యవసాయ అధికారి బి.గీతతో కలిసి మండలంలోని వివిధ గ్రామాలలో పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రాధిక మాట్లాడుతూ గ్రామాల వారిగా ప్రాథమిక పంట నష్ట అంచనా వివరాలు తెలియజేశారు తెలియజేశారు. ఖానాపూర్ లో 310 , మురదాబాద్ లో 235, వెంకటాపూర్లో 320, కోనాయిపల్లిలో 150 తిమ్మాయిపల్లిలో 102, పాలమాకులలో 1010, ముంద్రాయిలో 602, రాజ గోపాల పేటలో 520, నర్మెట్టలో 280, మైసంపల్లిలో 300, మగ్దుంపూర్ లో 50 ఎకరాలలో పంట నష్టం వాటిలిందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. మొత్తం మీద మండలంలోని 3,869 ఎకరాలలో పంట నష్టం అంచనా వేశామన్నారు. పాలమాకుల, నర్మెట, వెంకటాపూర్, అంక్షాపూర్ క్లస్టర్లలోని గ్రామాల్లో వడగండ్ల వానతో పంట నష్టం తీవ్రంగా ఉందని తెలిపారు. వడగండ్ల వానతో రైతులకు అనుకోని నష్టం వాటిలిందని, ఎవ్వరూ అధైర్య పడవద్దు అని తెలిపారు. పంట నష్టం ప్రాథమిక నివేదికను కలెక్టర్ కార్యాలయంలో అందజేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, ఏడిఏ పద్మ వివరించారు. రైతుల వారిగా, సర్వే నంబర్ల వారిగా పంట నష్టం అంచనాలు ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. శుక్రవారం నుంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత ప్రొఫార్మాలో రైతుల వారిగా సర్వేనెంబర్ వారిగా పంట నష్టం ఖచ్చిత అంచనాలను రూపొందిస్తామని తెలిపారు. అన్ని వివరాలను నమోదు చేసుకుంటామని తెలియజేశారు. క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉండడం జరుగుతుందని, ఇందుకు పంట నష్టపోయిన రైతులు ప్రతి ఒక్కరూ వివరాలను నమోదు చేయించుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పయ్యావుల లింగం, వ్యవసాయ విస్తరణ అధికారులు సాయి వర్మ, చొప్పరి శిరీష, పవన్, చైతన్య, ప్రేమ్ సాగర్, ప్రవల్లిక, కవిత, రమ్యశ్రీ పలువురు రైతులు పాల్గొన్నారు.



### "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్"

# పాదయాత్రలో పాల్గొన్న ఆవుల రాజిరెడ్డి ..

మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10. (తెలంగాణ పత్రిక) టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కొల్చారం మండలం సంగాయిపేట నుండి రంగంపేట వరకు నిర్వహించిన "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాజ్యాంగ పరిరక్షణపై తన దృఢ నిబద్ధతను మరోసారి వ్యక్తం చేశారు.ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అన్ని వర్గాలకు రక్షణ కల్పించే గొప్ప పాఠశాల అని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చైతన్యం పెంచేందుకు ప్రత్యేక చర్చా వేదికలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఇక యువత రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని, మినీ సదస్సులు, విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. మహిళలు, దళితులు, గిరిజనుల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.రాహుల్ గాంధీ చేపట్టిన "భారత్ జోడో యాత్ర" దేశవ్యాప్తంగా ఐక్యతకు నాంది పలికిందని, అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, గ్రంధాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" నినాదాలతో రాజ్యాంగ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు..

# గర్భిణీ బాలింతలకు పిల్లలకు పౌష్టికాహారం తప్పనిసరి

## - ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా

దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్10 (తెలంగాణ పత్రిక): పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు తప్పనిసరి పౌష్టికాహారం అందించాలని గురువారం దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండలం రామారంలో అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యవంతంగా ఉండాలంటే పౌష్టికాహారం అందించాలని పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు తప్పనిసరి పౌష్టికాహారం అందించాలని పోషణ్ పక్వాడ్ లో భాగంగా చేతుల పరిశుభ్రత, రక్తహీనత అంశాలపై అవగాహన కల్పించారు. చిన్నారుల కు ఆహారం, ఆట, పాటలు, ప్రేమతో విద్యనందించే అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్నారులు పాఠశాలలకు భయం లేకుండా వెళ్లడానికి చదవడం, రాయడం, జ్ఞాపకశక్తితో పాటు మెదడు అభివృద్ధి చెందాలంటే అంగన్వాడీ కేంద్రాల్లో విద్యతోపాటు బొమ్మలు వేయించడం, మాట్లాడించడం, ఆహారపు అలవాట్లలో భాగంగా చిరుధాన్యాలు,



ఆకుకూరలతో కూడిన ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పున్నమ్మ , సరస్వతి, ఆయా రేణుక, గర్భిణి, బాలింత మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు వెయ్యి రోజులపై అవగాహన కార్యక్రమం



గజ్వేల్ రూరల్, ఏప్రిల్ 10,(తెలంగాణ పత్రిక):పోషణ పాక్వాడ లో భాగంగా గజ్వేల్ మండల అహ్మదిపూర్ సెక్టార్ సిగాటం -2 అంగన్వాడి సెంటర్ లో గర్భిణీ స్త్రీలకు గురువారం మొదటి 1000 రోజుల పై, హ్యాండ్ వాష్ అవగాహన కార్యక్రమం, ఆర్బిఎస్కే కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ సరిత హాజరై, మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారము తీసుకోవాలని, తనకు పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాల వయసు వచ్చేవరకు ఉన్న సమయాన్ని మొదటి వెయ్యి రోజులుగా పిలుస్తారని అన్నారు. ఈ సమయంలో తీసుకోవలసిన వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారము గురించి వివరించారు. బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని ఆరు నెలలు వచ్చే వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ పి.కిరణ్ పాల్గొని మాట్లాడుతూ బిడ్డ జీవితం ఆరోగ్యంగా ఉండాలంటే మొదటి వెయ్యి రోజులు ఎంతో ముఖ్యమన్నారు. సెక్టార్ సూపర్వైజర్ భవానీ, ఆర్బిఎస్కే మెడికల్ ఆఫీసర్ తిరుపతి రెడ్డి, డాక్టర్ ఫాతిమా, భవానీ, అంగన్వాడీ టీచర్లు మంజులత, అంభమ్మ, ఆశవర్కర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా ఏర్పాట్లు..!

**- రైతులు స్వచ్ఛందంగా తమ భూములను సభా ప్రాంగణానికి కేటాయించారు. - రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా తరలి రానున్న బిఆర్ఎస్ కార్యకర్తలు. - ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**




హుస్నాబాద్ ఏప్రిల్ 10 తెలంగాణ పత్రిక ఈ నెల 27న హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ నున్న రజతోత్సవ మహాసభ ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను మామాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు హస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలోసతీష్ కుమార్ మాట్లాడుతూ గడిచిన 25 ఏండ్లల్లో తెలంగాణ ఆత్మగౌరవం, ప్రయోజనాల విషయంలో రాజీలేని పోరాటం చేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్, మన అధినేత కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే తెలంగాణకు ద్రోహం చేయడానికి పుట్టినటువంటి పార్టీ అన్నారు. తెలంగాణ విషయంలో మాత్రం గతంలో కొనసాగలేదని, 1958లో తెలంగాణను ఆంధ్రాతో కలిపే సమయంలో మా నీళ్లు, నిధులు, ఆత్మగౌరవం. కోల్పోతామని చెప్పినా వినలేదన్నారు. మన హక్కుల కోసం పోరాడే సమయంలో ఎన్నో ఆత్మహత్యలు, అవమానాలు పడినా, మన వనరులు దోపిడికి గురవుతున్నా కూడా కాంగ్రెస్ పార్టీ చలించలేదని ఆరోపించారు. తెలంగాణ ప్రజల బతుకులు చూసి, వనరుల దోపిడిలు చూసి చలించిన కేసీఆర్ 2001 టీఆర్ఎస్ ను స్థాపించి, పోరాటాల తర్వాత తెలంగాణ సాధించుకున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం వస్తే నీళ్లు, నిధులు, కరంటు రాదని, పాలన చేతకాదని అవహేళన చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. అటువంటి సమయంలో పాలన పగ్గాలు చేపట్టిన కేసీఆర్ రెండేళ్లలోనే దేశం మొత్తం మనవైపు చూసేలా చేసిన ఘనత కేసీఆర్ దని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కేసీఆర్ పాలన చేస్తే, ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా, అబద్ధాలు, మోసాలతో పాలన చేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు. కాంగ్రెస్ నేడు సంక్షేమాన్ని సంక్షోభంగా, అభివృద్ధిని అరాచకంగా చేసిందన్నారు. ఇటీవల శాసనమండలిలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను రాష్ట్రంలో 90లక్షల పేద మహిళలకు రూ. 2500 చొప్పున ఇవ్వలేదని, నేడు ప్రతి మహిళకు రూ.40వేలు ఈ ప్రభుత్వం బాకీ ఉన్నదని ప్రశ్నించినట్లు గుర్తు చేశారు. వందేళ్ల పరిపాలన అనుభవం ఉన్న పార్టీ మాదని చెప్పి నేడు తెల్లారి లేస్తే. చేతులు చాస్తుందని విమర్శించారు. పదండ్లే బీఆర్ఎస్ పాలనలో రూ.4.17లక్షల కోట్ల అప్పు చేస్తే, కాంగ్రెస్ కేవలం 16 మాసాల కాలంలో కోటి ఆరోపించారు. కేసీఆర్ చేసిన ప్రతి అప్పు సంపద సృష్టించడానికి ఖర్చు చేశారని, కరంటు సమస్య పరిష్కారం, తాగునీరు, కాళేశ్వరం ప్రా జిల్లాల ఏర్పాటు, యాదాద్రి, సెక్రెటరియేట్, రోడ్లు నిర్మించారని ఇలా చెప్పుకుంటే పోతే వందలాది అభివృద్ధి పనులు



చేశారన్నారు. కానీ పంపకాలకేనని మండిపడ్డారు.అనంతరం మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ నేడు తెలంగాణలో ఎక్కడా చూసినా గ్యారంటీల అమలేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారన్నారు. హెచ్సీయూ లాంటి పాలన వైఫల్యాలు కనపడుతున్నాయన్నారు. కేసీఆర్ ఏదైనా పథకం మొదలుపెడితే మదోమథనం చేసి ఆమలు అథపాతాళంలోకి నెట్టబడు తుందని, నాటి ఉద్యమ వాడి వేడిని మళ్ళీ చూపించి ఆ సెగను పాలకవర్గానికి తాకేలా చూడాలన్నారు. ఇది వరకే 10 నెల రానున్న 12 నెలలకు కూడా బడ్జెట్ ఆమోదం పొందిందన్నారు. వారికి ప్రజలు ఇచ్చిన సమయం 80నెలలని, ఇందులో 28 నెలలు తీసేస్తే మగిలింది 2 28నెలల కాలానికి వారు ఇచ్చిన హామీలు, కేటాయింపులు చూస్తే 40-50శాతం కూడా లేవని చెప్పారు. దీన్ని బట్టి నిట్టనిలువునా తెలంగాణ సమాజానికి కాంగ్రెస్ ఉద్దేశ్యమని మండిపడ్డారు.

# ఆదాయం తగ్గి.. ఆదరణ కరవై..

**- ఆర్థిక ఇబ్బందుల్లో ఆటో డ్రైవర్లు - ఆటోడ్రైవర్ల సంక్షేమాన్ని మరచిన ప్రభుత్వం -**
**అటకెక్కిన ఏడాదికి 12వేల ఎన్నికల హామీ ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని మరచిన ప్రభుత్వం**



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 10, (తెలంగాణ పత్రిక): మూడు చక్రాల బండికి ఆదాయం తగ్గింది. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో నేడు ఆటో డ్రైవర్ల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. పథకం అమలుకావడంతో ఆటో డ్రైవర్ల ఆదాయం క్రమంగా తగ్గింది. ఆటోలు నడుపుతూ కుటుంబాలను పోషించు కునే డ్రైవర్లు ఆర్థిక పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం లేని గ్రామాల్లో మాత్రమే కొంత మంది కొంత దూరం ప్రయాణాన్ని ఆటోల్లో మాత్రమే కొనసాగిస్తున్నారు.హొమహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో నేడు ఆటో డ్రైవర్ల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. పథకం అమలు కావడంతో ఆటో డ్రైవర్ల ఆదాయం క్రమంగా తగ్గింది. ఆటోలు నడుపుతూ కుటుంబాలను పోషించుకునే డ్రైవర్లు ఆర్థిక పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం లేని గ్రామాల్లో మాత్రమే కొంత మంది కొంత దూరం ప్రయాణాన్ని ఆటోల్లో మాత్రమే కొనసాగిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రస్తుత మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలలో ఎంతో మంది ఆటో కార్మికులు జిల్లా కేంద్రాలకు వచ్చి బ్రతుకుతెరువు కోసం ఆటోలను నడుపుకుంటారు. ఆటో జీవనమే ప్రధానాధారంగా కుటుంబాలు పోషించుకుంటూ వచ్చే ఆదాయంతో ఆటో ఫైనాన్స్ చెల్లిస్తున్నారు. ఆటో ట్రిప్పులు తగ్గి పోవడంతో ఆదాయం తగ్గి అవస్థలు పడుతున్నామని పలువురు ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆటో



డ్రైవర్ల కుటుంబాలను, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనిహొఆర్దికంగా ఆటో డ్రైవర్లను ఆదుకోవాలనిహొ ఆయా జిల్లాల ఆటో డ్రైవర్ యూనియన్హొఅధక్షులు కోరుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో గల మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల ఆటో డ్రైవర్లుకు సహకారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకొని సమస్యలు పరిష్క రించాలి. ఏళ్ల తరబడి ఆటో నడపడమే జీవనాధారంగా జీవిస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పొద్దంతా వేచి ఉన్నా ఆటో ఎక్కేవారు లేరు. ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం నెరవేర్చాలి.హొఆటో డ్రైవర్ల సామాజిక భద్రతకోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. ఎన్నికల హామీలో భాగంగా ఏడాదికి పన్నెండు వేల రూపాయల ఆర్థిక సాయం అందించి ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి.

# అన్నదాతలను ఆదుకోవాలి..

**- అకాల వర్షాలకు రైతులకు తీవ్ర నష్టం..- 20 వేల రూపాయలు నష్ట పరిహారం అందించాలి..- హరీష్ రావు సూచన మేరకు చిన్నకోడూరు మండలంలో పర్యటించి పంటలను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు**

చిన్నకోదూరు, ఏప్రిల్ 10, (తెలంగాణ పత్రిక):మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సూచన మేరకు చిన్నకోదూరు మండలంలో అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను చిన్నకోదూరు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం వ్యవసాయ అధికారులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అకాల వడగండ్ల వర్షానికి మండలంలో తీవ్ర నష్టం జరిగి రైతుల ఆరుగాల కష్టం వృధా అయ్యిందని, కోతకొచ్చిన పంట చేజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని జరిగిన నష్టానికి 20వేల రూపాయల నష్ట పరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ద్రుష్టికి తీసుకెళ్ళామని చెప్పారు. రైతులు ఆందోళన చేందోద్దని దైర్యంగా ఉండాలని హరీష్ రావు ప్రభుత్వంతో కొట్లాడి ఆర్థిక సహాయం అందించేల కృషి చేస్తారని వారు చెప్పారు. మండలంలో ఇబ్రహీంనగర్, చిన్నకోదూరు, మెట్ పల్లి, సెలంద్రీ, ఎల్లమ్మజాలు, ఎల్లాయపల్లి, చెల్కలపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో నష్ట పోయిన వరి, మొక్కజొన్న, మామిడి, దోస, మిర్చి పంటలను



పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ లు కనకరాజు, సదానందం, మాజీ వైస్ ఎంపీపీ పాపాయ్య, మాజీ సర్పంచ్ లు శంకర్, మహేందర్, నాయకులు కార్తీక్ వ్యవసాయ అధికారులు జయంత్, ఏఈఓలు ఉన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**- మను ధర్మశాస్త్ర పాలనను తీసుకురావాలని చూస్తున్న బిజెపి కుట్రలను తిప్పి కొట్టాలి. - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి - మండల కో ఆర్డినేటర్ అనంతుల శ్రీనివాస్**



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్10 (తెలంగాణ పత్రిక): అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని మండల కోఆర్డినేటర్ అనంతుల శ్రీను, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, మాజీ ఎంపీపీ గంధరి లత నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం దుబ్బాక నియోజకవర్గం తొగుట మండలం లింగాపూర్, ఎల్లారెడ్డి పేట, పెద్ద మాసన్ పల్లి, బండారుపల్లి వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ" గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బానిసత్వంలో మగ్గుతున్న భారతదేశానికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ప్రజలందరికీ సమానత్వం స్వేచ్ఛను, ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాశాడని, ప్రజల హక్కులను కాలరాసి రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్ర పాలన చెయ్యాలని ప్రయత్నం చేస్తున్న బీజేపీ కుట్రలనుతిప్పికొడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, నాయకత్వంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాజ్యాంగ పరిరక్షణకు పూనుకుంటారని మతోన్మాద శక్తుల కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. ప్రజల హక్కులకు, రక్షణ కల్పిస్తున్న రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. గాంధీజీ శాంతి, బాబాసాహెబ్ అంబేద్కర్ సమతా సూత్రాల తో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ అగ్రవర్ణాల పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. రాజ్యాంగ రక్షణకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీసుకువెళ్ళి రాజ్యాంగ పరిరక్షణకు నడుంకట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైపాల్ రెడ్డి, పగాలా కొండల్ రెడ్డి, కుంభం బాల్ రెడ్డి, బుర్ర నర్సింలు, మెట్టు స్వామి, ఎన్న%శీ% భూపాల్ రెడ్డి, గంట రవీందర్, నారాయణరెడ్డి, దేవునూరి పొచయ్య, పబ్బతి మల్లారెడ్డి, నర్సవ్వ, భూపాల్ రెడ్డి, రమేష్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల, కళాశాల ఇబ్రహీం నగర్లో "పోషణాపక్షం" కార్యక్రమం




చిన్నకోడూరు, ఏప్రిల్ 10, (తెలంగాణ పత్రిక):సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ ప్రాజెక్టు ఐసిడిఎస్ సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శారద పోషకాహారం పట్ల విద్యార్థినులకు అవగాహన కల్పించారు. పోషకాహారలోపంవల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందున విద్యార్థినిలు మంచి పోషక విలువలు ఉన్న చిరుధాన్యాలను తినాలని సూచించారు. రక్తహీనతకు గురికాకుండా పల్లిపట్టీలు అటుకులు బెల్లంతో చేసిన పదార్థాలను విద్యార్థినిలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రతపట్ల అవగాహన కల్పించారు. విద్యార్థినిలకు రక్తపరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శారద, సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ అమరావతి, పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్, ఉపాధ్యాయుల బృందం, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం జోత్స్న రాణి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూలే స్ఫూర్తితో ప్రజాపాలన మరింత ముందుకు పోతుంది

**- కుల వ్యవస్థకు వ్యతిరేకంగా సమసమాజం నిర్మించిన బహుజన తత్వవేత్త పూలే- నేడు పూలే 198 జయంతి వేడుకలు : మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 10 ( తెలంగాణ పత్రిక) కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే నేడు198 వ జయంతి సందర్భంగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు దేశానికి జ్యోతిబాపులే అందించిన సేవలను ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్మరించుకున్నారు.గురువారం పత్రిక ప్రకటన విడుదల చేస్తూ మంత్రి మాట్లాడుతూ వర్ణవివక్షను రూపుమాపడం కోసం దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం ,మహాత్మా జ్యోతిరావు పూలే ఆచరించిన కార్యచరణ మహోన్నతమైందని తెలిపారు. భారతదేశంలో అట్టడుగు వర్గాల పై జరుగుతున్న దాష్టికాలపై పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే. తన జీవితాన్ని భార్య సావిత్రిబాయి సహకారంతో పోరాటం ప్రతిఘటన సంస్కరణకు అంకితం చేసిన మహోన్నతుడాయన.కుల లింగ వివక్షతకు తావు లేకుండా విద్యా సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయని పూలే ఆలోచన విధానాన్ని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం జ్యోతి బాపులే ను స్మరించుకుంటూ ప్రగతి భవన్ కు మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ గా నామకరణం చేసుకున్నామని గుర్తు చేశారు. జ్యోతిబాపూలే విద్యా కు ఇచ్చిన ప్రధాన్యత తో వెనబడిన తరగతుల గురుకులాలకు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాలుగా



ముందుకు వెళ్తున్నాయి. తెలంగాణలో సామాజిక న్యాయం కోసం దేశానికే దిక్సూచిగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసుకున్నామని వెల్లడించారు. బీసీలకు 42% రాజకీయ విద్య ఉద్యోగాలు రిజర్వేషన్లు పెంచడానికి చట్టం చేసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోతూ సామాజిక న్యాయం ఆర్థిక అభివృద్ధి తదితర అంశాలతో ముందుకు పోతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్ల పంపిణీ



చిన్నకోడూరు, ఏప్రిల్ 10, (తెలంగాణ పత్రిక):చిన్నకోడూరు మండలంలోని అల్లిపూర్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సితారాములు అధ్యక్షతన గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్ పర్సన్ అక్కి అనిత సంతోష్ కుమార్ దంపతులు విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్కి అనిత సంతోష్ కుమార్ మాట్లాడుతూ శుక్రవారం నుంచి విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున వారికి వీటిని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం చేయడానికి ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువ అవుతున్నదని, తల్లిదండ్రులు ప్రైవేట్ రంగం వైపు చూడకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చదివించాలని సూచించారు. ప్రైవేట్ స్కూల్లో చదువుతే పిల్లలు తల్లిదండ్రుల ప్రేమలకు దూరం అవుతారని, ఇప్పటి నుండే పిల్లల మెదడుపై భారం పడుతుందని, అలాగే తల్లిదండ్రులపై ఫీజు భారం కూడా పడుతుంది అని గుర్తు చేశారు. మేము చదువుకున్నప్పుడు మా బాల్యంలో ఇలాంటి సదుపాయాలు లేకుండేవని, ఇప్పుడు ప్రైవేటు పాఠశాలలను మించిన సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలలో దొరుకుతున్నాయని అన్నారు. కాబట్టి తల్లిదండ్రులు ఇప్పుడు వచ్చే విద్యా సంవత్సరానికి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ అడ్మిషన్లు చేయించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులు చాలా అనుభవంతో విద్యను నేర్పుతారని, వాళ్లు అన్ని రకాల పరీక్షలు శిక్షణ పొంది, పిల్లలకు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఇక ముందు నా అవసరం ఏమున్నా మీరు పాఠశాల తరఫున నాకు చెప్పగలరని, నాకు సాధ్యమైనంత వరకు నేను పాఠశాలకు సహకరిస్తానని అక్కి సంతోష్ అనిత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం చైర్ పర్సన్ మహంకాళి అర్చన, కుంబాల చంద్రశేఖర్, జంగపల్లి శ్రీను, గోవిందారం బాలయ్య, జంగపల్లి దేవయ్య, మోట్ల పవన్, బోయ తిరుపతి, శ్రీనివాస్, రవి, నాగరాజు, శంకర్ విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పథకాలతోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి..!

## కాంగ్రెస్ పార్టీతో కలిసి నడవడానికి ప్రజలంతా సిద్ధమయ్యారు..!

### -ప్రభుత్వ పథకాలు చాలా బాగున్నాయి-జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య

హుస్నాబాద్ ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు బడుగు బలహీన వర్గాలకు అనుకూలంగా ఉన్నాయని వాటిని ప్రజలంతా ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీతో కలిసి నడవడానికి ప్రజలంతా సంసిద్ధంగా ఉన్నారని హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య అన్నారు హుస్నాబాద్ పట్టణంలో నాలుగవ వార్డులో జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న పథకాల గురించి విస్తృతంగా ప్రచారం నిర్వహించి వారికి అవగాహన కల్పించారు రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని అదేవిధంగా పథకాలు చాలా బాగున్నాయని బలహీన వర్గాల ప్రజలు అంటున్నారని వారన్నారు రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ఎంతో బాగుందని దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టి



కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కౌడిపల్లిలో విద్యుత్ దీపాలు మరమ్మతు చేయాలని ఎంపీడీవోకి విజ్ఞప్తి చేసిన కాంగ్రెస్ యువ నాయకుడు శ్రీనివాస్ గుప్తా



నర్సాపూర్ ప్రతినిధి ఏప్రిల్:10( తెలంగాణ దినపత్రిక ) కౌడిపల్లి మండల కేంద్రంలోని మెదక్– హైద్రాబాద్ ప్రధాన రహదారి ( నేషనల్ హైవేపై) ఉన్నా విద్యుత్ దీపాలు గత నాలుగు నెలలుగా వెలుగుతూ లేనందున ఈ సమస్యను పరిష్కరించగలరని కోరుతు వినతి. పత్రం కౌడిపల్లీ ఎంపిడిఓ కు అంద చేశారు. కౌడిపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పై ఏర్పాటు చేసిన (స్ట్రీట్ లైట్స్) గత నాలుగు నెలలుగా వెలగడంలేదు. ఇట్టి విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకపోయిన ఏ అధికారి స్పందించడం లేదు. రాత్రి సమయంలో రోడ్డుపై చికటి కమ్ముకొని ప్రమాణాలు ఇబ్బంది జరుగుతున్నాయి. చీకటి మేయంతో స్థాని ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బంది. అసౌకర్యా సమస్యలు ఎదుర్కొంటున్నారు.మండల ప్రజల సమస్యను పట్టించుకొక నిర్లక్ష్యం వహిస్తే పెద్ద ఎత్తున ఆంధోళన, ధర్నా కార్యక్రమాలు చేపడుతామని, కాంగ్రెస్ యువ నాయకుడు శ్రీనివాస్ గుప్తా, ముకేశ్,జాకీ, శ్రీదర్,తెలియజేశరు.

# పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ లో మెగా జాబ్‌మేళా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,10 (తెలంగాణ పత్రిక): ఈనెల 26వ తేదీన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో జరిగే మెగా జాబ్ మేళా నిర్వహణకి సంబంధించిన ఏర్పాట్లను గురువారం సింగరేణి, పోలీస్, ఎలక్ట్రిసిటీ, మున్సిపల్ ఇతర శాఖల అధికారులతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. జాబ్ మేళా కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సుమారు పది వేల నుండి పదిహేను వేల మంది నిరుద్యోగ అభ్యర్థులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. టాస్క్ ప్రతినిధులను సమన్వయం చేసుకుని స్టాల్స్, రిజిస్ట్రేషన్ సెంటర్స్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. జాబ్ మేళాకు వచ్చే యువతీ, యువకులు ఇంటర్వ్యూలో పాల్గొనేలా సరిగా గైడ్ చేసేలా వాలంటీర్లను నియమించాలని సింగరేణి జీఎం ను కోరారు. దూర ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థులకు



రవాణా సదుపాయం, ఎండను దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు, మజ్జిగ పాకెట్స్, భోజన వసతి అందుబాటులో ఉండేలా చూసుకో వాలన్నారు. అదేవిధంగా, అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయం చేసుకుని జాబ్ మేళాను సక్సెస్ చేయాలని ఎమ్మెల్యే అన్నారు.

# స్వరాష్ట్రాన్ని సాధించి దేశంలో నెంబర్ 1గా నిలిపాం

### -అభివృద్ధి అంటేనే తెలంగాణ రాష్ట్రం అనే స్థాయిలో ప్రగతి సాధించాం -కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన జనాలు కేసీఆర్ పాలనను మరువ లేకపోతున్నారు. - సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,10 (తెలంగాణ పత్రిక) తెలంగాణ ప్రజల కలను నెరవేర్చడంతో పాటు రాష్ట్ర అభివృద్ధిని కనులారా చూపించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కిందని, స్వరాష్ట్రాన్ని సాధించి దేశంలోనే నెంబర్ 1 అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దింది బీఆర్ఎస్ పాలనని సర్పంచుల ఫోరం మాజీ మండల



అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి అన్నారు. గురువారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రజలు గర్వపడేలా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, ప్రజల మన్ననలను పొందిన ప్రభుత్వం బీఆర్ఎస్ అని గుర్తు చేశారు. రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్లు, ఆసరా పెన్షన్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు కేసీఆర్ అండగా నిలిచారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నేటికీ కేసీఆర్ పాలనను ప్రజలు మర్చిపోలేక పోతున్నా రని, మరో మారు కేసీఆర్ నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు

# అకాల వర్షం తో నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### బానోత్,వెంకన్న ఐ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షులు.

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ములుగు జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బానోతు వెంకన్న మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు, రైతులు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం కురవడం వల్ల ఎకరానికి 40 వేల వరకు నష్టపోయారని వాపోయారు దీంతోపాటు మామిడి, మిర్చి బొప్పాయి అరటి రైతులు ఎక్కువగా నష్టపోయారని అన్నారు జిల్లా వ్యాప్తంగా 9100 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు నివేదిక ఇచ్చారని, పంటను బట్టి నష్టపరిహారం అందే విధంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు ఈదురుగాలి వర్షానికి దెబ్బతిన్న రేకుల ఇండ్లకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం



అమ్ముకోవడానికి వచ్చే రైతులకు అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు అకాల వర్షం కురిస్తే పంటను కాపాడుకోవడానికి టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, భూక్య, సునీల్ ఉపాధ్యక్షులు. కంచర్ల రాజు ఆర్గనైజర్ సెక్రెటరీ సంజీవ, సహాయ కార్యదర్శి నందు కో కన్వీనర్ రుద్రబోయిన మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి గింజలు కొనుగోలు చేస్తాం

### మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 10:రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసే విధంగా గురువారం సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, సబ్ కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులతో మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ సమావేశం నిర్వహించారు.అసోసియేషన్ అధ్యక్షుడు గౌరీ శంకర్ మాట్లాడుతూ రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తీసుకువచ్చి ప్రభుత్వం సాధారణ ధాన్యం రకానికి ప్రకటించిన మద్దతు ధర 2300/–రూపాయలు, గ్రేడ్ “ఏ” రకానికి క్వింటాలుకు 2,320/– రూపాయలతో నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు.ఇప్పటికే 90% దాన్యం కొనుగోలు చేశాము.హెచ్ఎంటి ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం ప్రయాణికులకు బాటసారులకు లాండ్ ఆర్డర్ ఇబ్బంది కలగకుండా

రైతులు ట్రాక్టర్ డ్రైవర్లకు సహకరించాలి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డిఎస్పి కె.రాజశేఖర్ రాజు, ఎమ్మార్వో హరిబాబు,మిల్లర్లు గుడిపాటి శ్రీనివాస్,కుశలయ్య మిర్యాలగూడ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోసం బిజెపి అవలంబిస్తున్న రాజ్యాంగ,ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

### - జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ మండల కో ఆర్డినేటర్ జూకంటి రాజా గౌడ్

నార్సింగి ఏప్రిల్ 10 తెలంగాణ పత్రిక :భారత రాజ్యాంగాన్ని విస్మరిస్తూ, మహాత్మా గాంధీ త్యాగాలను మరిపింపజేస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ కడతామని జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ మండల కో ఆర్డినేటర్ జూకంటి రాజా గౌడ్ అన్నారు. మండల వ్యాప్తంగా నిర్వహించే జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్యక్రమ కో ఆర్డినేటర్ రాజాగౌడ్ పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజాగౌడ్ కు ఈ సందర్భంగా పార్టీ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కో ఆర్డినేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఒకే కుటుంబంలా కలిసిమెలిసి ఉంటూ, పార్టీ అధిష్ఠానం ఇచ్చిన పిలుపును తూచా తప్పకుండా పాటిస్తూ, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ ముఖ్య ఉద్దేశమైన రాజ్యాంగ పరిరక్షణ కోసం బిజెపి అవలంబిస్తున్న రాజ్యాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజా పాలనను అందిస్తున్నా ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలతో ప్రజలలో పార్టీ చేరలేక పోతుందని అన్నారు. వారి చర్యలను తిప్పికొట్టడానికి మన ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను



ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవులు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి, టెలికాం బోర్డు మాజీ సభ్యుడు అంచనూరి రాజేష్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, మండల ఫిషర్మెన్ అధ్యక్షుడు సుధాకర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎంఎస్ఎస్ఓ నాయకుడు రుక్కుద్దిన్, జహీర్, రవీందర్ , ప్రభాకర్, సాదఖ్, బాఖర్, బాబా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

### -రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం -సన్న రకానికి వడ్లకు 500/- రూపాయల బోనస్ - రైతులు పండించిన చివరి గింజవరకు కొనుగోలు చేస్తాం -వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల



పాలకుర్తి,ఏప్రిల్10(తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండలం లోని మల్లంపల్లి, బిక్య నాయక్ తండ, కొండాపురం, పెద్దతండ(కె), పెద్దతండ( బి), బొమ్మెర, అయ్యంగార్ పల్లి, కోతులబాద, దుబ్బ తండా, తీగరం, మంచుపుల గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజులా నాయక్, వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి,పాలకుర్తి బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులుగిరగాని కుమార్ స్వామి.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మాట్లాడుతూ...రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కృషి చేస్తుంది.ధాన్యం కొనుగోలుల్లో అవకతవకలు లేకుండా చూడాలని,రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని, దళారులను నమ్మి మోసపోదని హితువు పలికారు, వాతావరణంలో వస్తున్న మార్పుల - దృష్ట్యా, అధికారులు త్వరగా ధాన్యా కొనుగోలను పూర్తి చేయాలని సూచించారు.రైతులకు ధాన్యా కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# అకాల వర్షం కారణంగా నష్టపోయిన పంటలను పరిశీలించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

### నష్టపోయిన ప్రతి రైతు ఎకరాకు 25వేల రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన డిమాండ్

నర్సంపేట ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక) ఈదురుగాలులతో కూడిన అకాల వర్షానికి పంటచేళ్ళు నేలమట్టం. పరిశీలించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...వరంగల్ జిల్లా పాకాల ఆయకట్టు రైతులకి తీవ్రమైన నష్టం జరిగింది గత 3 రోజులుగా 2 సార్లు కురిసిన వడగళ్ల వర్షం 200 కిలోమీటర్ల వేగంతో వచ్చిన గాలి బీభత్సం వల్ల పొట్టకి వచ్చి ఈనినటువంటి వరి పంట పూర్తిగా నష్టం జరిగింది...వేలాది ఎకరాల్లో నష్టపోయిన రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం , వ్యవసాయ శాఖ వెంటనే దిగి వచ్చి పంటల పరిశీలన చేసి వెంటనే సర్వే నిర్వహి%శీ%చి నష్టపోయిన ప్రతి రైతు ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన డిమాండ్ చేస్తుంది..క్షేత్ర స్థాయి పరిశీలనకు 3 రోజులు అయినప్పటికీ జిల్లా యంత్రాంగం స్థానిక శాసన సభ్యుడు కనీసం స్పందించక పోవడం దురదృష్టం .రైతులకు పెట్టుబడి పూర్తి అయింది దిగుబడి చేతికి వచ్చే ఈ సమయంలో తీవ్రమైన నష్టం జరిగింది,తీర్చలేనిది నష్ట పరిహారం ఎంత ఇచ్చిన రైతుకి నష్టమే జరిగింది రైతు భరోసా ఇవ్వకపోయినా పెట్టుబడి పెట్టీ పంటలు సాగు చేస్తే అకాల వర్ష%శీ% తో రైతులు తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..ఈ ప్రాంత బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు రైతు కుటుంబాలు పెద్ద ఎత్తున వివిధ దశలలో ఆందోళన చేస్తాం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తాం.వ్యవసాయ శాఖ అధికారుల తీరు దున్నపోతు మీద నీళ్లు పడ్డట్టే ఉంది.వడగళ్ల వాన ప్రభావంతో గాలి బీభత్సం తో పంట నష్టం జరిగింది. పంట మొత్తం కూడ పాలు పోసుకునే దశలో వరిగింజ తెల్లబారి పోయిన కూడ దానికి కారణాలు కుంటి సాకులు



చెప్పి తప్పించుకుని తిరుగుతున్నారు ఇది మంచిది కాదు .ఈ ప్రాంతం లో రైతులు చైతన్యవంతులు గతంలో కూడా ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా నష్టం ఎవరికి జరిగితే వారికి సర్వే నిర్వహించి ఒక ఆందోళన లేకుండా చెక్కులను ఇంటికి పంపించిన చరిత్ర కేసీఆర్ ది...ఇవాళ ఈ నష్టం జరిగి 3 రోజులు అవుతున్న కూడ ఒక్కడు కూడ స్పందించక పోవడం దుర్మార్గం .ఆందోళనలు ప్రారంభం కాకముందే రైతులను ఆదుకోవాలి గ్రామాల వారీగా ముఖ్యంగా పంటల నమోదు జరిగింది కాబట్టి ప్రతీ రైతు వారీగా పరిశీలన చేసి జరిగిన నష్టాన్ని అంచనావేయాలని కోరుతున్నాను....ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, పిఎసిఎస్ వైస్ చైర్మన్, మాజీ వైస్ ఎంపీపీ, మాజీ సర్పంచ్ , ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు,మండల పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు...

# విద్యార్థులతో మధ్యాహ్న భోజనం స్వీకరించిన ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు

నర్సంపేట ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుగ్గొండి నందు స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్ నిలోజూ వెంకటేశ్వర్లు గారు పాఠశాలను సందర్శించి మధ్యాహ్న బోజనం విద్యార్థులతో స్వీకరించి అభినందించడం జరిగింది .అదేవిధంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల తో సమావేశమై పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తిదాయమైనటువంటి సందేశం వేసవికాలం బావులలో కానీ, చెరువులలో కానీ ఈతలు కొట్టి తల్లిదండ్రు లకు ఇబ్బంది పెట్టకూడదనిన వేసవి కాలంలో తల్లిదండ్రులకు పనిలో చేదోడు వాదోడుగా ఉండాలని, పని చేయడం ఎప్పుడూ నామోషీగా భావించద్దు అని చిన్నతనంలో నేను మా తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండేవాణ్ణి అని మా అక్క చెల్లెలను ఎప్పుడు కూడా ఎంతో గౌరవంగా చూసుకునేవాడిని మేము మా కుటుంబము ఉమ్మడి కుటుంబం 11 మంది సంతానమైన ఏ రోజు కూడా తారతమ్యాలు లేకుండ గొడవలు లేకుండా ఉన్నామని ఇప్పటికీ పండగలు వస్తే ఆ పండుగలకు అందరం వచ్చి ఆనందంగా జరుపుకుంటామని తెలిపి విద్యార్థిని విద్యార్థులు కూడా తల్లిదండ్రులకు గురువులకు పెద్దలకు తగు గౌరవాన్ని ఇస్తూ మీరు ఎంతో ఇష్టంగా చదవాలని సూచించడం జరిగింది .ప్రభుత్వ పాఠశాలలలో చదివినా విద్యార్థి ఎంతో నైపుణ్యం కలిగి ఉంటారు బాధ్యత కలిగిన పౌరుడిగా మారాల్సిన అవసరం ఎంతగానో ఉంది అని తెలిపారు అలాగే విద్యార్థిని విద్యార్థులలో ఆడ మగ వ్యత్యాసం లేకుండా అందరూ సమానమే అనేటు



వంటి విషయాన్ని గమనించాలని చూపించారు. కష్టపడి ఇష్టపడి ఇష్టపడి చదివినట్లయితే ఏదైనా సాధించవచ్చు అని మన జీవితం మన చేతిలోనే ఉంటుంది అని తెలియజేశారు ప్రభుత్వ ఆస్తులన్నీ కూడా మనవే అని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మనదే అని తెలియజేశారు. ఎలాంటి మత్తు పదార్థాలకు లోన్ కావద్దు అని సిగరెట్ బీడీ గుట్కా ఇలాంటివి కూడా తీసుకోవద్దు అని తెలియజేయడం జరిగింది. సెల్ ఫోన్ వాడుతూ అసభ్యకరమైన ఫోటోలు చూస్తూ చెడిపోవద్దు అని ఆన్లైన్ గేమ్స్ ఆడొద్దు అని సూచించడం జరిగింది ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఏ రామస్వామి అధ్యక్షతన జరగగా, ఉపాధ్యాయ బృందం, ఎస్ హెచ్ ఓ దుగ్గొండిసిబ్బంది పాల్గొనడం జరిగింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్10 (తెలంగాణ పత్రిక): దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నై భూపాల్ గౌడ్, పద్మారెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితుడు నేరళ్ల రాజుకు రూపాయలు 104000/- సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేయడం జరిగిందన్నారు. సిఎంఆర్ఎఫ్ ఎంతో మంది పేద ప్రజలకు ఒక వరం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, మహేందర్, నేరెళ్ల కిష్టయ్య, చెన్నై నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మతా శిశు సంరక్షణయే ప్రభుత్వ లక్ష్యం.. ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వరూప...



నంగునూరు, ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక):మాత శిశు సంరక్షణయే ప్రభుత్వ లక్ష్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వరూప అన్నారు. గురువారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం జే పి తండాలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి కాన్పు అయ్యేంతవరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను క్లుప్తంగా వివరించారు. బిడ్డ పుట్టిన తర్వాత రెండు సంవత్సరాల వరకు తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. గర్భవతులు, బాలింతల ఆరోగ్యం కోసం అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. మహిళ గర్భవతి అయినప్పటి నుంచి ఒక ప్రణాళిక తయారు చేసుకొని ప్రసవం అయ్యేంతవరకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కనక లక్ష్మి , బాలింతలు, గర్భవతులు పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణా తరగతులు ప్రారంభించిన యంగ్ వన్ కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ సుచిత్ర



వరంగల్ జిల్లా ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక) జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శాంతి మండల సమాఖ్య ఆఫీసులో కాకతీయ మెగా టెక్స్టైల్ కంపెనీలో భూములు కోల్పోయిన కుటుంబ సభ్యులకు రెండవ బ్యాచ్ కుట్టి శిక్షణ తరగతులు ప్రారంభించడం జరిగింది. హెచ్ ఆర్ మేనేజర్ సుచిత్ర మాట్లాడుతూ యంగ్ వన్ కంపెనీకి రానున్న రెండు మూడు నెలల్లో పెద్ద మొత్తంలో రిక్రూట్మెంట్ ఉంటుందని తెలిపారు, కావున కుట్టు శిక్షణకు వచ్చిన అభ్యర్థులందరూ కూడా చక్కగా కుట్టు శిక్షణను నేర్చుకోవాలని తెలియజేశారు. అదే విధంగా కంపెనీలో కల్పించే వసతుల గురించి కూడా వివరించడం జరిగింది. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళ అభ్యర్థులందరూ ఎవరు కూడా అధైర్యపడవద్దని, నైపుణ్యమున్న అందర్నీ కూడా రానున్న రోజుల్లో కంపెనీ నియమించుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి మండల సమైక్య అధ్యక్షురాలు కర్నే కళ్యాణి ఏపీఎం దుంపేటి. కిషన్,ట్రైనర్ హేమలత,రాధిక, సీసీలు బొజ్జ సురేష్ కుమారస్వామి రాజయ్య కృష్ణమూర్తి మండ. కృష్ణ సుజాత పాల్గొన్నారు

## ఈదురు గాలులకు నష్టపోయిన పంటలను పరిశీలించిన అధికారులు

నర్సంపేట ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక) నర్సంపేట డివిజన్లో వీచిన ఈదురు గాలులకు, వర్షానికి పంటలు నష్టపోయిన క్షేత్రాలలో, క్షేత్రస్థాయి అధికారులు పర్యటించి ప్రాథమిక పంట నష్ట అంచనా నివేదిక జిల్లా అధికారులకు నివేదించడం జరిగింది. నల్లబెల్లి మండలంలో వరి 10 ఎకరాల్లో, మొక్కజొన్న 70 ఎకరాల్లో, ఖానాపూర్ మండలంలో వరి 140 ఎకరాల్లో, మొక్కజొన్న 22 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్టుగా ప్రాథమిక సర్వే లో పేర్కొనడం జరిగింది. ఇదే విషయమై, గురువారం రోజు ఖానాపూర్ నల్లబెల్లి మండల వ్యవసాయ అధికారుల తాసిల్దార్ ల ద్వారా విచారణ చేయగా, నర్సంపేట డివిజన్ పరిధిలో వరి 150 ఎకరాల్లో మొక్కజొన్న 92 ఎకరాల్లో ప్రాథమికంగా పంటలకు నష్టం వాటిల్లినట్లుగా నిర్ధారించుకోవడం జరిగింది. ఇట్టి విషయమై, శాసనసభ్యులు, నర్సంపేట నియోజకవర్గం, దొంతి మాధవ రెడ్డి , పంట నష్టం నివేదికను పూర్తిస్థాయిలో అంచనావేసి రైతులకు సరైన న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులు ఆదేశించడం జరిగింది.పి. ఉమారాణి రెవెన్యూ డివిజనల్ అధికారి, నర్సంపేట కె. దామోదర్ రెడ్డి సహాయ వ్యవసాయ సంచాలకులు నర్సంపేట డివిజన్



# బీజేపీ కో హటావో..బీసీ రిజర్వేషన్స్ బచావో

## -బీసీ వ్యతిరేక పార్టీకి ఎందుకు ఓటెయ్యాలి: వేముల మహేందర్ గౌడ్ - బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఏనాడు బీసీలకు టైం ఇయ్యలే



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,10 (తెలంగాణ పత్రిక): బీజేపీ కో హటావో..బీసీ రిజర్వేషన్స్ బచావో అనే నినాదంతో ఇకపై ఆందోళన చేపడుతామని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ తెలిపారు. గురువారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ వ్యతిరేక బీజేపీకి బీసీలు ఎందుకు ఓటెయ్యాలని ప్రశ్నించారు. బీసీలను 11ఏండ్లుగా ప్రధాని మోదీ మోసం చేస్తున్నారని విమర్శించారు. ఒక ఓబీసీ ప్రధాని అని చెప్పుకునేందుకు సిగ్గుపడుతున్నామ న్నారు. తెలంగాణలో బీసీలకు రాజ్యాధికారం, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేలా పెద్ద మనసుతో కాంగ్రెస్ సర్కార్ బిల్లులను ఆమోదిస్తే..వాటిని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్రంలోని బీజేపీ సర్కార్ ముందుకు రావడంలేదని మండిపడ్డారు. మతపరమైన రిజర్వేషన్ల పేరుతో బీసీలకు అన్యాయం చేయడం సరికాదన్నారు. నిజంగా బీసీలపై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే..మతంతో సంబంధంలేని బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, బీసీ మహిళలకు సబ్ కోటా ఎందుకు ప్రకటించలేదని నిలదీశారు. ఈనెల 2న బీసీ సంక్షేమ సంఘం జాతీయ రథసారధి జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన బీసీ పోరు గర్జన మహా ధర్నాకు తెలంగాణ రాష్ట్రంలోని 12 బీసీ సంఘాలు, మహారాష్ట్ర, ఏపీ, కర్ణాటక ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో బీసీలు ఈ ఆందోళనకు తరలి వచ్చారని, అలాగే బీసీలు చేస్తున్న ఆందోళనకు సీఎం రేవంత్ రెడ్డి సంఘీభావం తెలపడంతో మిగతా రాష్ట్రాల్లో బీసీ రిజర్వేషన్లపై చర్చ మొదలైందన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ రథసారధి గాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీసీ సంక్షేమ సంఘం బృందం ఎప్పుడు బీసీ సమస్యలపై కలుద్దాం అన్న కేసీఆర్ అవకాశం ఇవ్వలేదని మహేందర్ గౌడ్ గుర్తు చేశారు. కేసిఆర్ ను కొందరు పెద్ద సార్ అని పిలుస్తారని..అయితే ఆయన పెద్దసారో..పెగ్గుసారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. కానీ రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక సమస్యలు చెప్పుకునేందుకు బీసీలకు అవకాశం దక్కిందన్నారు. మోదీ మాత్రం ప్రతిపక్షాలు విమర్శలు చేసినప్పుడే బీసీ కార్డు వాడుకుంటున్నారని, ఆయన నిజమైన బీసీ కాదన్నారు. ఉల్లిపాయ, ఎల్లిపాయ లేకుండా శాకాహారం తినే ప్రధాని బీసీ ఎలా అవుతారని ప్రశ్నించారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం అంటున్నది. బీసీల్లో హిందువులు లేరా? సిక్కులకు రిజర్వేషన్స్ ఇస్తలేరా? మైనార్టీల పేరుతో అడ్డుకోవడం భావ్యం కాదన్నారు. జనగణనలో కులగణన చేపడితే దేశ సమగ్రత దెబ్బతింటుందని బీజేపీ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

# పట్టు పరిశ్రమపై రైతులతో అవగాహన సదస్సు




వరంగల్ జిల్లా ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక) మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు పై అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం గీసుకొండ దుగ్గొండి నర్సంపేట కిలా వరంగల్ తదితర మండలాల రైతులతో మల్బరీ సాగుపై పట్టు పరిశ్రమ శాఖ సంయుక్త సంచాలకులు అనసూయ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారి పత్తి మొక్కజొన్న మిరప పంటలకు ప్రత్యామ్నాయంగా డిమాండ్ ఉన్న మల్బరీ సాగు చేస్తూ రైతులకు రెండు ఎకరాలకు మూడు లక్షల నికర ఆదాయం పొందుతున్నారు అన్నారు మల్బరీ సాగుపై మొక్కలపై పట్టు పురుగుల పెంపకం నిర్మాణమునకు స్టాండుల మెటీరియల్ మొదలైన వాటిపై నాలుగు లక్షల వరకు ప్రభుత్వం సబ్సిడీ కల్పిస్తున్నదని తెలిపారు మొక్క నాటిన నుండి మార్కెటింగ్ వరకు రైతులు పాటించవలసిన పలు మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు తెలిపారు.ఎటువంటి రిస్క్ లేకుండా ఆదాయాన్ని ఇస్తున్న వాటిలో వ్యవసాయం కూడా ఒకటి.. ఈ మధ్య కాలంలో యువత ఎక్కువగా వీటి వైపు మొగ్గు చూపిస్తున్నారు.. సాంప్రదాయ పంటలతో పోలిస్తే పట్టుపురుగుల పెంపకం లాభసాటి గా మారిందని అన్నారు. ప్రభుత్వం పట్టు పరిశ్రమల శాఖ ద్వారా అందిస్తున్న సబ్సిడీని కొంతమంది రైతులు సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందుతున్నారు..ఈ పట్టు పురుగుల పెంపకంతో రైతులు మంచి లాభాలను కళ్ల చూస్తున్నారు. తక్కువ పెట్టుబడి కొద్ది సమయంలో అధిక దిగుబడిని సాధిస్తున్నారు. సంప్రదాయ పంటలతో నష్టపోయిన రైతులు పట్టు పురుగుల పెంపకం తో ఆశిస్తున్న దిగుబడులతో లాభాలను అర్జిస్తున్నారు.. ఎక్కువ మంది రైతులు వీటి పెంపకం ద్వారా కళ్లు చెదిరే లాభాలను పొందుతున్నారు.. పట్టు పురుగుల రకాల్లో ఒకటైన మల్బరీ పట్టుపురుగుల పెంపకాన్ని ముమ్మరంగా చేపడుతున్నారు. ప్రతి రైతుకు ప్రభుత్వం రూ. 25,000 మొక్కల పెంపకానికి సబ్సిడీ అందజేస్తుంది. దీంతో రైతులు అనుకూలమైన నేలల్లో వీ1 రకానికి చెందిన మల్బరీ మొక్కలను డ్రిప్ సహాయంతో సాగు చేశారు. ప్రభుత్వ సహకారంతో మొక్కలను కొనుగోలు చేసి కూలీల ఖర్చులతో కలిపి పది లక్షల వరకు ఖర్చు అవుతుందని అన్నారు..పట్టు పురుగుల సాగు అతి తక్కువ సమయంలోనే చేతికొస్తుంది. కేవలం 21 రోజుల్లోనే పట్టు పురుగులు పట్టు కాయలుగా మారిపోతాయి. పట్టు పురుగులకు అల్లుకున్న గూళ్లను మార్కెట్లో అమ్ముకోవచ్చు. దీంతో రైతు ఒక నెలలో మంచి దిగుబడి తో పాటు లాభాలను ఆర్జించవచ్చు..మొదటి పంటలోనే 250 కిలోల పట్టు కాయలను విక్రయించి మంచి లాభాలను పొందవచ్చని అన్నారు.. .ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ అధికారులు అరవింద్ సోయాఫ్ ఖాన్ రైతులు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో ఉండటమే సొసైటీ పాలకవర్గం ధ్యేయం

## రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, సొసైటీ చైర్మన్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ సొసైటీ ద్వారా 5 కొనుగోలు కేంద్రాలు సిద్ధం,కొత్వాల. రైతులకు అందుబాటులో వుంది, వారికి సేవ చేయడమే ధ్యేయంగా పాల్వంచ సొసైటీ పాలకవర్గం పనిచేస్తున్నదని,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావులి అన్నారు. సొసైటీ కార్యాలయంలో గురువారం,పాలకవర్గం సభ్యులు, వ్యవసాయ శాఖాధికారులతో కలిసి సన్నాహక సమావేశం, జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న,కొత్వాల,మాట్లాడుతూ రైతుల నుండి,యాసంగి ధాన్యం కొనుగోలుకు పాల్వంచ సొసైటీ ద్వారా 5 కేంద్రాలు ఏర్పాటు, చేస్తున్నామని, రైతులు,17 తేమ శాతం మించకుండా కేంద్రానికి తీసుకురావాలన్నారు. ఆధార్, బ్యాంకు ఖాతా బుక్, భూమికి సంబందించిన పత్రాలు తీసుకురావాలన్నారు. గత వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నాయని, వ్యవసాయ శాఖాధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు, రైతులు,సకాలంలో వడ్డీ చెల్లించి, వడ్డీ రాయితీని పొందాలని,,కొత్వాల,కోరారు. ఈ కార్యక్రమాల్లో,మండల వ్యవసాయ శాఖాధికారి పి,శంభోశంకర్, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ్ మోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, సామా జనార్ధన రెడ్డి, నిమ్మల సువర్ణ, ఏ ఈ ఓ. లు సత్యం, సుజాత, శాంతి, సొసైటీ సీఈఓ జి. లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి, లక్ష్మి, శోభారాణి, తదితరులుహాపాల్గొన్నారు.

# చంద్రుపట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్



కల్లూరు, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక)కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సన్నబియానికి బోనస్ ఖమ్మం జిల్లాలోని అత్యధికంగా కల్లూరు మండలం రైతులకు అందిందని మళ్లీ ఇప్పుడు కూడా సన్నబియానికి బోనస్ ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని, దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఎం ఏ ఓ రూప, ఏఓ శిరీష, కల్లూరుమార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు, చెన్నూర్ సొసైటీ సీఈఓ మురళి, చంద్రుపట్ల గ్రామ కార్యదర్శి లక్ష్మణ్, చెన్నూరు సొసైటీ డైరెక్టర్లు పరిగడుపు వెంకటేశ్వర్లు,కాటంనేని వెంకటేశ్వరరావు, జక్కంపూడి కిషోర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, చంద్రుపట్ల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ రైతులు కాటంనేని బాబురావు, తూము నరసింహారావు, రాయి నాగేశ్వరరావు, ఆముదాల శ్రీను, వల్లపునేని అప్పారావు, తిప్పారెడ్డి రామ నరసింహారావు, కోలా సత్యం, నెల్లూరు జగదీష్, దుగ్గిరాల సీతారాములు, పరిగడుపు బాబురావు, బర్రె భారతిరాజా, జినుగు విజయదాస్, గోస్ అంజయ్య, కోమటి సాయి, పరిగడుపు మహేష్, పరిగడుపు వెంకటేశ్వర్లు (ఖాతా మేస్త్రి), ఉబ్బల్ రాంబాబు, నాగరాజు, కోమటి వెంకటనారాయణ, చప్పిడి నారాయణరావు, చప్పిడి నరసింహారావు, చప్పిడి గోపాలరావు, చీపు శీను,లింగన బోయిన శీను , లింగనబోయిన వెంకట నారాయణ, పైళ్ల పుల్లారావు, నాగేశ్వరావు, చిరంజీవి, వలరాజు, గ్రామ రైతులు, మధ్యబోయిన సత్యం బొట్టు నరసింహారావు, దొడ్డపునేని వెంకటేశ్వరరావు, కుక్క వెంకటేశ్వర్లు, దొడ్డపునేని రవి, వల్లభనేని శీను, గొల్లమండల ప్రసాద్, వల్లపునేని రవి, కొమ్మినేని రాము తదితరులు పాల్గొన్నారు.

## బంజారా నాయకుల ముందస్తు అరెస్టు




పాలకుర్తి ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక):రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల సంఘటనను గుర్తుపెట్టుకొని,మాకు మంత్రి పదవి ఇవ్వాలని గిరిజన బంజారా సంఘాల ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి సందర్భంగా,జనగామ జిల్లా పాలకుర్తి గిరిజన సంఘాల నాయకులను అక్రమంగా ముందస్తూ అరెస్టు చేసి పాలకుర్తి పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు .ఈ అక్రమ అరెస్టులకు భయపడేదిలేదు బంజారా జాతి కోసం అందరిని ఏకం చేసి నిరంతరం పోరాడుతూనే ఉంటామని బిహెచ్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బానోత్ మహేందర్ నాయక్ అన్నారు

## జన వికాస సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




డోర్నకల్ ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గాలి వారి గూడెం గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన దారా పద్మ భర్త దార ఉప్పలయ్య జ్ఞాపకార్థంగా గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా జలదనం గొప్పదని అన్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉందని, ప్రయాణికులు, ప్రజలు, బాటసారుల దాహం తీర్చేందుకు చల్లని తాగునీటిని అందించేందుకే చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వేసవిలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నారెడ్డి సుదర్శన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మహేష్,రాజు, సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, సహ కోఆర్డినేటర్ జుజ్జురి వాణి, దోనికేన ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ స్వీపర్లకు వేతనాలు ఇవ్వాలి

### బిఆర్టియు ఆధ్వర్యంలో ఆర్డీవో కు వినతిపత్రం



నర్సంపేట ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక) ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లకు 9 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వాలని బి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు మాట్లాడుతూ ఇంకా వారం రోజులు అయితే ప్రభుత్వ పాఠశాలలకు వేసవి సెలవులు ఇస్తున్నారని అయినా నేటికీ కార్మికులకు జీతాలు అందకపోవడం దారుణమని అన్నారు. చాలీచాలని వేతనంతో పనిచేస్తూ కుటుంబ భారాన్ని మోస్తున్న సమయానికి వేతనాలు అందక కార్మిక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని అన్నారు. వేతనాలు అన్ని జిల్లాల్లో వచ్చి కేవలం వరంగల్ జిల్లాలో ఉన్న కార్మికులకు రాకపోవడం విద్య అధికారులు జిల్లా కలెక్టర్ సమన్వయ లోపం వల్ల జాప్యం జరుగుతుందని వెంటనే విద్య ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి కార్మికులకు వేతనాలు వచ్చే విధంగా చూడాలని ఈ సమస్యను త్వరలోనే జిల్లా కలెక్టర్ కి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు జిల్లా నాయకులు కొల్లూరి లక్ష్మీనారాయణ నాయకులు గొర్రె విజయ రమాదేవి లక్ష్మి మౌనిక రజిత అనిత తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

పెనుబల్లి ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక) మండల పరిధిలోని ముత్తగూడెం. సుబ్బాయిగూడెం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, అనంతరం ఎమ్మెల్యే రాఘమయి దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు మేలు చేసే విధంగా సన్న రకం వరి పంటకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం అనేది దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రైతులు ప్రతి ఒక్కరూ దీనిని వినియోగించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఏవో, ఏఈఓ, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నెరజా ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు ఏఎంసీ వైస్ చైర్మన్ రాజుబైల కోటేశ్వరరావు, కల్లూరు పెనుబల్లి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ ఎస్ పార్టీ నాయకులు మండల అభివృద్ధి పనులపై బహిరంగ చర్చకు సిద్ధమా

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి

నల్లబెల్లి ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాలకి తిరుపతి రెడ్డి మాట్లాడుతూబుధవారం రోజు నల్లబెల్లిలో బిఆర్ ఎస్ పార్టీ చోట మోట నాయకులు భూకబ్జాలు చేసిన నాయకులు నయీమ్ బ్యాచ్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కొండాపూర్ లో శంకుస్థాపన చేసిన సబ్ స్టేషన్ పై ప్రెస్ మీట్ పెట్టడం వారి తెలివి తక్కువ తనానికి నిదర్శనం కాంగ్రెస్ పార్టీ గవర్నమెంట్ ఏర్పడి 18 నెలలు కావస్తుంది 16 నెలలకే ఎలా సాంక్షన్ చేస్కోస్తారు అప్పుడుంది కాంగ్రెస్ ప్రభుత్వం కదా నల్లబెల్లి మండలంలో నాయకులు ఇంకా బిఆరెస్ ప్రభుత్వమే ఉందనే భ్రమలోనే బతుకుతున్నారు. ఇలా మతిభ్రమించి మాట్లాడడం నల్లబెల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు చెందుతుంది దొంగ జీవోలు దొంగ పేపర్ ప్రకటనలు చేసి గత పది సంవత్సరాలు నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన సంగతి ప్రజలు గమనించి మీ ప్రభుత్వాన్ని పక్కన పెట్టిన మీకు బుద్ధి రాకపోవడం హాస్యాస్పదం. మరొకసారి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి నర్సంపేటకు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తనంతో విమర్శలు చేస్తే ప్రజలు గుడ్డలిప్పి కొట్టె రోజుల్లోస్తాయి.నియోజకవర్గ అభివృద్ధి ఏమోగానీ ఇవాళ మీ పార్టీలో ఉన్న నాయకులు అధికారం రాకముందుకు మీ ఆస్తుల అభివృద్ధి విలువలు ఎంత ఇవాళ మీ ఆస్తుల అభివృద్ధి విలువలు ఎంత అనేదాని గురించి ఎక్కడ ప్రజా క్షేత్రంలో కూర్చుందాం అన్న ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సిద్ధంగా ఉన్నారు. దాని గురించి మీరు పెట్టిన గ్రామమైన మేము సిద్ధం మేము రమ్మన్నా కాడికి మీరు మీరు వచ్చిన సిద్ధం అలాగే మీ బిఆర్ఎస్ నాయకులు భయపెట్టించి ఆర్వో ఎఫ్ ఆర్ భూములను పట్టాలు చేయించుకున్న ఘనత ఎవరిది? ఎవరికి సంబంధం లేని భూములను నల్లబెల్లి క్రాస్ రోడ్ లో ఎవరెవరి పేరు మీద ఏ సంఘాలకు అలాగే ఎంతమంది ప్రజలను మోసం చేశారు మీకు సంబంధం లేని భూములను కూడా పట్టాలు చేయించుకొని రైతుబంధు తీసుకున్న నాయకులు ఏ పార్టీలో ఉన్నారు. నల్లబెల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భూమిని ఒక ఎంపిపి భర్త బిఆరెస్ పార్టీ మండల అధ్యక్ష హోదాలో కబ్జా చేసి నేటికీ కూడా తన పేరులోనే ఉంచుకున్న చరిత్ర గల హినులు నీచులు మీరు మీరా మా గురుంచి మా ఎమ్మెల్యే గురుంచి మాట్లాడే స్థాయి గల నాయకుల.... ఇవాళ మాట్లాడిన నాయకులు ఎన్ని దందాలలో ఎందరిని ఇబ్బంది పెట్టి పబ్బం గడుపుతున్నారనే విషయాలను మర్చిపోవడం సమంజసం కాదు ఇవాళ ఈ స్థాయికి రావడం ఎవరి వలనో కూడా గుర్తుంచుకుంటే మంచిది మరొకసారి దొంగ ప్రెస్ మీట్ పెడితే నర్సంపేట నియోజకవర్గం ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నాం. 2018 ఎన్నికల ముందు మీ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఎలాగైనా ఎమ్మెల్యేగా గెలవాలని ఆలోచనతో గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టి విచ్చలవిడిగా హామీలిచ్చి కుల సంఘాలకు మహిళా సంఘాల భవనాలు కట్టిస్తానని కొబ్బరికాయలు కొట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క గ్రామంలో కూడా కుల సంఘం భవనాలు కానీ మహిళా సంఘం భవనాలు గాని కట్టించలేదు మళ్లీ ఎన్నికలు సమయం దగ్గర పడుతున్నప్పుడు దొంగ జీవుల కాపీ పట్టుకొచ్చి మీకు భవనాలు కట్టిస్తానుఅని కొబ్బరికాయలు కొట్టి ... గద్దెనెక్కాలని చూసినాడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని చెప్పి ప్రజలను మోసం చేసింది మీరు కాదా కానీ ప్రజలు దొంగ హామీ ఇస్తున్నాడని గమనించి . ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పినారు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎమ్మెల్యే మాధవ రెడ్డి నిధులు



తీసుకువచ్చి అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక పోతున్నారు గ్రామంలో కుల సంఘం భవనాలు కానీ మహిళా సంఘం భవనాలు కానీ నిర్మాణం చేసింది ఎమ్మెల్యే మాధవ రెడ్డి ఏ గ్రామంలో మీరు అభివృద్ధి పనులు చేసినారో చూపించండి మాధవ రెడ్డి చేసిన అభివృద్ధి పనులపై మేము సిద్ధం దమ్ముంటే మీరు చేసిన అభివృద్ధి పనులపై బహిరంగ చర్చకు రావాలని సవాలు విసురుతున్నాం ఈ సమావేశం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాలోత్ రమేష్ మండలవర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్ ఇస్తారు ఇస్తారు శేఖర్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు పురషోత్తం సురేష్ ఎస్టి సెల్ మండలం అధ్యక్షులు బౌ సింగ్ మండల ఉపాధ్యక్షులు మాలోత్ మోహన్ కార్యదర్శి జెట్టి రామూర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగిలి మోహన్ వేగళదాసు రమేష్ మామిండ్ల పోషలు నాయకులు చిట్యాల ఉపేందర్ రెడ్డి పూల్ సింగ్ జర్పుల రమేష్ డా గల కృష్ణ వైనాల పవన్ బత్తిని ,మల్లయ్య ,అంగోత్ వీరన్న నాయక్, ఎండి హస్సన్, గదం రమేష్ ,పాల్గొన్నారు

## ఆలయ నూతన చైర్మన్, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్



కల్లూరు, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక)కల్లూరు పట్టణంలో గల శ్రీ శ్రీ శ్రీ సంతాన వేణు గోపాలస్వామి గుడి చైర్మన్ గా కాంగ్రెస్ నాయకులు దారా రంగా, ఆలయ డైరెక్టర్ లుగా శ్రీనాథ్, పిచ్చయ్య, వీరయ్య,రామకృష్ణ, మణి, నరేంద్ర బాబు ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో పాల్గోని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, పాల్గొని ఆలయ నూతన చైర్మన్ కి, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి శ్రీ వేణు గోపాలస్వామి గుడిలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ , కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు మండల యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, కల్లూరు మండలం, పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు, భక్తులు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## మొగిలిపువ్వు రమేష్ బాబు ను పరామర్శించిన డాక్టర్ మట్టా దయానంద్



పెనుబల్లి, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక)పెనుబల్లి మండలం, వి.యం బంజర్ గ్రామంలోని ప్రభుత్వ హాస్పిటల్ నందు ఉప్పలచెలక గ్రామానికి చెందిన మొగిలిపువ్వు రమేష్ బాబు బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ నాయ కులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి చదువుకు స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత



కల్లూరు, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక)మండల పరిధిలోని పేరువంచ గ్రామానికి చెందిన మర్రెల నాగ స్నేహిత వనపర్తి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల యందు థర్డ్ ఇయర్ చదువుతు%శీ%ది. తండ్రి వెంకటేశ్వరావు ఫోటోగ్రాఫర్, తల్లి గృహిణి. పేదరికంలో ఇద్దరు పిల్లల్ని చదివించటం, హాస్టల్ ఫీజు కట్టడం చాలా కష్టంగా మారింది. ఇల్లు గడవటం కూడా ఇబ్బందిగా ఉంది. ఇటువంటి సమయంలో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావుని సంప్రదించగా, ఇదే విషయాన్ని గురించి రామారావు ఫౌండేషన్ దాతలకు వివరించారు. వెంటనే వారు స్పందించి విద్యార్థికి అయ్యే ఫీజులు రూ. 62000/- చెక్ ను విద్యార్థిని కి అందించారు. ఇంతటి గొప్ప సహాయాన్ని అందించిన స్ఫూర్తి ఫౌండేషన్ ధాతలకు విద్యార్థి కుటుంబికులు, బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి:: సునీల్ కుమార్, ఎంపీడీవో

పినపాక, ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక)ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ అందజేస్తున్న సౌకర్యాలను వివరించి పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని ఎంపీడీవో సునీల్ కుమార్ అన్నారు. గురువారం పినపాక మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్లో నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న విద్యా సంవత్సరానికి కావలసిన యూనిఫాం క్లాత్ ను పాఠశాలల వారీగా పంపిణీ చేశారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పున ప్రారంభించే నాటికి టైలర్లతో సమన్వయం చేసుకొని విద్యార్థులందరికీ యూనిఫామ్ అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులచే విత్తన సేకరణ, పాఠశాలల్లో మొక్కలు పెంచడం, ఇంకుడు గుంతల నిర్మాణం, శానిటేషన్ తదితర అంశాలపై తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె. నాగయ్య, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రామ్ గోపాల్, రమణ, విజయలక్ష్మి, ఐకెపి ఎపిఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు



## జై బాపు జై భీమ్ జై సంవిధాన్

# కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్.

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జూలూరుపాడు మండల కేంద్రం నందు ది: 11-04-2025 రేపు శుక్రవారం సాయంత్రం 04 గంటలకు ఏఐసీసీ మరియు పిసిసి ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్. ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. వైరా నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్. మరియు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.మరియు జూలూరుపాడు మండల జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ఇంచార్జి ఏనుగుల అర్జున్ రావు. పాల్గొంటారు..కావున కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు సకాలంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మనవి. ప్రత్యేక ఆహ్వానం:-



ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు. మండల కాంగ్రెస్ కమిటీ. టిపిసిసి సోషల్ మీడియా విభాగం.

## సిఎమ్ఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

పెనుబల్లి, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక)పెనుబల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పెనుబల్లి మండలం కు చెందిన 68 మంది లబ్ధిదారులకు 23,59,000 రూపాయలు విలువగల సిఎమ్ఆర్ఎఫ్ చెక్కులను గురువారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివ రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రి బట్టి కి, తుమ్మల కి, పొంగులేటి లకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్ పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు,మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు..

## రేషన్ సన్న బియ్యంతో దళిత సోదరుడు నివాసం లో భోజనం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు



పెనుబల్లి, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక)పెనుబల్లి మండలం, సుబ్బయాగూడెం గ్రామం హరిజనవాడ కాలనీ లో దళిత సోదరుడు రావూరి వెంకటేశ్వరరావు నివాసం లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సన్న బియ్యంతో దళిత సోదరుల కుటుంబ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి రేషన్ సన్న బియ్యం గురించి గ్రామస్తులు, కాలనీ ప్రజలు అడిగి తెలుసుకున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు రేషన్ సన్న బియ్యం అందిస్తున్నందుకు సుబ్బయగూడెం ప్రజలు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రి బట్టి కి, తుమ్మల, పొంగులేటి కి, ఉత్తమ్ కుమార్ రెడ్డికి మరియు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి ఛైర్మెన్ దోమ ఆనంద్, కల్లూరు ఎఎంసి భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఎస్సై, పెనుబల్లి మండలం, సుబ్బయగూడెం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, దళిత సోదరులు పాల్గొన్నారు..

## పెనుబల్లి లో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం




పెనుబల్లి, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక)ఏఐసీసీ పిలుపు మేరకు పెనుబల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గా ప్రసాద్, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ గురువారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో మత విద్వేష పార్టీ లను ముఖ్యం గా దేశం లో బీజేపీ పార్టీ ని తరిమికొట్టాలి అని తెలిపారు. దేశ స్వాతంత్ర యోధుడు మహాత్మా గాంధీజీ ని కించపరుస్తూ, వారి త్యాగాలను అవమాన పరుస్తూ మరియు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ మనకు అందించిన మన హక్కులను కాలరాస్తున్న తరుణం లో నేటి సమాజం లో మనం అందరం కలిసికట్టుగా ఏకమై గ్రామ, గ్రామాన గడప గడపకు దేశ గొప్పతనం, మహనీయుల త్యాగాలు, బాపూజీ కన్న కలలు, అంబేద్కర్ రాజ్యాంగ హక్కులు కీ తీసుకురావాలి అని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర%శీ% లో ఇచ్చిన హామీలు మాత్రమే కాకుండా ఇవ్వని హామీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రులు బట్టి, తుమ్మల, పొంగులేటి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా మరియు సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంది అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలి అని కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఖమ్మం జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్యా, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, సీనియర్ నాయకులు కిసరా శ్రీనివాస్ రెడ్డి, సీతారామారావు, చిన్న స్వామి, చీకటి రామారావు, చీకటి నరసింహ రావు నీలాద్రి చైర్మన్, మాధవరెడ్డి, కరీముల్లా మరియు పెనుబల్లీ మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..,

## అనంతగిరి మండల కేంద్రంలో జై బాపు- జై బీమ్ - జై సంవిధాన్ ప్రిపరేటరీ ప్రోగ్రామ్

అనంతగిరి, ఏప్రిల్10,(తెలంగాణ పత్రిక):-ఏఐసీసీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జై బాపు- జై బీమ్ - జై సంవిధాన్ ప్రోగ్రామ్ కి సంబంధించి మన హుజూర్ నగర్ , కోదాడ అభివృద్ధి ప్రధాతలు గౌరవ మంత్రి వర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఆదేశాలతో జై బాపు జై బీమ్ జై సంవిధాన్ ప్రిపరేటరీ ప్రోగ్రామ్ నీ అనంతగిరి మండల కేంద్రంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది,ఈ ప్రోగ్రామ్ కి సంబంధించి గ్రామ- గ్రామాన జరగబోయే రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకి సంబంధించిన అంశాలను వివరించడం ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు మాట్లాడుతూ జై బాపు-జై బీమ్-జై సంవిధాన్ ప్రోగ్రామ్ హుజూర్ నగర్ -కోదాడ నియోజక వర్గాల సమన్వయ కర్త మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వికలాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పిలుపు మేరకు ఈ ప్రోగ్రామ్ కి సంబంధించి గ్రామ- గ్రామాన జరగబోయే రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకి సంబంధించిన అంశాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్



బాబు నాయక్ అనంతగిరి మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు డేగా కొండయ్య మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు అమీనాబాద్ మాజీ సర్పంచ్ డాక్టర్ ముత్తినేని కోటేశ్వరరావు బొజ్జగూడెం తండ గ్రామ శాఖ ధారావత్ సైదులు ఖానాపురం గ్రామ శాఖ కనగాల వీరయ్య గాదే వెంకన్న మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది..

## ప్రవైట్ వ్యక్తుల చేతిలో సి సి కెమెరాలు - ఆందోళనలో తండా వాసులు

మఠంపల్లి, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని మంచ్య తండా లో గత కొద్దిరోజుల క్రితం తండా కు చెందిన కాంగ్రెస్ నాయకుడు మాలోతు బాబు నాయక్ సహకారం తో 6 సి సి కెమెరా లు ఏర్పాటు చేయడం జరిగింది.కానీ అందుకు సంబందించిన పుటేజిలు వీడియోలు పోలీస్ స్టేషన్ పరిధిలో గాని, గ్రామ పంచాయతీ పరిధిలో గాని ఉండాలి విరుద్ధంగా ప్రవైట్ వ్యక్తుల ఇంటిలో ఉంచడం పై తండా వాసులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ అనుమానాలు ఎక్కువై ఘర్షణలకు దారి తీసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి సి సి కెమెరా ను తమ అధీనంలోకి తీసుకొవాలని తండా వాసులు కోరుతున్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో సునీల్ కుమార్

, పినపాక., ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక)తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలలో నిరుద్యోగుల ఆశాకిరణమైన రాజీవ్ యువ వికాసం ఋణముల కొరకు దరఖాస్తు చేసుకొనుటకు ఈనెల 14.04.2025 న చివరి తేది కావున దరఖాస్తుదారులు త్వరగా దరఖాస్తులు సమర్పించాలని ఎంపీడీఓ సునీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేసారు.నేటి వరకు రాజీవ్ యువ వికాసం పథకములో %ాజ-185,ా-243, దీజ%-282,మైనార్టీ -17, ఇతరులు -8 మొత్తం 735 మంది దరఖాస్తులు ద్వారా సమర్పించారని మిగిలిన వారు 14 వ తేది మధ్యహ్నం 3:30 గంటలలోపు దరఖాస్తులు సమర్పించవచ్చని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ పథకము ద్వారా అర్హులైన దరఖాస్తు దారులకు ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం లబ్దిచేకూర్చడం జరుగుతుంది అని, ఎటువంటి మధ్యవర్తులను నమ్మి ఆర్థికంగా నష్టపోవద్దని, ఎవరైనా దరఖాస్తుదారులను డబ్బులు అడిగితే తమకి నేరుగా పిర్యాదు చేయవచ్చని తెలియజేసారు.



## మంత్రి పర్యటనలో అధికారులు అందుబాటులో ఉండాలి : తాసిల్దార్ అద్దంకి నరేష్



పినపాక., ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలో పర్యటిస్తున్నట్లు పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు పినపాక మండలంలోని ఉప్పాక బ్రిడ్జి నుంచి పోతిరెడ్డిపల్లి వెళ్లే గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి, మధ్యాహ్నం 3:30 గంటలకు పోతరెడ్డిపల్లి గ్రామం నుండి కింద గుంపు గ్రామానికి వెళ్లే బిటి రోడ్డు నిర్మాణానికి,సాయంత్రం 4:00 గంటలకు మల్లారం నుండి వెంకటాపురం వెళ్లే గ్రామానికి బీటి రోడ్డు నిర్మాణానికి, సాయంత్రం 4:30 కు గడ్డంపల్లి నుండి సీతంపేట వెళ్లే గ్రామానికి బీటీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపనలు చేస్తారని, సాయంత్రం 5:00 గంటలకు పినపాక మండలంలో నూతనంగా నిర్మించిన ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. సంబంధిత అధికారులు మంత్రి పర్యటనకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు.

## ప్రాథమిక కేంద్రాలలో ప్రసవాల సంఖ్యను పెంచాలిబీ పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ దుర్గా భవాని



పినపాక,,ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక)పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా డాక్టర్ దుర్గాభవాని మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు గురించి గర్భిణీ మహిళలలకు అవగాహన కల్పించాలన్నారు.పరీక్షలు నిర్వహించి, మందులు అందించి నమ్మకం పెంచాలని అన్నారు. ప్రాథమిక కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రి లలో ఎక్కువ గా జరిగే విధంగా చూడాలని ఆమె సూచించారు. మాతా శిశు మరణాలు జరగకుండా ప్రతి ఉప కేంద్రాల పరిధిలో ఆహాగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు పినపాక వైద్యాధికారి దుర్గ భవాని తెలిపారు

## ఆళ్లపల్లి మండల ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర చలివేంద్ర కేంద్రం ప్రారంభోత్సవం డాక్టర్ కె వి సంఘమిత్ర



తెలంగాణ పత్రిక ఏప్రిల్:10: ఆళ్లపల్లి మండలం:మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పటల్ దగ్గర చలివేంద్ర కేంద్రం ప్రారంభోత్సవం.ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ డాక్టర్ కె.వి సంఘమిత్రమాట్లాడుతూ మండుతున్న ఎండల సందర్భంగా హాస్పటల్ దగ్గర వచ్చే పేషెంట్లకు చల్లటి నీళ్లు అందించడమే ధ్యేయంగా చలివేంద్రం కేంద్రం ప్రారంభోత్సవం చేశామన్నారు మండుటెండలు విపరీతంగా కొడుతున్నందున మండల ప్రజలు చిన్నపిల్లలని ఎండల్లో బయటికి వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు అత్యవసరమైతేనే తప్ప ఇంట్లో నుంచి బయటికి వెళ్ళకూడదని సూచించారు ఎలాంటి సమస్యలైనా ఎదుర్కోవడానికి మండల ప్రభుత్వ ఆస్పటల్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో.డాక్టర్ రేవంత్.ఆళ్లపల్లి పంచాయతీ సెక్రెటరీ మండల ప్రభుత్వ ఆస్పటల్ సిబ్బంది ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఏప్రిల్ 10. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామంలో గ్రామంలో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో గావ్ చేలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్,రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ హాజరై గ్రామంలో ర్యాలీగా బయల్దేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, తదుపరి అంగన్వాడి కేంద్రం, పాఠశాల సందర్శన, బ్యాంకు అధికారులతో మాట్లాడి ప్రభుత్వ పథకాలను ప్రజలకు తొందరగా సాంక్షన్ చేయాలని చెప్పారు, ఆ తరువాత గ్రామంలోని కార్యకర్తలతో బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించి పార్టీ యొక్క కార్యక్రమాలను, కేంద్ర ప్రభుత్వ యొక్క పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని, అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో ఎక్కువ సంఖ్యలో స్థానాలు గెలవాలని కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోల్ల సుదర్శన్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుని ఆదేశానుసారం అందరం కష్టపడి పని చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి, కార్యక్రమం లో కన్వీనర్,కో కన్వీనర్లు దంతూరి సత్తయ్య, కందుల తానేష్, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, మంద నరసింహ , మండల నాయకులు లోడే లింగస్వామి, మారోజు అనిల్, వెంకటేశం, నాగరాజు, రామచంద్రం, రాధా రఘు మల్లేష్, బై రు మల్లేష్, పబ్బురమేష్, శ్రీశైలం, కృష్ణ, స్వామి, వెంకటేశం, శ్రీనివాస్, నరేష్ తదితర మహిళా కార్యకర్తలు , పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన అంకమ్మ జాతర...



తల్లాడ ఏప్రిల్ 10,(తెలంగాణ పత్రిక) మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ తిరునాళ్ల ప్రారంభించారు.గురువారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యేశ్వర శర్మ పూజ ప్రారంభంతో గ్రామంలో పెద్దలంతా ఆలయ ప్రాంగాణానికి చేరుకొని మంగళ ,తోరణాలు కట్టారు, అనంతరం విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం,అమ్మవారికి అభిషేకం,చీరే సారలతో మొక్కులు తీర్చుట,అమ్మవార్లను ఊరేగింపుకు సిద్ధం చేయుట తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం 8 గంటలకు అమ్మవారి మహా ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని,ఈ ఊరేగింపు గురువారం సాయంత్రం 8 గంటలకు ప్రారంభమై శుక్రవారం సాయంత్రం 6 గంటలకు దేవాలయానికి చేరుకుంటుందని దాదాపు 24 గంటలకు పైగా ఈ ఊరేగింపు మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని దేవాలయ కమిటీ చైర్మన్ దొడ్డ శ్రీనివాసరావు తెలియజేశారు. తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారుఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మారెళ్ళ దేవేందర్,తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,దొడ్డ చిన్న శ్రీనివాసరావు,పేరసాని నరసింహారావు,నున్నా వెంకటేశ్వరరావు,దిరిశాల వెంకటయ్య,శ్రీనివాసరావు, భూమా ప్రసాద్,యండ్రాతి రామారావు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

**- నిందితుడికి శిక్ష పడే విధంగా కృషి చేసిన న్యాయాధికారులు మరియు పోలీసు అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ - పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదును విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ గారు గురువారం తీర్పును వెల్లడించారు**





కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 10 ( తెలంగాణ పత్రిక) కేసు వివరాలు ఇలా... ఇల్లందు మండలం తంగేళ్లగడ్డకు చెందిన భూక్య నాగేశ్వరరావు అలియాస్ నగేష్ తన బంధువు కుమార్తెలయిన ఆరు సంవత్సరాల బాలికను,నాలుగు సంవత్సరాల బాలిక చెల్లెలు ఇద్దరిని చాక్లెట్ ఇస్తానని చెప్పి 04-07-2024 తేదీన తన ఇంట్లోకి తీసుకొని వెళ్లి అఘాయిత్యానికి పాల్పడగా వారి అరుపులకు నాగేశ్వరరావు పారిపోయినాడు. ఇట్టి విషయమై బాలిక తండ్రి 2024 జూలై 5న ఇల్లందు పోలీసు వారికి ఫిర్యాదు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ కేసు నమోదు చేయడమైనది. అప్పుడు ఇల్లందు డిఎస్పి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న కొత్తగూడెం డిఎస్పి ఎస్కే.అబ్దుల్ రెహమాన్ విచారణ చేపట్టినారు.తదనంతరం ఇల్లందు డిఎస్పి చంద్రబాను గారు ధర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసినారు. ప్రాసెక్యూషన్ తరపున కోర్టులో 15 మంది సాక్షులను విచారించారు.ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరము జడ్జి భూక్యా నాగేష్ ఏ నాగేశ్వరరావు పై నేరం రుజువు అయినందున అతనికి జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు. ఇట్టి కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా కృషిచేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, ఇల్లందు సీఐ సత్యనారాయణ మరియు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి,భరోసా సెంటర్ కొత్తగూడెం లీగల్ ఆఫీసర్ గద్దాడ శిరీష, కోర్ట్ నోడల్ ఆఫీసర్ ఎస్సై జి.ప్రవీణ్ కుమార్, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎస్కే అబ్దుల్ ఘని,కోర్టు డ్యూటీ ఆఫీసర్ తాళ్లూరి శ్రీనివాసరావు లను ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఖమ్మం జిల్లా మాల మహానాడు

# ముఖ్య కార్యకర్తల సమావేశం



(తెలంగాణ పత్రిక ఖమ్మం జిల్లా ఏప్రిల్ 10 ): ఖమ్మం నగరం లో ఖమ్మం జిల్లా మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం ఈ సమావేశానికి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి విచ్చేసి ఖమ్మం జిల్లాలో మాల మహానాడు జిల్లాలో బలోపేతం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త సంఘం బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేయాలని ఖమ్మం జిల్లాలో మాల సామాజిక వర్గానికి ఎక్కడ ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి అనేక సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో నూతనంగా మాల మహానాడు ప్రచార కార్యదర్శిగా ఎన్నికైన పాగ యోనా కు నీలి కండువా కప్పి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఖమ్మం విచ్చేసిన తెలంగాణ మాల మహానాడు మహిళా జాతీయ అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, నల్లగొండ జిల్లా అధ్యక్షులు బొప్పని నగేష్, మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకబ్ ప్రతాప్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య, యువజన నాయకులు పోతురాజు కమలాకర్, పాత్రికేయులు ఊళ్లోజి రమేష్ పాల్గొన్నారు

# బంటు గూడెం వెళ్లే కబ్జా బాటను ఇప్పించాలంటూ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 10 రాజాపేట మధిర గ్రామమైన బంటు గూడెం కు వెళ్లే దారి కబ్జాకు గురైందని వెంటనే న్యాయం చేయాలని కోరుతూ బంటు గూడెం గ్రామస్తులు గురువారం తహసీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేశారు.ఈ సందర్భంగా తమకు అన్యాయం జరుగుతుందంటూ నినాదాలు చేశారు.ఈ విషయంపై వెంటనే స్పందించిన తహసీల్దార్ ఇంద్రకర్ అనిత వెంటనే సంఘటన స్థలంకు వెళ్లి విచారణ జరిపి పంచనామా రిపోర్టును సిద్ధం చేయాలని ఆర్ఐ రమేష్ ను ఆదేశించారు.నర్సాపురం గ్రామానికి వెళ్లే బిటి రోడ్డు నుండి బంటు గూడెం కు వెళ్లే సుమారు 400 సంవత్సరాల చరిత్ర గల బాట ఉందని గ్రామస్తులు ఫిర్యాదుల పేర్కొన్నారు.రాజపేట గ్రామస్తులు, పెద్దలు, బంటు గూడెం పై అవగాహన ఉన్నవారు విచారణకు హాజరై 30 ఇండ్లు గల బంటు గూడెంకు 50 సంవత్సరాలకు పైగా బాట ఉందని గ్రామస్తులు ఆ బాటవెంటే రాకపోకలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు.ఈ విషయంపై పంచనామా జరిపి సాక్షాలను సేకరించిన ఆర్ఐ రమేష్ నివేదికను తహసిల్దార్ ఇంద్రకర్ అనితకు తెలిపారు.బాటను కబ్జా చేస్తూ సంధిల బాలరాజు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ఖడీలను బంటు గూడెం వాసులు ఆర్ ఐ సమక్షంలోనే తొలగించారు.సంఘటన స్థలం వద్దకు పోలీసులు కూడా వచ్చారు.గూడెంకు వెళ్లే బాటను కబ్జా చేయడం దారుణమని,గూడెం పుట్టినప్పటి నుండి బాట ఉందని బంటు గూడెం వాసులు చెప్పారు.తమకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమని హెచ్చరించారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యసాధనకు కృషి చేయాలి:జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 10:విద్యార్థినిలు ఉన్నత లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా, పెద్దవూర లోని గిరిజన బాలికల సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినిలతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. భోజనం ఎలా ఉందని? ఎలా చదువుకుంటున్నారని? ప్రశ్నించారు. బాగా చదువుకోవాలని చెప్పారు.ఐఐటి అంటే ఏమిటి? క్రిటికల్ కేర్ యూనిట్? జాకెట్? తదితర పదాలకు స్పెల్లింగ్ లను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక కాకతీయ సామ్రాజ్యం, ఇతర సామ్రాజ్యాలు, మహాలక్ష్మి దేవత, గురించి అడిగి వారి తెలివితేటలను పరిశీలించారు. ఐఐటీ సాధించేందుకు లెక్కల్లో పర్ఫెక్ట్ గా ఉండాలన్నారు. ఐఐటి చదివే విద్యార్థులకు నల్గొండలో ఉచితంగా కోచింగ్ ఇప్పిస్తానని, ఎంత మందికి కోచింగ్ కావాలో పేర్లు ఇవ్వాలని అడిగారు. ఎంతమంది డాక్టర్ కావాలనుకుంటున్నారని ?డాక్టర్ కావాలంటే ఏం చదవాలని? అడిగారు. నల్గొండ లో అండర్ గ్రాడ్యుయేషన్ నీట్ కు ఐదు సంస్థలు ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలని ,అంతేకాక ఇటీవలే నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్ ను ప్రారంభించడం జరిగిందని, 40000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ క్రిటికల్ కేర్ యూనిట్ ద్వారా రహదారి ప్రమాదాలు ,ఇతర సమయాలలో అత్యవసర సమయాల్లో వైద్యం అవసరమైన వారికి వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఇవన్నీ ప్రిపేర్ అయ్యేవారికి బాగా పనికొస్తుందని చెప్పారు .

## వంట గ్యాస్ సిలిండర్ ధర పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి



తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 10సామాన్య మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే వంట గ్యాస్ సిలిండర్ ధర పెంచడం విచారకరమని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేసారు.కోదాడలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలతో సామాన్యులు సతమతమౌతున్న తరుణంలో వంట గ్యాస్ సిలిండర్ ధర పెరగటం పెనం మీంచి పొయ్యిలో పడ్డ చందంగా అయ్యిందని అన్నారు. క్రూడాయిల్ ధరలు తగ్గుతున్న సమయంలో వంట గ్యాస్ సిలిండర్ ధర పెంచడం సమంజసం కాదని చెప్పారు. తెలంగాణా నుండి ఎనిమిది మంది పార్లమెంట్ సభ్యులను గెలిపించి ఇచ్చిన రాష్ట్ర ప్రజల నెత్తిన వంట గ్యాస్ సిలిండర్ పేరిట అదనపు భారం వేయడం భావ్యం కాదని అన్నారు. వంట గ్యాస్ సిలిండర్ ధర పెంపు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని, రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు సైతం పెంచిన వంట గ్యాస్ ధర తగ్గింపుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు.షేక్ బాబాషరూపుద్దీన్, పెంటి సత్యనారాయణ,కోదాటి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## "సన్నబియ్యం" తో లబ్దిదారుని ఇంట్లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య భోజనం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 10యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నిరుపేద లబ్ధిదారుల కుటుంబం తో కలసి సహపంక్తి భోజనం చేసారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం చాలా బాగున్నాయని మహిళలు,ఆ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శాంతి భద్రతలకు భంగం కల్పిస్తే కఠిన చర్యలు :డీఎస్పీ కే.రాజశేఖర్ రాజు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 10: నల్లగొండ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో 85 మంది సిబ్బందితో మిర్యాలగూడ పట్టణంలోనే గాంధీనగర్ లో గురువారం ఉదయం 5:30 నుండి 7:00 వరకు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నమ్మదగిన సమాచారం మేరకు కార్డెన్ సెర్చ్ నిర్వహణలో 12 నెంబర్ ప్లేట్ ఫోర్సరి బైకులు,44 సరైన పత్రాలు లేని బైకులు,నాలుగు ఆటోలు స్వాధీనం.నెంబర్ ప్లేట్ ఫోర్జరీ సంబంధించి త్వరలో ఎంక్వయిరీ చేసి కేసు నమోదు చేస్తామని అన్నారు. మిర్యాలగూడ పట్టణ ప్రజలు అనుమానితులకు ఇండ్లు రెంటుకు ఇవ్వవద్దు,పండుగల సమయంలో ప్రోగ్రామ్స్ నిర్వహించేటప్పుడు పోలీసుల అనుమతి తీసుకోవాలి.అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.మిర్యాలగూడ డివిజన్ పరిధిలో గార్డెన్ సెర్చ్ నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది. డివిజన్ పరిధిలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని అన్నారు.డీఎస్పీ వెంట రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్, సీఐ సామనర్సయ్య టూటౌన్ ఎస్ఐ.రాంబాబు,రూరల్ ఎస్సై లక్ష్మయ్య,వేములపల్లి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు,మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్య,భిక్యం, శేఖర్,ప్రసాద్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్,మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సన్న బియ్యం పథకం చారిత్రాత్మకం:ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 10:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి గౌ,, శ్రీ రేవంత్ రెడ్డి,పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరుపేదల కడుపు నింపేందుకు తీసుకొచ్చిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మిర్యాలగూడ పట్టణంలోని పలు చోట్ల సన్నబియ్యం లబ్ధి దారులతో కలిసి సహపంక్తి భోజనం చేసారు.ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ సన్నబియ్యం ఎలా ఉంది అని అడగడంతో గతంలో దొడ్డు బియ్యం తినలేకపోయేవాళ్ళం కానీ ఇప్పుడు సన్నబియ్యంతో కడుపు నిండా తింటున్నాం అని సంతోషం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా లబ్ధి దారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఎక్కడికి వెళ్ళినా ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు.సన్నబియ్యంతో ప్రతిఒక్కరూ కడుపునిండా తృప్తిగా తింటున్నాను అని చెప్తుండడం చాలా సంతోషంగా ఉంది..



# వాట్సాప్ లో ఈ సెట్టింగ్ లను ఆన్ చేయండి

## సైబర్ నేరాల నుంచి దూరం అవ్వండి...




తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 10: కొంతకాలంగా ఆన్‌లైన్ మోసాల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. సైబర్ నేరస్థులు ఎక్కువగా వాట్సాప్ వంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇక్కడ నకిలీ సందేశాలు, ఫిషింగ్ లింక్‌లు,కాల్‌ల ద్వారా అమాయక ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ మీరు అస్సలు ఆందోళన చెందకూడదు. వాట్సాప్‌లో కొన్ని ప్రైవసీ సెట్టింగ్‌లను ఆన్ చేయడం ద్వారా మీరు ఈ ఆన్‌లైన్ మోసాలను నివారించవచ్చు. మీరు ఇప్పుడే ఆన్ చేయవలసిన ప్రత్యేక సెట్టింగ్‌ల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.

**ప్రొఫైల్ ఫోటో చూసి స్కామర్లు మిమ్మల్ని లక్ష్యంగా చేసుకుంటారు**

మీ ప్రొఫైల్ చిత్రాన్ని చూసి కూడా చాలా మంది స్కామర్లు మిమ్మల్ని లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉంది. అంతేకాదు మీ ఫోటోను కూడా దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. అందుకే మీ ప్రొఫైల్ చిత్రాన్ని ఎప్పుడు తెలియని వ్యక్తులకు కనిపించకుండా మీ ప్రొఫైల్ లో ఉన్నవారు మాత్రమే చూసేలా సెట్ చేయాలి. దీన్ని మార్చడానికి, ముందుగా మీరు సబ్ వాట్సాప్ సెట్టింగ్‌లు ∩ ప్రైవసీ ∩ ప్రొఫైల్ ఫోటోకి వెళ్లాలి. అక్కడ ఓన్లీ మై కాంటాక్ట్స్ మీద క్లిక్ చేయండి.

**లాస్ట్ శ్రీనును ఎవరికి కనబడకుండా చూడాలి**

మీరు లాస్ట్ సీన్ వివరాలు, ఎబౌట్ లను వాట్సాప్‌లో అందరికీ ఓపెన్ చేసి ఉంచితే స్కామర్లు మీ కార్యాచరణను ట్రాక్ చేయవచ్చు. అవును, ఈ రోజు ఆ వ్యక్తి ఎప్పుడు ఆన్‌లైన్‌లోకి వచ్చాడనే దాని గురించి సమాచారం పొందడానికి ఇలాంటి యాప్‌లు

చాలా అందుబాటులో ఉన్నాయి. దీనితో, స్కామర్లు ఏ సమయంలో ఎక్కువగా యాక్టివ్‌గా ఉంటారు? మిమ్మల్ని ఎప్పుడు లక్ష్యంగా చేసుకోవడం ఉత్తమం వంటి ప్లాన్ లు వేసుకుంటారు. కాబట్టి,'లాస్ట్ సీన్' 'ఎబౌట్' లను ఆఫ్ చేయండి.

**డబుల్ వెరిఫికేషన్ ఇలా చేయాలి**

ఈ జాబితాలో ఇది అతి ముఖ్యమైన సెట్టింగ్,దీనిని మీరు అస్సలు లైట్ తీసుకోవద్దు. నిజానికి,మీరు ఈ సెట్టింగ్‌ని ఆన్ చేసిన తర్వాత,మీ అనుమతి లేకుండా ఎవరూ మీ వాట్సాప్‌ను ఉపయోగించలేరు. ఈ సెట్టింగ్‌ని ఆన్ చేయడం ద్వారా, ఎవరైనా మీ ఓటిపిని తీసుకోవాలి అనుకున్నా సరే వారు మీ వాట్సాప్ ఖాతాను ఉపయోగించలేరు. మీ ఖాతాలోకి లాగిన్ అవ్వడానికి ఓటిపి తర్వాత 6 అంకెల పిన్‌ను నమోదు చేయమని స్కామర్ మిమ్మల్ని అడుగుతాడు.

అయితే ఈ సెట్టింగ్‌ను ఆన్ చేయడానికి, ముందుగా వాట్సాప్ సెట్టింగ్‌లకు వెళ్లండి. దీని తరువాత, సెట్టింగ్‌లలో ప్రైవసీ ∩ డబుల్ వెరిఫికేషన్ పై క్లిక్ చేయండి. ఇక్కడ మీరు 6 అంకెల పిన్ సెట్ చేసుకోవచ్చు. అంతేకాదు ఇప్పుడు మీరు మీ ఇమెయిల్ ఐడిని ఇక్కడ యాడ్ చేయాలి. తద్వారా మీరు పిన్‌ను మరచిపోతే దాన్ని మళ్ళీ రీసెట్ చేయవచ్చు. కొంతకాలంగా,స్కామర్లు మొదట మీ ప్రయోజనాల గురించి పెద్ద పెద్ద విషయాలు చెప్పే గ్రూపులో చేర్చుతారు.

కానీ మీరు వారి ఉచ్చులో పడితే,అది మీ బ్యాంక్ ఖాతాను కూడా ఖాళీ చేస్తుంది. అందువల్ల,మిమ్మల్ని ఎవరు గ్రూప్ లో యాడ్ అవమని అడిగినా సరే అవద్దు. దీన్ని మార్చడానికి, మీరు వాట్సప్ సెట్టింగ్‌లు ∩ ప్రైవసీ ∩ గ్రూప్‌లకు వెళ్లాలి. ఇప్పుడు ఇక్కడ కాంటాక్ట్స్ లో ఉన్న వారికి మాత్రమే అనే ఆప్షన్ ను క్లిక్ చేయండి.

# సిపిఆర్ చేసి ప్రాణాన్ని కాపాడిన కానిస్టేబుల్

## అభినంధించిన ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్10, (తెలంగాణ పత్రిక): బుధవారం అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో గురువారం ప్రారంభ ఉదయంలో మెదక్ జిల్లా శివంపేట మండలం దేవయ్యగూడెం తండాలో లున్సవత్‌రాజు అనే వ్యక్తి మద్యం సేవించి గొడవ చేస్తున్నాడని 100 డయల్ రాగా బ్లూ కోల్ట్స్ డ్యూటీలో ఉన్న కానిస్టేబుళ్ళు విష్ణువర్ధన్ రెడ్డి, మహేందర్ ఇద్దరు అక్కడికి వెళ్లేసరికి రాజు రూమ్ లోకి వెళ్లి తలుపులు వేసుకొని ఉన్నాడు. తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లగా అప్పటికే రాజు ఉరివేసుకొని ఉన్నాడు.

అతనిని కిందకు దించి కానిస్టేబుల్ విష్ణువర్ధన్ రెడ్డి సిపిఆర్ చేసి తండాకు చెందిన వారి కారులో నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స గురించి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్ళి చికిత్స అందించారు. ప్రస్తుతం అతను చికిత్స పొందుతున్నాడు. బ్లూకొల్ట్స్ డ్యూటీలో ఉన్న విష్ణు వర్ధన్ రెడ్డి మహేందర్ త్వరగా స్పందించి ప్రాణాన్ని కాపాడినందుకు జిల్లా ఎస్పీ వారిని అభిందించారు.

# మహాత్ములారా మన్నించండి..

## ఇచ్చోడ మేజర్ గ్రామపంచాయతీలో బల్బులు పెట్టడానికి డబ్బులు లేవట..?



తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ–ఏప్రిల్ 10:–

బోథ్,ఇచ్చోడ ఒక మేజర్ గ్రామ పంచాయితీ ఎవరి నిర్లక్ష్యమో గాని ప్రధాన దారి పై పలు ముఖ్య కూడళ్ల లో చీకటిగా ఉండడంతో మండల కేంద్ర వాసులతో మండలం లోని పలు గ్రామాలకు రాత్రి సమయంలో వెళ్ళే ప్రజలతో పాటుపలు మండలాలకు ఇచ్చోడ మీదుగా వెళ్ళే వారు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. ముఖ్యంగా మండల కేంద్రం నడి బొడ్డున గల అంబేద్కర్ చౌక్, కొమురం భీం చౌక్‌ల వద్ద బల్బులు లేకపోవడం గమనార్హం. మహనీయుల జయంతులు సమీపిస్తున్న నేపథ్యంలో కూడా గ్రామ పంచాయితీ అధికారులు కరెంట్ స్తంభాలకు బల్బులు పెట్టకపోవ డం గ్రామ పంచాయితీ అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తోంది. గత కొంత కాలంగా ఇదే పరిస్థితి మండల కేంద్రానికి దాపురించిందని ఇక నైనా ప్రధాన దారికి ఇరువైపులా బల్బులు లేని చోట మరియు పలు ముఖ్య కూడళ్ళలో బల్బులు ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని.. మండల కేంద్ర వాసులు కోరుతున్నారు.

# వేగంగా సికింద్రాబాద్ స్టేషన్ పునర్నిర్మాణ పనులు




తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 10: సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునర్నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. పనులకు ఇబ్బంది తలెత్తకుండా 115రోజుల పాటు ఐదు ఫ్లాట్ ఫాంలను తాత్కాలికంగా మూసి వేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది.

అదేవిధంగా ఈ నెల 15 నుంచి స్టేషన్ నుంచి వెళ్లే 120 రైళ్లను దశలవారీగా చర్లపల్లి టెర్మినల్, నాంపల్లి, కాచిగూడ మీదుగా దారి మళ్లించనున్నారు. పునర్నిర్మాణ పనుల రీత్యా 6నెలల పాటు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగనుంది

# కొండగట్టు చిన్న జయంతి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీ ఎన్నిక...



మల్యాల, ఏప్రిల్ 10 తెలంగాణ పత్రిక: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం చిన్న జయంతి ఉత్సవాల సందర్భంగా నూతన ఉత్సవ కమిటీ గురువారం ఎన్నుకున్నారు.

12 మందితో కమిటీ ఏర్పడగా చొప్పదండి కి చెందిన ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షుడిగా నియమించారు. మండలానికి చెందిన వెల్మ లక్ష్మారెడ్డి, సంత ప్రకాష్ రెడ్డి, కంచర్ల లక్ష్మాచారి లు అలాగే చైర్మన్ మిగతా సభ్యులు కూడా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరిశ్రీనివాస్, ఆలయ ఈవో టి శ్రీకాంత్ రావు సూపర్డెంట్లు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బీజేపీకి రేవంత్ సహకారం..

## ఎంపీ అరవింద్ సంచలన కామెంట్స్..

**- తెలంగాణలో బీజేపీని ఆపలేరని వ్యాఖ్య**

**- రేవంత్ రెడ్డిని చూస్తే స్కూల్ పాఠాలు గుర్తొస్తాయని వ్యంగ్యం**

**- కేటీఆర్.. ఓ బచ్చా! కేసీఆర్ కంటే రేవంత్ రెడ్డి మహా డేంజరన్న ఎంపీ**



తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 10,హైదరాబాద్: నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారం రావడం అనేది తమ పార్టీ నేతల చేతుల్లోనే ఉందన్న ఆయన,దీనికి రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఎంపీ అరవింద్,తెలంగాణ రాజకీయాలను చూస్తే తన చిన్నప్పుడు స్కూల్‌లో చదువుకున్న పాఠం గుర్తుకు వస్తోందన్నారు. రేవంత్ రెడ్డి పద్ధతి, పనితీరు ఇన్‌స్టిట్యూషన్స్ ఆర్ నాట్ కర్షప్ట్ ఇండివిజువల్స్ కరప్ట్ అన్న విధంగా ఉందంటూ విమర్శలు గుప్పించారు.

ఈ సూత్రం సీఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ బీజేపీకి సరిగ్గా వర్తిస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీని అడ్డుకోవడం నీ వల్ల కాదు కదా,నీ బాస్ రాహుల్ గాంధీ వల్ల కూడా కాదంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బీజేపీని అడుగు పెట్టనివ్వము అన్నంత ఈజీగా కాదన్నారు. తన రెండు అడుగులు చాలు, తెలంగాణలో బీజేపీ ఉందని చెప్పడానికి అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాడమనే అంశం తమ పార్టీ నేతల చేతిలోనే ఉందన్న ఎంపీ, ఇందుకు రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. కేటీఆర్‌కు ఉన్న దమ్ము ధైర్యం నీకు లేదా అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఎంపీ ప్రశ్నించారు. నిన్ను జైల్లో వేసిన వారిని ఎందుకు జైలుకు పంపలేకపోతున్నావ్ అంటూ సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు ముఖ్యమంత్రికి రోషం, పౌరుషం లేదంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

ఇదే సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైనా ఎంపీ అరవింద్ విరుచుకుపడ్డారు. కేటీఆర్ ఓబచ్చా అని,అతను ఏం మాట్లాడుతాడో అతనికే తెలియదని వ్యాఖ్యానించారు. హెచ్‌సీయూ భూములన కబ్జా చేసిన బీజేపీ ఎంపీ ఎవరో దమ్ముంటే బయటపెట్టాలని కేటీఆర్‌కు ఎంపీ ధర్మపురి అరవింద్ సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి,కేసీఆర్ కంటే అత్యంత ప్రమాదకారి అని.. హైదరాబాద్‌ను బేస్‌మెంట్‌త సహా కూల్చివేయడం ఖాయం అని వ్యాఖ్యానించారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ఏ జెండాగా పనిచేస్తా...

## టియు డబ్ల్యూ ఐజేయు జిల్లా అధ్యక్ష అభ్యర్థి బండ స్వామి



గొల్లపల్లి ఎప్రిల్ 10 (తెలంగాణ పత్రిక): జగిత్యాల జిల్లాలోని ప్రింటర్ ఎలక్ట్రాన్ మీడియా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమమే ఎజెండాగా పనిచేస్తా.. జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గొల్లపల్లి మండల జర్నలిస్టులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా టి యు డబ్ల్యూ జే (ఐజేయు) తొలి ప్రధాన కార్యదర్శి .. ప్రస్తుత జగిత్యాల జిల్లా అధ్యక్ష అభ్యర్థి ఆయన బండ స్వామి నమస్తే తెలంగాణ రిపోర్టర్ మాట్లాడుతూ.. జర్నలిస్టు లకు విద్య ,వైద్య, మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి స్థానిక జర్నలిస్టులు ప్రజా ప్రతినిధుల సహకారం తో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కృషి చేస్తా.. జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలలో 50 శాతం రాయితీ ఇచ్చేలా జిల్లా అధికారులతో పాటు, ప్రజా ప్రతినిధుల సహకారంతో మాట్లాడి కృషి చేస్తా, అలాగే వైద్య ఆరోగ్య సేవల విషయంలో జిల్లా కేంద్రంలో లోని డాక్టర్స్ (ఐ ఎం ఏ) మాట్లాడి గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు అత్యవసర వైద్యం అందేలా కృషి చేస్తా... ప్రతి జర్నలిస్టులకు లక్ష నుండి రెండు లక్షల వరకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తా.. జర్నలిస్టుల ఇళ్ల కల సాధన... కలగానే మిగిలిపోతుంది... రాష్ట్ర నాయకత్వం కలిసి జర్నలిస్టుల నివేషణ స్థలాల కోసం మీతో పాటు మీ వెన్నంటి ఉండి జర్నలిస్టుల సొంత ఇల్లు కళ నెరవేర్చేల అహర్నిశలు కృషి చేస్తా...

యూనియన్ అనుబంధ కమిటీలో, రాష్ట్ర జాతీయ పదవుల్లో గొల్లపల్లి మండలానికి పెద్దపీట వేస్తా.. మార్పు కోసం దయచేసి ఒక్కసారి ఆలోచించి... నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని ప్రార్థన... ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గంధ వేణు, ముస్కు కర్ణాకర్ రెడ్డి, బొమ్మెన కుమార్, బుర్ర మహేష్, శ్రీధర్, అంకం భూమయ్య చౌటపల్లి తిరుపతి, గోవర్ధన్, కాజ మియా, జంగిలి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మండలంలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా



రాయికల్ ఏప్రిల్ 10(తెలంగాణ ప్రతిక ): జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం,మండలంలో ఇసుక రాత్రి పగలు అని తేడా లేకుండా అదే విధంగా సెలవు రోజుల్లో రెచ్చిపోతున్నారు. మండల వ్యాప్తంగా వీడీసీ ఆధ్వర్యంలో టెండర్లు వేసి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్లు మితిమీరిన వేగంతో యథేచ్ఛగా పట్టపగలు కూడా ఇసుక అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఇసుక పై నిబంధనలు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరిపితే తగిన చర్యలు తీసుకోవాలని,రెవెన్యూ , పోలీసు,మైనింగ్, రవాణా శాఖల అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని కలెక్టర్,ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా అక్రమంగా ఇసుక గుర్తించితే వెంటనే పోలీసులు బాధ్యులపై కేసులు నమోదు చేసి తగ్గు చర్యలు తీసుకోవాలన్నారు. సమన్వయంతో బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అయినప్పటికి రాయికాల్ పట్టణం, మండలంలో ఇసుక రవాణా ఆగడం లేదు ఓవైపు జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ పర్యటన కొనసాగుతుండగానే మరోవైపు యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుండడం విశేషం. మండలంలోని నెంబర్ ప్లేట్ లేని వాహనాలతో అక్రమ ఇసుక రవాణా చేస్తుండగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ అక్రమ ఇసుక రవాణా పై అధికారులు తగిన చర్యలు తీసుకుని అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సింగాపూర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై.. సిసిఎస్ పోలీసు లు దాడి



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10,జగిత్యాల జిల్లా ప్రతినిధి: పేకాట ఆడుతున్న 5గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి.. రూ.10180 రూపాయలు, 5 మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసి... పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని జగిత్యాల రూరల్ పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగిందనీ.. సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

# రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టీఆర్ నగర్‌లో గంజాయి

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10, జగిత్యాల జిల్లా ప్రతినిధి: అమ్ముతున్నారన్న సమాచారం మేరకు సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీ చేయగా.. ఎండి. యాసిర్ అనే వ్యక్తి వద్ద 145 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని.. రూరల్ పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేయడం జరిగింది. ఈ యొక్క తనిఖీలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ వినోద్ కుమార్ ,రమేష్ పాల్గొన్నారు..